తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం \ ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ | శుక్రవారం 10 జనవరి 2025 | పేజీలు-21

# గణతంత్ర దినోత్సవ వేడుకలకు అన్ని ఏర్పాట్లు చేయాలి

**జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు.**



జనవరి 26 గణతంత్ర దినోత్సవం సందర్భంగా అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ క్రాంతి వల్లూరు అధ్యక్షతన జనవరి 26, గణతంత్ర దినోత్సవ కార్యక్రమాల ఏర్పాట్ల పై ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్ కాంప్లెక్స్ సమావేశ మందిరం లో అదనపు కలెక్టర్లు

## హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో

# ముగ్గురు బాలురు మిస్సింగ్



అబ్దుల్లాపూర్ మెట్టు జనవరి09( ప్రజా జ్యోతి ) స్కూలుకు వెళ్తున్నామని చెప్పి ఇంటి నుండి బయటకు వెళ్లిన ముగ్గురు బాలురు తిరిగి ఇంటికి చేరుకోని సంఘటన హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పి. నాగరాజు గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం హయత్ నగర్ కు చెందిన బద్దెపూరి శ్రీ చరిత్(12) కుంట్లూరు ప్రభుత్వ హై స్కూల్ లో ఏడవ తరగతి చదువుతున్నాడు. బంజారా కాలనీకి చెందిన అప్పాచరన్ (13) హయత్ నగర్ ప్రభుత్వ హైస్కూల్లో ఎనిమిదవ తరగతి చదువుతున్నాడు. శాంతినగర్ కు చెందిన కార్తిక్ (13) అనే మరో బాలుడు ముగ్గురు స్కూలుకు వెళ్తున్నామని చెప్పి ఇంటి నుండి బయలుదేరి తిరిగి సాయంత్రానికి ఇంటికి చేరుకోలేదు. విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లలు చదువుకుంటున్న స్కూలుకు వెళ్లి ఆరా తీసిన ఫలితం లేకపోవడంతో ఆందోళనకు గురైన పిల్లల తల్లిదండ్రులు హయత్ నగర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు అందుకున్న హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ టీమ్స్ ఏర్పాటు చేసి విద్యార్థుల ఆచూకీ కోసం గాలిస్తున్నట్లు నాగరాజు గౌడ్ తెలిపారు.






# ప్రతిభకు పురస్కారం



సామాజిక రంగంలో తెప్ప శ్రీనివాస్ సేవలు ప్రశంసనీయం
గ్లోబల్ హ్యూమన్ పేస్ యూనివర్సిటీ ద్వారా డాక్టరేట్
జిల్లాకే గర్వకారణమంటున్న పాలెం గ్రామస్తులు






**నాగర్ కర్నూల్, జనవరి 09 (ప్రజా జ్యోతి)**

లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ లయన్ తెప్ప శ్రీనివాస్ కు "లయన్స్ క్లబ్" మరియు తను స్థాపించిన "నేషనల్ ఫౌండేషన్" ద్వారా చేసిన అనేక సామాజిక సేవలకు గుర్తింపుగా జనవరి 10న చెన్నై పట్టణంలోని పీపుల్ ఫోరం ఆఫ్ ఇండియా భారత్ సేవక్ సమాజ్ ఆధ్వర్యంలో - మిగతా2లో

# మైనర్లు వాహనాలు నడిపితే చర్యలు తప్పవు



18 ఏళ్ల లోపు వయసు కలిగిన మైనర్లు వాహనాలు నడిపితే చర్యలు తప్పవని తాండూర్ పట్టణ సీఐ సంతోష్ కుమార్ హెచ్చరించారు. జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి, తాండూర్ డి.ఎస్.పి బాలకృష్ణ రెడ్డిల ఆదేశాల మేరకు గురువారం రోజు తాండూర్ పట్టణంలోని వివిధ జూనియర్ కళాశాలలు, పాఠశాలల వద్ద పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టి తనిఖీ చేయడంతో 18 ఏండ్ల లోపు వయసు కలిగిన (మైనర్లు ) ద్విచక్ర వాహనాలు నడిపినట్లు గుర్తించిన పోలీసులు వాహనాలను స్వాధీనం చేసుకొని మైనర్లకు వాహనాలు ఇచ్చిన యజమానులతో పాటు మైనర్ల పైన కేసు నమోదు చేసినట్లు సీఐ వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోటార్ వెహికిల్ యాక్టివ్ 1988 ప్రకారం 18 ఏండ్లు పైబడిన ప్రతి ఒక్కరికి కూడా డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా ఉండాలన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదేవిదంగా మైనర్లకు తమ వాహనాలను ఇచ్చేందుకు యజమానులు కూడా వెనకడుగు వేసే విధంగా చర్యలు ఉంటాయన్నారు.

# ప్రతిభకు పురస్కారం

-మొదటిపేజీ తరువాయి









హూమెన్ పేస్ యూనివర్సిటీ ద్వారా అన్నమలై మాద్రమ్ చెన్నైలో గౌరవ డాక్టరేట్ ప్రధానం చేయనున్నారు. విద్యా, వైద్య రంగాలలో బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి చేస్తున్న కృషికి ఈ అవార్డుకు లయన్ తెప్ప శ్రీనివాస్ ను ఎంపిక చేశారు. కుటుంబ నేపథ్యం:తెప్ప శ్రీనివాస్ నాగర్ కర్నూలు జిల్లా బిజినపల్లి మండలం పాలెం గ్రామంలో కీ.శే.తెప్ప ముత్యాలు-దేవకమ్మల నాలుగు సంతానంగా జన్మించారు.1999లో కొల్లాపూర్ వాస్తవ్యులైన రామేశ్వర్ -రాజ్యలక్ష్మి గార్ల పుత్రిక రజనీ తో వివాహమాడారు.వ్యాపార రంగంలో ఇష్టంతో నాగర్ కర్నూల్ పట్టణంలో తేజ ఆటోమొబైల్స్ ను ప్రారంభించారు.శ్రీనివాస్ కు ముగ్గురు అక్కలు ఒక చెల్లెలు ఉన్నారు,అక్కలు ప్రభుత్వ ఉద్యోగాలలో కొనసాగుతుండగా చెల్లెలు నాగర్ కర్నూల్ జిల్లా షీ-టీమ్ ఇంచార్జి, ఎ ఎస్ ఐ గా విధులు నిర్వహిస్తున్నారు.తాత గారైన తెప్ప హనుమప్ప పంతులు పాలెం గ్రామానికి సర్పంచ్ గా పనిచేసి ప్రజాసేమకే అంకితమైనారు,తాతగారి స్ఫూర్తితో శ్రీనివాస్ కూడా సమాజసేవకు కృషి చేస్తూ లైన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ గా ప్రస్తుతం సేవలందిస్తున్నారు. వీరికి ఇద్దరు కుమార్తెలు పెద్ద కుమార్తె శరణ్య ఎంబీబీఎస్ పూర్తి చేసి ప్రాక్టీస్ చేస్తున్నారు,చిన్న కుమార్తె ప్రణతి బి బి ఏ చదువుతున్నారు. వ్యాపార నేపథ్యం:శ్రీనివాస్ స్వగ్రామం పాలెం లోని డిగ్రీ కళాశాలలో డిగ్రీ పూర్తి చేసి %బాఖ% లో %బాదీ% చేస్తూ 1998లో నాగర్ కర్నూల్ లో "తేజ ఆటోమొబైల్స్"స్థాపించి తక్కువ సమయంలో ఆటోమొబైల్స్ రంగంలో ఉన్నత శిఖరాలను అధిరోహించి తేజ అనే బ్రాండ్ ను జిల్లా మొత్తానికి విస్తరింపజేసి "తేజశ్రీను"గా పేరు పొంది,తనకు వచ్చిన మంచి ఆలోచన తో సంపాదించిన దానిలో 25% సమాజ సేవకు ఉపయోగిస్తూ గత 27 సంవత్సరాలుగా వ్యాపార రంగంలో కొనసాగుతున్నారు. గిన్నిస్ వరల్డ్ రికార్డ్ :-లయన్స్ క్లబ్ అధ్యక్షుడిగా వివిధ సేవా కార్యక్రమాలతో పాటు,హెల్త్ క్యాంపులు నిర్వహిస్తూ %వీచీజీ% ఇన్స్టిట్యూట్ ఆఫ్ అంకలాజీ అండ్ %జీదీ% గ్రూప్ ఆఫ్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్ వారి ఆధ్వర్యంలో హైదరాబాద్ లో మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించి ఒకే రోజు 487 క్యాన్సర్ బాధితులకు అవగాహన కల్పించడంతో మెగా హెల్త్ క్యాంప్ "గిన్నిస్ వరల్డ్ రికార్డ్"లో స్థానం పొందింది. టీం వర్క్ లో శ్రీనివాస్ తన వంతుగా చేసిన కృషికి గాను అప్పటికేంద్ర హోంశాఖ సహాయ మంత్రి చేతుల మీదుగా గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ ప్రశంసాపత్రం అందుకున్నారు. సేవా ఫౌండేషన్:-సాటి మనిషికి సహాయం చేయాలని,తమ చుట్టూ ఉన్న సమాజం పట్ల బాధ్యతగా ఉంటు,తన తండ్రి జ్ఞాపకార్థ సేవా ఫౌండేషన్ ఏర్పాటు చేసి 2020 లో కరోనా సమయంలో ప్రాణాలను లెక్కచేయకుండా ఇంటి వద్దనే భోజనాలు వండించి బస్టాండ్,ప్రభుత్వ ఆసుపత్రి లో నెల రోజులపాటు ఉచిత అన్నదాన కార్యక్రమాలు నిర్వహించి,మాస్కులు,సానిటైజర్ల పంపిణి,రగ్గులు,భోజనాలు అందించారు. లయన్స్ క్లబ్ ప్రస్థానం: అనాథలకు అందించే గొప్ప సేవ మరొకటి లేదని భావించి ఇంటర్నేషనల్ సేవా సంస్థ ఐన"లయన్స్ క్లబ్ "నిర్వహించె కార్యక్రమాలకు ఆకర్షితుడై 2010 లో లయన్స్ క్లబ్ లో సభ్యుడుగా చేరి సేవా కార్యక్రమాలలో ముందుకు వెళుతూ క్లబ్ ట్రెజరర్,సెక్రటరీగా ఎదుగుతూ 2018-19 నాగర్ కర్నూల్ లయన్స్ క్లబ్ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించి అన్నదాన కార్యక్రమాలు,అభాగ్యులకు హెల్త్ క్యాంపులు,బ్లడ్ డొనేషన్ క్యాంపులు,ఐ క్యాంపులు నిర్వహించి ఓల్డ్ ఏజ్ హోమ్ లకు నిత్యావసర సరుకుల పంపిణీ,అనాథ ఆశ్రయాలకు దుప్పట్లు,దుస్తులు పంపిణీ చేస్తూ క్లబ్ సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనడంతో 2019 లైన్స్ క్లబ్ బెస్ట్ ప్రెసిడెంట్ అవార్డుతో సత్కరించి,జాతీయ,అంతర్జాతీయ సేవలు అందించినందుకు మాజీ గవర్నర్, మాజీ ముఖ్యమంత్రి కీ.శే. కొనజేటి రోశయ్య చేతుల మీదుగా సేవరత్న,ప్రతిభా పురస్కార్ అవార్డు అందుకున్నారు. లయన్స్ క్లబ్ ప్రస్థానం: క్లబ్ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొన్నందుకు లైన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ 320 %ూ% జోన్ చైర్మన్ గా ఎన్నుకోవడంతో తన అధీనంలో ఉన్న నాలుగు లైన్స్ క్లబ్ల ద్వారా సేవా కార్యక్రమాలు చేయడంతో బెస్ట్ జోన్ చైర్మన్ అవార్డుతో,విశిష్ట పురస్కార్ అవార్డు,సేవా దర్పణ్ అవార్డులు తెప్ప శ్రీనివాస్ ను వరించాయి."విశ్వ గురు వరల్డ్ రికార్డ్" సంస్థ వారు 2020 కరోనా సమయంలో తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా బస్ స్టాండ్ ఆవరణలో పేద ప్రజలకు నెల రోజులపాటు అన్నదాన కార్యక్రమం,మాస్కులు,సానిటైజర్లు పంపిణీ చేయడం ద్వారా విశ్వగురు వరల్డ్ రికార్డు సంస్థ గుర్తించి "కరోనా వారియర్"అవార్డుతో సత్కరిం చారు. సేవా ప్రస్థానంలో ముందుకెళుతున్న తెప్ప శ్రీనివాస్ ను లైన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ 320 %ూ% గుర్తించి 2024-25 లైన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ గా గవర్నర్ లయన్ కోటేశ్వర్ రావ్ నియమించారు. సేవా ఫౌండేషన్: సమాజానికి, సాటి మనిషికి సహాయం చేయడాన్ని కొందరు జీవన విధానంగా మలుచుకుంటారు,అదే మార్గంలో తెప్ప శ్రీనివాస్ తాను జీవిస్తూనే సమాజానికి మేలు చేసేలా ఉండాలని భావించి స్వర్గస్తులైన తన తండ్రి జ్ఞాపకార్థం "సేవా ఫౌండేషన్' ఏర్పాటు చేసి 2020 కరోనా సమయం లో తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఇంటి వద్దనే భోజనాలను వండించి ఆకలితో ఉన్న ప్రజలకు బస్టాండ్ మరియు జిల్లా ఆసుపత్రి ఆవరణలో నెల రోజులపాటు ఉచిత అన్నదాన కార్యక్రమాలు నిర్వహించి మాస్కులు,శానిటైజర్లు,యాచకులకు రగ్గులు, దుస్తులు,భోజనాలు అందించి సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపులు,బ్లడ్ డొనేషన్ క్యాంపులు,గవర్నమెంట్ హాస్పిటల్ లో క్యాన్సర్ బాధితులకు నిత్యావసర సరుకులు, మెడిసిన్లు, మెకానికల్ సోదరులకు ఉచితంగా సానిటైజర్లు మాస్కులు పంపిణీ చేశారు. రీజియన్ చైర్మన్ బాధ్యతలు చేపట్టి తన ఆధీనంలో ఉన్న 12 లైన్స్ క్లబ్ లకు సారిదిగా ఉండి అనేక మంది క్లబ్ సభ్యులతో మారుమూల గ్రామాలలో బడుగు బలహీన వర్గాలకు వైద్య, విద్యారంగాలలో సహాయ,సహకారాలు అందిస్తున్నందుకు శ్రీనివాస్ కు లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ద్వారా %వీజీఖీ, ౖవీజీఖీ% అవార్డులిచ్చి గుర్తింపునిచ్చింది. 2024 డిసెంబర్ 19 నుండి 21 వరకు అంతర్జాతీయ సౌకర్యాలు గల హైదరాబాద్ లో రాష్ట్ర గవర్నర్ విష్ణుదేవ్ శర్మ ప్రారంభించిన "ఇసమే" శిబిరంలో 17 దేశాల లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్న కార్యక్రమంలో లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ గా అత్యధిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకుగాను ఇంటర్నేషనల్ లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ చేతులమీదుగా "ఇంటర్నేషనల్ అప్రియేషన్" అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా తెప్ప శ్రీనివాస్ తన జీవితం సమాజ సేవకే అంకితం చేస్తానని ప్రకటించారు. -ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ:

తెప్ప శ్రీనివాస్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీలో 2017లో లైఫ్ టైం సభ్యుడుగా చేరి అనేక రక్తదాన క్యాంపులను నిర్వహించి "రక్తదానం చేయండి ప్రాణదాతలు కండి" అనే నినాదంతో అనేక జీవితాలలో సంతోషం నుంపి విద్యార్థులకు రక్త దానం చేయడం ద్వారా కలిగే లాభాలపై అవగాహన కలిగిస్తూ అనేక బ్లడ్ క్యాంపులు నిర్వహించారు. 2024-25లో తన రీజియన్ లో ఉన్న లైన్స్ క్లబ్ ఆఫ్ "ఆమన్ గల్" లో 20 కి పైగా బ్లడ్ డొనేషన్ క్యాంపులు నిర్వహించారు. రక్తదానం మహాదానం అనే కార్యక్రమాన్ని ఇదేవిధంగా కొనసాగిస్తానని శ్రీనివాస్ అన్నారు.

## ఎకరానికి 30 నుంచి 50 లక్షలు

**హైదరాబాద్ :** తెలంగాణలో గేమ్ ఛేంజర్ అవుతుందని భావిస్తోన్న రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణానికి వేగంగా అడుగులు పడుతున్నాయి. ఈ క్రమంలోనే.. మొదటగా నిర్మించదలచిన రీజినల్ రింగు రోడ్డు ఉత్తర భాగం నిర్మాణానికి సంబంధించిన భూసేకరణ ప్రక్రియలోనూ స్పీడు పెంచారు అధికారులు. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో యాదాద్రి జిల్లా అధికారులు.. భూములు కోల్పోతున్న రైతులతో చర్చలు జరుపుతున్నారు. ఇప్పటికే తుర్కపల్లి పరిధిలో రెండు గ్రామాల రైతులతో మాట్లాడారు. మెరుగైన పరిహారం ఇస్తే భూములు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నట్టు ఆ రెండు గ్రామాల రైతులు స్పష్టం చేసినట్టు తెలుస్తోంది. ఇక.. మిగిలిన గ్రామాల రైతులతోనూ అధికారులు చర్చలు జరపనున్నారు. అయితే.. రీజినల్ రింగ్ రోడ్డు ఉత్తర భాగంలో మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట, యాదాద్రి జిల్లాల్లో కలిపి మొత్తం 164 కిలో మీటర్లు నిర్మిస్తున్న విషయం తెలిసిందే. కాగా.. యాదాద్రి భువనగిరి జిల్లాలో 5 మండలాల్లోని 24 గ్రామాల్లో 59 కిలో మీటర్ల నిర్మాణానికి 1800 ఎకరాలకు పైగా భూమి సేకరించాల్సి ఉండగా.. కొన్ని ప్రాంతాల్లోని రైతులు భూములు ఇచ్చేందుకు ఆసక్తి చూపడంలేదు. ఉన్న రైతులకు మంచి పరిహారం ఇచ్చి ఒప్పించి మెప్పించాలని సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన ఆదేశాల మేరకు.. అధికారులు గ్రామాల బాట పట్టారు. రైతులను బుజ్జగించే పనిలో నిమగ్నమయ్యారు. ఈ క్రమంలోనే జిల్లా కలెక్టర్హనుమంత రావు క్షేత్రస్థాయికి వెళ్లి బాధిత రైతులతో నేరుగా మాట్లాడుతున్నారు. ముందుగా తుర్కపల్లి మండలంలోనే రీజినల్ రింగ్ రోడ్డు ప్రారంభమవుతుండగా అక్కడి రైతులతో చర్చించారు. భువనగిరి మండలంలో196 ఎకరాలను సేకరించాల్సి ఉండగా.. రాయగిరి గ్రామంలోని 105 ఎకరాలకు చెందిన రైతులు భూమి ఇచ్చేందుకు వ్యతిరేకిస్తున్నారు. సర్వే నంబర్ 215తో పాటు పలు సర్వే నంబర్లలో ఎకరానికి రూ. 13.12 లక్షలు, సర్వే నంబర్ 379తో పాటు మిగతా నంబర్లలో రూ. 29.40 లక్షలు ఇస్తామని ప్రభుత్వం ప్రకటించగా.. మరింత పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. ఇదే క్రమంలో.. సర్వే నంబర్ 682 తో పాటు పలు నంబర్లలో రూ. 36.75 లక్షల వరకు రిజిస్ట్రేషన్ వ్యాల్యూ ఉండగా.. బహిరంగ మార్కెట్ ఎకరానికి కోట్లలో పలుకుతోంది. అయితే.. రిజిస్ట్రేషన్వ్యాల్యూను బట్టి రూ. 50 లక్షల నుంచి రూ. 70 లక్షలకు పైగా గ్రామానికి చెందిన రైతులకు అందించేందుకు చర్యలు తీసుకుంటామని అధికారులు చెప్తుండగా.. ఆమేరకు ప్రపోజల్స్ రెడీ చేస్తున్నట్టు పేర్కొన్నారు. మరోవైపు.. తుర్కపల్లి మండలం కోనాపురం, ఇబ్రహీంపూర్లో 38 ఎకరాలకు చెందిన రైతులను కలెక్టర్తో పాటు అడిషనల్ కలెక్టర్ కలిసి మాట్లాడారు.

# మైనర్లు వాహనాలు నడిపితే చర్యలు తప్పవు

**-16 మంది మైనర్లు వాహన యజమానుల పైన కేసు నమోదు**

**-వివరాలు వెల్లడించిన పట్టణ సీఐ సంతోష్ కుమార్**



తాండూర్ జనవరి9 ప్రజా జ్యోతి :

18 ఏళ్ల లోపు వయసు కలిగిన మైనర్లు వాహనాలు నడిపితే చర్యలు తప్పవని తాండూర్ పట్టణ సీఐ సంతోష్ కుమార్ హెచ్చరించారు. జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి, తాండూర్ డి.ఎస్.పి బాలకృష్ణ రెడ్డిల ఆదేశాల మేరకు గురువారం రోజు తాండూర్ పట్టణంలోని వివిధ జూనియర్ కళాశాలలు, పాఠశాలల వద్ద పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టి తనిఖీ చేయడంతో 18 ఏండ్ల లోపు వయసు కలిగిన (మైనర్లు ) ద్విచక్ర వాహనాలు నడిపినట్లు గుర్తించిన పోలీసులు వాహనాలను స్వాధీనం చేసుకొని మైనర్లకు వాహనాలు ఇచ్చిన యజమానులతో పాటు మైనర్ల పైన కేసు నమోదు చేసినట్లు సీఐ వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోటార్ వెహికిల్ యాక్టివ్ 1988 ప్రకారం 18 ఏండ్లు పైబడిన ప్రతి ఒక్కరికి కూడా డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా ఉండాలన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదేవిదంగా మైనర్లకు తమ వాహనాలను ఇచ్చేందుకు యజమానులు కూడా వెనకడుగు వేసే విధంగా చర్యలు ఉంటాయన్నారు. పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తాండూరు పట్టణంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరిగిందన్నారు. 18 ఏండ్ల లోపు ఉన్న 16 మంది మైనర్లతో పాటు వారికి వాహనాలను నడపడానికి ఇచ్చిన వాహన యజమానుల పైన ఎంవీ యాక్ట్ ప్రకారం కేసులు నమోదు చేసి మెజిస్ట్రేట్ ముందు హాజరు పరచడం జరుగుతుందన్నారు. ఇకముందు కూడా మైనర్లు వాహనాలు నడిపితే వాహనాలు నడిపిన వ్యక్తితో పాటు యజమాని పైన కూడా కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకలకు అన్ని ఏర్పాట్లు చేయాలి: జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు.

**- గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లపై కలెక్టరేట్లో అధికారులతో కలెక్టర్ సమీక్ష.**



సంగారెడ్డి ,జనవరి 09, ప్రజా జ్యోతి న్యూస్ :-

జనవరి 26 గణతంత్ర దినోత్సవం సందర్భంగా అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ క్రాంతి వల్లూరు అధ్యక్షతన జనవరి 26, గణతంత్ర దినోత్సవ కార్యక్రమాల ఏర్పాట్ల పై ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్ కాంప్లెక్స్ సమావేశ మందిరం లో అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురిల తో కలిసి వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వగించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అధికారుల నిర్దేశించి మాట్లాడారు .గణతంత్ర దినోత్సవ వేడుకలకు సంబంధించిన వేదికను తగిన శ్రద్ధతో ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. గణతంత్ర దినోత్సవానికి అనువుగా జరిగే పరేడ్ ప్రదర్శనకు అన్ని శాఖల నుంచి సమన్వయం చేసుకొని వేడుకలలో ఇలాంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. జిల్లాలో సురక్షితమైన వాతావరణం లో గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించేందుకు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని పోలీసు శాఖకు సూచించారు. పోలీసు శాఖ, ఎన్‌సీసీ, స్కౌట్స్ అండ్ గైడ్స్, జాతీయ భావాలు, దేశభక్తి గేయలతో విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకర్షణీయంగా ఉండేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆయా శాఖల అధికారులకు సూచించారు. గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఒక్కసారి వాడి పారేసే ప్లాస్టిక్ ను నిషేధించాలన్నారు. ఈ కార్యక్రమం జరిగే ప్రదేశాల్లో స్వచ్ఛభారత్ కార్యక్రమం కింద శుభ్రత పనులను పూర్తి చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ప్రత్యేకంగా వేదిక వద్దకు వచ్చే మార్గాలను పరిశుభ్రంగా ఉంచడం,తాగునీటి సౌకర్యం కల్పించడం వంటి పనులపై దృష్టి పెట్టాలన్నారు. దేశభక్తి గేయలతోవిద్యార్థులు, యువతతో సాంస్కృతిక ప్రదర్శనల ఏర్పాట్లు చేయాలని విద్యాశాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. వివిధ శాఖల ద్వారా జరుగుతున్న అభివృద్ధి పనులను తెలిపే శకటాల ప్రదర్శనలతో గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలన్నారు. వివిధ విద్యాసంస్థల నుంచి మంచి ప్రదర్శనల్ని ఎంపిక చేయడం, అవార్డుల ద్వారా విద్యార్థులను ప్రోత్సహించడం పట్ల స్పష్టమైన మార్గదర్శకాలు ఇచ్చారు. గణతంత్ర దినోత్సవానికి ముఖ్య అతిథిగా రాజకీయ ప్రముఖులు, పదవీ విరమణ పొందిన ఉద్యోగులు, సంఘ సేవకులను ఆహ్వానించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని సూచించారు. ప్రతి శాఖ తన పనిని సమయానికి పూర్తి చేసి, నిర్దేశిత సమయానికి అన్ని ఏర్పాట్లను పూర్తిచేయాలని ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో డి ఆర్ ఓ పద్మజ రాణి , పోలీస్ శాఖ అధికారులు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఓటింగ్ యంత్రాలు భద్రత పై జాగ్రత్తలు తీసుకోవాలి

**-జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్**



నాగర్ కర్నూలు, జనవరి 09 ప్రజా జ్యోతి

ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల భద్రతకు సంబంధించి అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు.గురువారం జిల్లా కేంద్రంలోని కొల్లాపూర్ చౌరస్తా సమీపంలో గల ఈవీఎం గోడౌన్లను జిల్లా కలెక్టర్ సాధారణ పరిశీలన ప్రక్రియలో భాగంగా కలెక్టర్ క్షేత్రస్థాయి పర్యటన నిర్వహించారు.ఈ సందర్భంగా గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి గోడౌనుకు వేసిన సీల్ లను పరిశీలించి సిసిటీవీ ద్వారా అక్కడ భద్రపరిచిన బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్లు,వివి ప్యాడ్లు మరియు ఇతర ఎన్నికల సామాగ్రిని పరిశీలించారు.కలెక్టర్ వెంట కలెక్టరేట్ ఎన్నికల విభాగపు సూపరింటెండెంట్ రవికుమార్, గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల పరిధినిధులు, మొహమ్మద్ హుస్సేన్, బాలకృష్ణ, రాధాకృష్ణ,తదితరులు ఉన్నారు.

## నర్సాపూర్ ఆర్టీసీ డిపోలో.. అగ్ని ప్రమాదం



నర్సాపూర్(ప్రజాజ్యోతి)

ఆర్టీసీ డిపోలో అగ్నిప్రమాదం జరిగిన సంఘటన నర్సాపూర్ పట్టణంలోని ఆర్టీసీ డిపోలో గురువారం మధ్యాహ్నం చోటు చేసుకుంది. అగ్ని ప్రమాదంలో పలు వాహనాలు దగ్ధమయ్యాయి. ఎస్టిఐ డిపో ఇంచార్జ్ లక్ష్మణ్,సిబ్బంది తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఆర్టీవో వాహన తనిఖీల్లో పలు వాహనాలకు సరైన ధ్రువపత్రాలు లేని, మరియు వాహనాల గడువు పరిమితి ముగిసిన వాహనాలను మెదక్ ఆర్టీవో గత ఏడాది క్రితం సీజ్ చేసిన వాహనాలని నర్సాపూర్ డిపోలో నిలిపివేశారు.రోజులాగే సిబ్బంది ఆయా పనుల్లో నిమగ్నమై పనిచేస్తుండగా ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో గమనించిన సిబ్బంది అప్రమత్తమయ్యారు. వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇచ్చారు. ఘటన స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటల్ని ఆర్పి వేశారు. అగ్ని ప్రమాదంలో ఒక కారు, ఆటోలు పాక్షికంగా దగ్ధమయ్యాయని తెలిపారు.

## బిజెపి దుబ్బాక మున్సిపల్ అధ్యక్షుడిగా శ్రీకాంత్ యాదవ్

దుబ్బాక , ప్రజాజ్యోతి:



భారతీయ జనతా పార్టీ దుబ్బాక మున్సిపల్ అధ్యక్షుడిగా దొరగొల్ల శ్రీకాంత్ యాదవ్ ను నియమిస్తూ బిజెపి సిద్ధిపేట జిల్లా ఎన్నికల ఇన్చార్జ్ సారంగుల అమర్నాథ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ యాదవ్ మాట్లాడుతూ నాపై నమ్మకం తో నన్ను దుబ్బాక మున్సిపల్ అధ్యక్షుని గా నియమించినందుకు మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు, జిల్లా అధ్యక్షులు మోహన్ రెడ్డి , బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంబటి బాలేష్ గౌడ్ కు ధన్యవాదాలు అని తెలిపారు నాపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించినందుకు పార్టీ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని, దుబ్బాక మున్సిపల్ పై బిజెపి జెండా ఎగిరే వరకు కృషి చేస్తానని అన్నారు.

## జగదేవపూర్ వెంకటేశ్వర దేవాలయంకు ముక్కోటి ఏకాదశి ఆహ్వాన పత్రిక

రాయపోల్ జనవరి 8 ప్రజా జ్యోతి



భద్రాచల దేవస్థాన ముక్కోటి ఏకాదశి ప్రత్యేక ఆహ్వాన పత్రికను గురువారం నాడు జగదేవపూర్ లోని శ్రీ వెంకటేశ్వర దేవాలయం కమిటీ వారికి శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ జగదేవపూర్ గ్రామ స్తులు భద్రాచల సీతారాముల కళ్యాణానికి గోటి తలంబ్రాలు అందించిన ఘన వీరిది. అందుకే భద్రాచల ముక్కోటి దేవస్థాన ఆహ్వానం అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయం ప్రతినిధులు చిగుళ్లపల్లి వెంకటేశం, అర్చకులు కులకర్ణి రఘు, రఘురాం, రాము, ప్రతాపరెడ్డి, బిక్షపతి, కైలాసం, శివరాంలు, కేశవులు పాల్గొన్నారు.

# అజ్ఞానాన్ని చీల్చిన జ్ఞాన కిరణం ఫాతిమా షేక్

**– డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి**

**రాయపోల్ జనవరి 8 ప్రజా జ్యోతి**

భారతదేశం మొట్టమొదటి ముస్లిం ఉపాధ్యాయురాలు, శూద్రులు మరియు మహిళల విద్య కోసం తన జీవితాంతం పోరాడిన మాతా ఫాతిమా షేక్, జాతిపిత జ్యోతిబా పూలే మరియు తల్లి సావిత్రీబాయి పూలే యొక్క సహచరులు మాతా ఫాతిమా షేక్ 194 వ జయంతొత్సవాన్ని గురువారం నాడు సంగాపూర్ గ్రామంలోని జె హెచ్ ఆర్ హై స్కూల్ పాఠశాలలో విద్యార్థుల సమక్షంలో డిబిఎఫ్ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా ఏగొండ స్వామి మాట్లాడుతూ ప్రాచీన కాలంలో విద్య సామాన్యులకు అందని ద్రాక్షగా కేవలం అగ్రకులాల వాళ్ళుమాత్రమే విద్యాభ్యాసం చేయడానికి అర్హులుగా పరిగణించబడేవారన్నారు. మిగతా వారెవరూ చదువుకు అర్హులు కారు శూద్రులు, దళితులు, మహిళలు విద్య నేర్చుకోవడం నేరం, పాపం. సనాతన మతసాంప్రదాయంలో శూద్రులెవరైనా వేదం విన్నా, ఉచ్చరించినా కఠిన శిక్షలు విధించేవారు. అలాంటి అజ్ఞాన కాలంలో విద్యావ్యాప్తికోసం అనేకమంది సంస్కర్తలు కృషిచేశారు. విద్యను సర్వసామాన్యం చెయ్యడానికి అలుపెరుగని ప్రయత్నం చేశారు. అగ్రవర్ణ సమాజం నుండి ఎన్ని అవమానాలు, ఎన్ని బెదిరింపులు, ఎన్ని కష్టనష్టాలు ఎదురైనా మొక్కవోని ధైర్యంతో సమాజ సంస్కరణ కోసం పాటుపడ్డారన్నారు. ఫాతిమా షేక్ సావిత్రీబాయి స్నేహితురాలు, సహోద్యోగి. భర్త సహకారంతో సావిత్రీబాయి, సోదరుని సహకారంతో ఫాతిమా విద్యార్జన చేసి సావిత్రి బాయితో కలిసి జ్యోతీరావు పూలే దగ్గరే ఆమె చదువు నేర్చుకున్నారు. సోదరుడు ఉస్మాన్ షేక్ ప్రోత్సాహంతో ఉన్నత చదువులూ అభ్యసించారు. సోదరుని సహకారంతోనే విద్యావ్యాప్తికి ఎనలేని కృషి చేశారు. పూలే దంపతులు గృహ బహిష్కరణకు గురైనప్పుడు వారికి ఆశ్రయం కల్పించి ఆదుకున్నారు. తమ హవేలీనే పాఠశాల నిర్వహణకోసం పూలే దంపతులకు వితరణగా ఇచ్చిఅండగా నిలిచారు. సావిత్రీబాయి పూలేతో కలిసి ఉపాధ్యాయు రాలిగా విద్యావ్యాప్తిలో కీలక పాత్ర పోషించారు. 1851 లో ఆమె స్వయంగా ముంబైలో రెండు పాఠశాలలు స్థాపించారు. దళితుల ఇళ్ళకు వెళ్ళి పిల్లల చదువు విషయంలో వారిని చైతన్య పరిచారు. గంటలు గంటలు సమయం వెచ్చించి వారికి అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. మహిళలకు విద్య ఆవశ్యకతను వివరించి వారిలో జ్ఞాన జ్యోతులు వెలిగించారన్నారు. ఆరోజుల్లో సనాతన మనువాదులు



మహిళా విద్యను నిర్ద్వందంగా వ్యతిరేకించేవారు. రకరకాలుగా వేధించేవారు. అవమానాలకు, ఛీత్కరింపులకు గురిచేసేవారు. బెదిరింపులకు పాల్పడేవారు. అయినా ఆమె ఏమాత్రం లక్ష్య పెట్టలేదు, లెక్క చేయలేదు. దుమ్మెత్తి పోసినా, పేడ నీళ్ళు కుమ్మరించినా, రాళ్ళువిసిరినా చలించలేదు. ఈనాడు హరిజన, గిరిజన, మైనారిటీ, బడుగు బలహీన వర్గాల ప్రజలంతా విద్యాపరంగా ముందడుగు వేస్తున్నారంటే, అది ఫాతిమా షేక్ , ఉస్మాన్ షేక్ , సావిత్రిబాయి, జ్యోతిరావు పూలేల వంటి సంస్కర్తల పుణ్యమే అని గ్రహించాలి. సోదరుడు ఉస్మాన్ షేక్ సహకారంతో సావిత్రిపూలే, జ్యోతిబా పూలే లతో కలసి ఫాతిమా విద్యావ్యాప్తితో పాటు, అనేక సేవా కార్యకలాపాల్లో పాల్గొనరన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా గత సంవత్సరమే ఫాతిమా షేక్ సేవలను గుర్తించి, 8 వ తరగతి పాఠ్యపుస్తకాలలో ఆమె రచనలపై పాఠాన్ని ప్రవేశ పెట్టిందన్నారు. ఆమె కేవలం ముస్లిం సమాజం కోసమే పనిచేయలేదు, సమాజంలో వివక్షకు, అన్యాయానికి, అణచివేతకు, అవిద్యకు గురైన అన్ని వర్గాల ప్రజల కోసమూ ఆమె పాటు పడ్డారు. అగ్రకులాధిపత్యంలో తీవ్ర వివక్షకు గురైన వితంతువుల్లో చైతన్యం తీసుకురావడానికీ ఆమె శక్తివంచనలేని ప్రయత్నం చేశారు. ఎలాంటి అసమానతలూ లేని సమ సమాజాన్ని ఆమె కాంక్షించారు. దేవుని దృష్టిలో అందరూ సమానమే అయినప్పుడు మానవుల మధ్యనే ఈవివక్ష ఎందుకన్నది ఆమె ప్రశ్న. ఇంతటి స్ఫూర్తి ప్రదాత అయిన ఫాతిమా షేక్ కు సంబంధించిన పూర్తి వివరాలు, ఆమె చేపట్టిన సేవా కార్యక్రమాలు, విద్యావ్యాప్తికోసం ఆమె చేసిన అసామాన్య కృషిని చరిత్రకారులు వెలికి తీసి, వెలుగులోకి తీసుకు రావాల్సిన అవసరం ఉంది. ఈ కార్యక్రమంలో జె హెచ్ ఆర్ హై స్కూల్ ప్రిన్సిపాల్, డిబిఎఫ్ మండల అద్యక్షులు ఊశగారి చంద్రం,ఖాధర్ తదుతరులు పాల్గొన్నారు.

# చలికాలం.. పశువులు పైలం పశువైద్య అధికారి శ్వేత

**జగదేవపూర్: 09 జనవరి (ప్రజాజ్యోతి)**




చలి మనిషులకే కాదు..పశువులకు సైతం ఇబ్బందిగా మారుతుంది. ఈ కాలంలో గాలికుంటు, గొంతువాపు వంటి వ్యాధులు సోకుతుంటాయి. ముఖ్యంగా గొంతువాపు, న్యూమోనియా సోకిన పశువులకు వెంటనే వైద్యం అందించకపోతే మృత్యువాత పడే అవకాశం ఉంటుందని మండల పశువైద్య అధికారి శ్వేత తెలిపారు. గాలికుంటు పికోర్నా వైరస్ తో ఈ వ్యాధి సోకుతుంది. దీంతో రోగనిరోధక శక్తి తక్కువ ఉన్న పశువులు తీవ్ర అనారోగ్యం బారిన పడుతాయి. వ్యాధి సోకిన పశువు నోరు , నోటి చిగుళ్లు, నాలుక గిట్టల మధ్య బొబ్బలు ఏర్పడి పగిలి పుండులా మారతాయి. పశువులకు 105, 106 డిగ్రీల జ్వరం ఉంటుంది. నోటి నుండి తీగల మాదిరిగా సొంగకారడం, మేత తినడానికి ఇబ్బందులు పడటం వంటి లక్షణాలు కనిపిస్తాయి. వ్యాధి సోకిన పశువులను మొదట మంద నుండి వేరు చేయాలి. పొటాషియం పర్మాంగనేట్ ద్రావణంతో పుండ్లు ఏర్పడిన ప్రదేశాన్ని శుభ్రంగా కడగాలి. నోట్లో ఉన్న పుండ్లకు బోరోగ్లిజరిన్ పేస్ట్ అంటించాలి. కాళ్ల మధ్య పుండ్లకు జింక్ ఆక్సైడ్ పూయాలి. బలహీనంగా ఉన్న పశువులకు గ్లూకోజ్ అందించాలి. న్యూమోనియా…ఈ వ్యాధి దూడలో అధికంగా సంక్రమిస్తుంది. షెడ్డులో అధికంగా తేమ ఉండటం, రాత్రి లేగ దూడలను బయట కట్టేయడం , చలిగాలులు బారిన పడటంతో న్యూమోనియా సోకుతుంది. జ్వరం, అజీర్ణం, ముక్కు నుండి నీరు కారడం, బలహీనత వంటి లక్షణాలు కనిపిస్తాయి. పాడి రైతులు పాకలో తేమశాతం లేకుండా చూసుకోవాలి. ఈదురుగాలు, చలి లేకుండా రక్షణ ఏర్పాట్లు చేయాలి. దూడ పుట్టిన అరగంట లోపు ముర్రుపాలు తాగించాలి. యాంటిబయోటిక్ , యాండిహిస్టమిన్, సూదులు వేయించి తగు జాగ్రత్తలు తీసుకోవాలి. గొంతువాపు.. ఈ వ్యాధి నల్లజాతి పశువులకు ఎక్కువగా సోకుతుంది. గొంతు వద్ద ఉబ్బడంతో పశువులకు ఊపిరి తీసుకోవడానికి ఇబ్బందిగా ఉంటుంది. నెమరు తక్కువగా వేయడం, కడుపు ఉబ్బడం కనిపిస్తుంది. వాటి ఉష్ణోగ్రత పెరిగినప్పుడు నోటి నుండి నురగ ధారలా పడుతుంది. జబ్బల వద్ద మసాజ్ చేస్తే ఒక రకమైన శబ్దం వస్తుంది. సరైన వైద్యం అందించకపోతే ప్రాణాలకే ప్రమాదం జరిగే అవకాశం ఉంది.

# అధ్యక్ష పదవికి పోటాపోటీ గుర్రం వర్సెస్ దాసరి

**– ఈ నెల 11కు వాయిదా**

**జగదేవపూర్: 09 జనవరి (ప్రజాజ్యోతి)**

సిద్దిపేట జిల్లాలో అన్ని మండలాల బిజెపి అధ్యక్షుడి పదవులను గురువారం బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి అమర్ నాథ్ ఆధ్వర్యంలో ప్రకటించారు .కాగా జగదేవపూర్ మండల అధ్యక్షుడిగా ఇద్దరి మధ్య తీవ్ర పోటీ నెలకొనగా ఈ నెల 11 కు వాయిదా వేశారు. ఇంతకు ముందు మండల అధ్యక్షుడు దాసరి ఐలయ్య రెండోసారి తమకే కావాలని పట్టుబట్టగా, గతేడాది అధ్యక్ష పదవి ఆశించి అదీష్టానం అదేశాల మేరకు తప్పుకున్నానని ఈ సారి తమకే కేటాయించాలని మునిగడప గ్రామానికి చెందిన సీనియర్ యువ నేత గుర్రం శ్రీధర్ పట్టుబట్టారు. దీంతో ఇద్దరి మధ్య తీవ్ర పోటీ నెలకొంది. అధ్యక్షుడు పదవికి వయస్సు పరిమితం పెట్టడం వల్ల పదవి ఆశించిన సీనియర్ నేతలు బుద్ద మహేందర్ గుప్త, శ్రీనివాస్ రెడ్డి, గర్నెపల్లి కృష్ణమూర్తిలు తప్పుకున్నారు. యువకులకే అవకాశం ఇస్తామన్నా అదీష్టానం అదేశాల మేరకు ఐలయ్య, శ్రీధర్ లు అధ్యక్ష పదవికి పోటి పడుతున్నారు. ప్రస్తుత అధ్యక్షుడు దాసరి ఐలయ్యకు బిజెపి జిల్లా నేత మద్దతు ఉండగా, గుర్రం శ్రీధర్ కు ఓ సీనియర్ రాష్ట్ర నేత, మండలానికి చెందిన యువ నాయకులు, సీనియర్ నాయకులు మద్దతు ఉన్నట్లు తెలుస్తుంది. గజ్వేల్ నియోజకవర్గంలో జగదేవపూర్ తో పాటు వర్గల్, ములుగు మండలాల బిజెపి అధ్యక్షుడి ప్రకటన వాయిదా వేశారు. జగదేవపూర్ మండల అధ్యక్షుడిగా ఆశిస్తున్న శ్రీధర్ ఎంపి రఘు నందన్ రావును గురువారం కలిసినట్లు తెలిసింది. ఏదీ ఏమైనా ఈ నెల 11 వరకు వేచిచూడాలి మరి.

# మెనూ ను అమలు చేయాలి

**– విద్య వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది**

**– జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



**మెదక్ పాపన్నపేట (ప్రజాజ్యోతి ) 09 జనవరి,**

విద్య వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. గురువారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా జిల్లా కలెక్టర్ పాపన్నపేట మండలం చికోడు జిల్లా పరిషత్ హై స్కూల్ మరియు షెడ్యూల కులాల బాలుర వసతి గృహాన్ని సందర్శించారు. ముందుగా విద్యార్థుల భోజనశాలను, స్టోర్ రూమ్ను పరిశీలించారు. మెనూ అమలు తీరును హై స్కూల్ ప్రధానోపాధ్యాయు లను అడిగితెలుసుకున్నారు. అనంతరం తరగతి గదిలో కలెక్టర్ టీచర్ గా మారి పాఠాలు బోధించి ప్రశ్నలతో విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యా వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకొంటున్నదని, అందులో భాగంగానే మెనూ సమర్థవంతంగా అమలు చేసున్నామని తెలిపారు. విద్యార్థులు ఉన్నత చదువులు చదివి రాబోయే తరానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట చీకోడు జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు, సంబంధిత ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గురుకులాల్లో అడ్మిషన్లకు దరఖాస్తు ఆహ్వానం

## గోడ పత్రిక ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్




మెదక్ (ప్రజాజ్యోతి )09 జనవరి

రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో నడుస్తున్న గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయాల్లో అడ్మిషన్ల కోసం దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పిలుపునిచ్చారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలో గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ గోడపత్రికను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లి దండ్రులు విద్యార్థులను గురుకులాల్లో చేర్పించేందుకు ఫిబ్రవరి 1 వరకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ప్రభుత్వ విద్యాలయాల్లో చేరి ఉన్నత భవిష్యత్తుకు మార్గం సుగమం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, రీజనల్ కోఆర్డినేటర్ గంగరామ్ నాయక్, జిల్లా కోఆర్డినేటర్ శ్రీనివాస్ రాయ్, కౌడిపల్లి పాఠశాల ప్రిన్సిపల్ ఫణి కుమార్, ఉపాధ్యాయుడు ఉదయ్ పాల్గొన్నారు.

# శ్రీశ్రీ యతివర భావానంద భారతి స్వామి 164 వ గురుపుజోత్సవం



మర్కూక్ జనవరి 09 (ప్రజాజ్యోతి )

సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం బానందపూర్ గ్రామంలో పాండురంగ ఆశ్రమంలో గురువారం రోజున శ్రీశ్రీ యతివర భావానంద భారతి భగవత్ పాదుల వారిచే పుష్య శుద్ధ దశమి రోజున పాండురంగ ఆశ్రమం స్థాపించబడింది. స్వామి వారి 164వ గురుపూజోత్సవం ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఉదయం పల్లకి సేవ, క్షేత్ర ప్రదక్షిణంతో ఉత్సవాలు మొదలయ్యాయి. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో పాల్గొన్న భక్తుల విట్టల నామస్మరణలతో ఆశ్రమం మార్మోగింది. గురుపాదుకా పూజలో భాగంగా పంచసూక్తములు నమక చమకాలతో స్వామివారి పాదుకలు, పలాభిషేకం సమాధికి క్షీరాభిషేకం నిర్వహించారు. అనంతరం రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు తీసుకొచ్చిన 56 రకాల మధుర పదార్థాలు (స్వీట్స్) తో స్వామివారికి చెప్పన్ భోగ్ నివేదన వైభవంగా నిర్వహించారు. స్వామివారు మర్కుక్ నుండి భవనందాపూర్ వచ్చిన సందర్భంగా ప్రత్యేకంగా అలంకరించిన ఉయ్యాలలో భక్తులందరూ జోపాటు లాలి పాటలు చదువుతూ చేపట్టిన డోలో త్సవంలో ఆకట్టుకుంది. అనంతరం తీర్థప్రసాదాల స్వీకరించిన భక్తులకు నిర్వాహకులు భోజన ప్రసాదాన్ని అందజేశారు.

# కొండారెడ్డిపల్లి అభివృద్ధి కోసం సమన్వయ చర్యలు చేపట్టండి

## -జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

నాగర్ కర్నూల్, జనవరి 09 ప్రజా జ్యోతి



కొండారెడ్డిపల్లి గ్రామాభివృద్ధికి లక్ష సాధనకు చర్యలు తీసుకోవాలని, కొండారెడ్డిపల్లి అభివృద్ధి కోసం సమన్వయ చర్యలు చేపట్టాలని,అభివృద్ధి పనులను నాణ్యతగా చేపట్టారని జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ అధికారుల ఆదేశించారు. గురువారం వంగూరు మండలం కొండారెడ్డి పల్లి గ్రామంలో పర్యటించి కొనసాగుతున్న అభివృద్ధి పనులపై కొండా రెడ్డిపల్లి గ్రామ పంచాయతీ భవనంలో సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. కొండారెడ్డిపల్లి లో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలిస్తూ వాటిని వేగావంతంగా పూర్తి చేయాలని దసరా పండుగ రోజు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేసిన నాలుగు వరుసల రోడ్ల నిర్మాణం,మిల్క్ బల్క్ కూలింగ్ సెంటర్ పనుల పురోగతిని పరిశీలించి,పనులను నిర్దిష్ట కాల పరిమితిలో పూర్తి చేయాలని అధికారుల ఆదేశించారు.అభివృద్ధి పనుల అమలు ప్రజల ప్రయోజనాల దృష్ట్యా అత్యంత ప్రధాన్యత గల అంశమని అభివృద్ధి పనుల నిర్మాణంలో పరిమితం కాకుండా వాటి నాణ్యత పై కూడా ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని గ్రామీణ ప్రాంతాల్లో సౌకర్యాల పటిష్టత, జీవన ప్రమాణాలను మెరుగు పరుస్తుందని అందుకు అధికారులు సమన్వయం చేసి పని చేయాలని అన్నారు.గ్రామం లో చేపట్టిన అండర్ గ్రౌండ్ డ్రైనేజి, సెంట్రల్ లైటింగ్, మిషన్ భగీరత పైప్ లైన్లను పరిశీలించారు. కలెక్టర్ వెంట ప్రత్యేక అధికారి జీవీ.రమేష్, కల్వకుర్తి ఆర్ డి ఓ శ్రీను, వంగూరు తహసిల్దార్ మురళి మోహన్, ఆర్ అండ్ బి ఈ ఈ నరేందర్ రెడ్డి, పంచాయతీ రాజ్, విద్యుత్ శాఖల అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# వైభవంగా స్వామి పాద పూజ దైవ చింతన తోనే మానసిక ప్రశాంతత

## -రంగంపేట ఆశ్రమ పిఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ మాధవ నంద సరస్వతి స్వామి

కొల్చారం ప్రజాజ్యోతి :



దైవ చింతన తోనే మానసిక ప్రశాంతత ఏర్పడుతుందని రంగంపేట్ ఆశ్రమ పిఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ మాధవ నంద సరస్వతి స్వామి భక్తులకు సూచించారు. గురువారం నాడు మండల కేంద్రమైన కొల్చారంలో స్వామి శిష్యుడు జూలకంటి సంగమేశ్వర్ భక్తి భావంతో అయన స్వగృహంలో ఉదయాన్నే గ్రామ పురోహితులు కొలాచల శ్రీనివాస్ శర్మ వేదమంత్రముల మధ్య సత్యనారాయణ స్వామి వ్రతం ,శ్రీ శ్రీ శ్రీ మాధవానంద సరస్వతి స్వామి వారికి పాదపూజ, అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు. తీర్థప్రసాదాలు స్వీకరించారు. తదనంతరం పాదపూజ కార్యక్రమంలో భాగంగా శ్రీ శ్రీ శ్రీమాధవానంద సరస్వతి స్వామి వారు భక్తులనుద్దేషించి మాట్లాడుతూ కృతజ్ఞత యొక్క ప్రత్యేక వ్యక్తీకరణ పాద పూజ. గౌరవనీయమైన ఆధ్యాత్మిక మార్గదర్శికి కృతజ్ఞతలు తెలిపేటప్పుడు ఈ అభ్యాసం చేయడం ఆచారం. సంస్కృతంలో, పద పదం పాదం లేదా పాదాలను సూచిస్తుంది. మనం గౌరవించే వ్యక్తిని పాద పూజ అంటారు. సదాశివుడు శ్రీ గురుగీతగా పిలవబడే ఆగమంలో దేవికి "ధ్యానంల గురోమృతి పూజిమ్ల గురో పద మంత్ర మాల గురోర్వ్య ముక్తింల గురో కృపా" అని వెల్లడిస్తుంది.ఆరాధన యొక్క ప్రారంభ మూలం గురుపాదం, గురువు యొక్క పాదాలు మరియు మంత్రానికి మూలం గురు వాక్యం, గురువాక్యం. గురు మూర్తి, గురువు యొక్క మూర్తీభవించిన రూపం, ధ్యానం (ధ్యానం) యొక్క మూలం మరియు సారాంశం. గురుకృపా, గురువు యొక్క దయ మరియు కరుణ స్వాతంత్ర్యానికి ప్రారంభ కారణం కృతజ్ఞత యొక్క ప్రత్యేక వ్యక్తీకరణ పాద పూజ. గౌరవనీయమైన ఆధ్యాత్మిక మార్గదర్శికి కృతజ్ఞతలు తెలిపేటప్పుడు ఈ అభ్యాసం చేయడం ఆచారం. సంస్కృతంలో, పద పదం పాదం లేదా పాదాలను సూచిస్తుందని అన్నారు. కార్యక్రమంలో అశేష భక్తజనంతో పాటు డిప్యూటీ తహసీల్దార్ నాగవర్ధన్,దేవన్నగారి శేఖర్,వడ్ల ప్రభాకర్, వెంకట్ గౌడ్ ( గజినీ ), గౌరీశంకర్,జులకంటి నాగేందర్, ముత్యం ప్రవీణ్ కుమార్, కరెంట్ రాజా గౌడ్, నెల్లికిష్టయ్య చౌరిగారి చిన్న రాములు, శ్రీహరి గౌడ్, గజిని వెంకట్ గౌడ్, రామకృష్ణ గౌడ్, గంగసాని మహేశ్వర్ రెడ్డి, అశోక్ గౌడ్, బొజ్జ వెంకటరమణ, ర్యాగళ్ల ఆనంద్, నాగరాజ్, జూలకంటి సంగమేశ్వర్, దశరథ,పాండురంగ చారి,ప్రకాశం పంతులు,ముత్యం శ్రీనివాస్,చెన్నయ్య, అశోక్,తమ్మలి సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) జనవరి 09 :




వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్రంలోని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం చౌడాపూర్ మండల శాఖ 2025 క్యాలెండర్ ను చౌడాపూర్ మండల విద్యాధికారి రామచందర్ తహసిల్దార్ ప్రభులు చేతుల మీదగా క్యాలెండర్ ఆవిష్కరణను మండల అధ్యక్షులు మల్లేశం ఆధ్వర్యంలో ఆవిష్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో టి పి యు ఎస్ మండల ప్రధాన కార్యదర్శి సుధాకర్ రెడ్డి,గౌరవ అధ్యక్షులు మల్లయ్య,డిప్యూటీ తహసిల్దార్ వెంకటాచారి,ఆర్ఐ లింగప్ప,బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్,మండల అంబేద్కర్ యువజన సంఘాల అధ్యక్షుడు పరిగి అశోక్,టి పి యు ఎస్ మండల కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# భూ పోరాట గడ్డపై ఘనంగా అందోజు జన్మదిన వేడుకలు

అబ్దుల్లాపూర్ మెట్టు జనవరి 09(ప్రజా జ్యోతి)

సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందోజు రవీంద్ర చారి పుట్టినరోజు వేడుకలు అబ్దుల్లాపూర్ మెట్టు మండలం రావి నారాయణరెడ్డి కాలనీ పేస్ త్రీ భూ పోరాట గడ్డపై నిరుపేదల సమక్షంలో ఘనంగా జరుపుకున్నారు. అందోజు రవీంద్ర చారి పుట్టినరోజు సందర్భంగా ఉచిత కంటి పరీక్షలు మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయగా,భూ పోరాటంలో పాల్గొంటున్న నిరుపేదలందరూ మెడికల్ క్యాంపుకు విచ్చేసి ఉచితంగా కంటి పరీక్షలు చేయించుకున్నారు. అవసరమైన వారికి వైద్యులు ఉచితంగా కంటి అద్దాలు మందులను అందజేశారు. ఈ సందర్భంగా ఆందోజు రవీంద్ర చారి మాట్లాడుతూ నిరుపేదల మధ్య పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలని ఆనందంగా ఉందన్నారు. అనంతరం సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముత్యాల యాదిరెడ్డి మాట్లాడుతూ ఇల్లు లేని నిరుపేదలందరికీ సొంతింటి కల సాకారం చేసేందుకు సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో భూ పోరాటాలు నిర్వహించి వేలాది మందికి గూడు కల్పించిన ఘనత అందోజు రవీంద్ర చారి కే దక్కుతుందన్నారు.ఎన్ని అడ్డంకులు ఆటంకాలు బెదిరింపులు ఎదురైనా మొక్కవోని ధైర్యంతో నిరుపేదలందరికీ సొంతింటి కల సాకారం చేయడమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నారు అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ముత్యాల యాదిరెడ్డి, ప్రజానాట్యమండలి



రాష్ట్ర కార్యదర్శి పల్లె నరసింహ కేకు తినిపించి అందోజుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. పేద ప్రజల శ్రేయస్సు తన శ్రేయస్సు గా భావించి నిరుపేదలకు అండదండగా ఉంటూ భూ పోరాటాన్ని ముందుండి నడిపిస్తున్న నిరుపేద పాలిటీ పెన్నిధి కమ్యూనిస్టు పార్టీ ముద్దుబిడ్డ నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలి అంటూ నిరుపేదలు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్, ఏఐటియుసి రంగారెడ్డి జిల్లా నాయకులు అజ్మీర్ హరి సింగ్ నాయక్, దాసరి ప్రసాద్, కేతరాజు నరసింహ, సైదులు ముదిరాజ్, మహిళా సమాఖ్య నాయకురాలు వట్టి నవనీత, కాటి అరుణ, సుభద్ర, దేవమ్మ, సుజాత, వినోద్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# బాల్యాన్ని,బాలల హక్కులను హరించడం నేరం:జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్





గద్వాల జనవరి 09 (ప్రజాజ్యోతి ప్రతినిధి):

ఆపరేషన్ ముస్కాన్ లో భాగంగా బాల కార్మికులు భిక్షాటన చేస్తున్న వీధి బాలలను గుర్తించి వారికి ఆశ్రమం కల్పించి భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అన్నారు.గురువారము సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆపరేషన్ ముస్కాన్ సమన్వయ సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ, ఆపరేషన్ ముస్కాన్ జనవరి 1 నుండి 31 వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. తప్పి పోయిన పిల్లలను గుర్తించి తల్లిదండ్రులకు అప్పగించడం జరుగుతుందని అన్నారు. బాల్యాన్ని బాలల హక్కులను హరించడం నేరమని, 14 ఏళ్ల లోపు చిన్నారులు చదువు కునేందుకు బడుల్లో ఉండాలే తప్ప పనిలో ఉండకూడదని అన్నారు. 14 సంవత్సరాలలోపు మైనర్ పిల్లలను పనిలో పెట్టుకునే యాజమాన్యాలపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. ఆపరేషన్ ముస్కాన్ లో పట్టుబడిన బాల కార్మికులను వారు తిరిగి చదువుకునేందుకు వసతి గృహాల్లో,పాఠశాలల్లో చేర్పించడం జరుగుతుందన్నారు.బాల కార్మికులతో పాటు బిక్షాటన, చెత్త సేకరించుకునే బాలలు, వీధి బాలలు కూడా ఆపరేషన్ ముస్కాన్ లో గుర్తించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ఆపరేషన్ ముస్కాన్ టీములు చురుకుగా పని చేస్తున్నాయని ఇప్పటి వరకు 18 మంది బాల కార్మికులను రక్షించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో బాలకార్మిక వ్యవస్థను పూర్తిగా నిర్మూలించేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయము తో పని చేయాలన్నారు. ఇటుక బట్టీల్లో, భవన నిర్మాణాల్లో పని చేసే పిల్లలను గుర్తించి వారిని కాపాడాలని డీసీపీఓలను ఆదేశించారు. ఇలాంటి బాలలు ఎక్కువగా రైల్వేస్టేషన్ లు, బస్ స్టేషన్లలో ఉంటారని, టీములు ఈ ప్రాంతాలలో ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. ప్రజల్లో అవగాహన కల్పించి బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమమును సంబంధిత శాఖల అధికారులు సమిష్టిగా పని చేసి విజయవంతం చేయాలని తెలిపారు.జిల్లాలో అక్షరాస్యత శాతం పెంపొందించేందుకు డ్రాప్ అవుట్ అయిన విద్యార్థులను తిరిగి పాఠశాలల్లో చేర్పించే విధంగా చర్యలు చేపట్టాలని ముఖ్యంగా డ్రాప్ అవుట్ లు గట్టు కేటీ దొడ్డి ఐజ రాజోలి మండలాలలో ఎక్కువగా ఉన్నందున ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.బాలలో పాఠశాలలకు రాకుండా కాటన్ పత్తి మిరప చేనులలో కూలీ పనులకు వెళ్లడం జరుగుతుందని అందువల్ల జిల్లాలో ఉత్తీర్ణత శాతం పడిపోతుందన్నారు. ప్రస్తుతం జిల్లాలో పాఠశాలకు రావడం మానేసిన 181 మంది డ్రాప్ అవుట్లను గుర్తించడం జరిగిందని, వీరిని తిరిగి పాఠశాలల్లో చేర్పిం చాలన్నారు. జిల్లాలో రిస్క్ చేసి పునరావాసం కల్పించిన వివరాలను ప్రతివారం పత్రిక ముఖంగా తెలియజేయాలని సూచించారు."పోషణ్ అభియాన్" కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన జిల్లా న్యూట్రీషియన్ కమిటీ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, మానవ వనరులు ఆరోగ్యంగా ఉంటే దేశాభివృద్ధి జరుగుతుందని, గర్భిణీలు బాలింతలకు మంచి పౌష్టికాహారం అందిస్తే పుట్టబోయే బిడ్డలు ఆరోగ్యంగా ఉంటారని కలెక్టర్ అన్నారు. అంగన్వాడి కేంద్రాలలో ఏఎన్ఎం లు, ఆశా వర్కర్లు చురుకుగా పని చేసి గర్భిణీలు బాలింతలకు పౌష్టిక ఆహారం అందించాలన్నారు. ఎప్పటికప్పుడు వారికి వ్యాక్సినేషన్ చేపట్టాలని సూచించారు. గర్భిణీలు రక్తహీనత బారిన పడకుండా పోష్టిక విలువలు గల బాలా మృతం కోడిగుడ్లను అందించాలని సూచించారు. అంగన్వాడి కేంద్రాల లోనే పిల్లలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తూ అవసరమైన టీకాలు, చికిత్సలు అందించడం ద్వారా పిల్లలు కీలకమైన దశలో వారి ఆరోగ్య పరిస్థితి మెరుగు పడుతు ందన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ రావు,జిల్లా శిశు సంక్షేమ అధికారిని సునంద, వ్యవసాయ శాఖ అధికారి సక్రియ నాయక్, హార్టికల్చర్ అధికారి అక్బర్, సిపిఓ లక్ష్మణ్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ రమేష్ బాబు, అదనపు పిడి నర్సింలు, డిఎస్పీ మొగలయ్య, ఏఆర్ డి ఎస్ పి నరేందర్ రావు, చైల్డ్ వెల్ ఫేర్ చైర్ పర్సన్ సహదేవుడు, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ వేణుగోపాల్, డిసిపిఓ నరసింహులు, సిడిపిఓలు, ఎన్.జీ.ఓలు, చైల్డ్ లైన్ సిబ్బంది, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత

## – తాజా మాజీ ఎంపీపీ పాండు గౌడ్

మర్కూక్ జనవరి 09 (ప్రజాజ్యోతి)



సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం పాములపర్తి గ్రామంలో గురు వారం రోజున ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు పంపిణీ చేయడం జరిగింది. పాములపర్తి గ్రామానికి చెందిన లెంకల కిష్టవ్వ కు 37500 రూపాయల ముఖ్య మంత్రి సహాయ నిధి చెక్కును అందజేసిన తాజా మాజీ ఎంపీపీ పాండు గౌడ్.

# 1000 చిన్న పది పైసలతో శంకు, చక్రం నామం రూపుందించి

## – భక్తిని చాటుకున్న రామకోటి రామరాజు

రాయపోల్ జనవరి 8 ప్రజాజ్యోతి



ముక్కోటి ఏకాదశి పురస్కరించు కొని 1998 సంవత్సరం నాటి అరుదైన అలనాటి చిన్న పది పైసలు 1000కి పైగా ఉపయో గించి శంకు, చక్రం, నామం చిత్రాలను అత్య అద్భుతం గా చిత్రాన్ని రూపొందించి గురువారం నాడు రామకోటి కార్యాలయంలో ఆవిష్కరించి తన భక్తిని చాటు కున్నాడు సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షు లు, భక్తిరత్న, కళారత్న, సేవారత్న అవార్డు గ్రహీత రామకోటి. రామరాజు ఈ సందర్భంగా మాట్లాడుతూ భగవంతుని సేవకు మించిన భాగ్యం మరొకటి లేదన్నారు. ఒక చిన్న పది పైసలు దొరుకుడు కష్టమైన పని. కానీ భగవంతుని చిత్రాన్ని చిత్రించడానికి నలు దిశల నుండి సేకరించానన్నాడు. మూడు కోట్ల ఏకాదశులతో సమానమైనదే ఈ ముక్కోటి ఏకాదశి అన్నారు.

# ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించిన:జిల్లా కలెక్టర్

నారాయణపేట జిల్లా ప్రజాజ్యోతి జనవరి 09:



నారాయణపేట మండలం లోని అప్పిరెడ్డిపల్లి శివారులో గల సర్వే నంబర్ 17 లోని ప్రభుత్వ భూమిని గురువారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ పరిశీలి ంచారు. ఆ సర్వే నెంబర్ లో మొత్తం ఎంత భూమి ఉందని ఆర్డీఓ రాంచందర్ నాయక్ ను అడిగారు.గుట్ట ప్రాంతమైన 17 సర్వే నంబర్ లో మొత్తం 57.28 ఎకరాల ప్రభుత్వ స్థలం ఉందని ఆర్డీవో తెలపగా, వాటిలో సోలార్ పవర్ ప్లాంట్ కు అనువైన దక్షిణభాగ 10 ఎకరాల భూమిని గుర్తించి నివేదిక తయారుచేయాలని కలెక్టర్ ఆర్డీవోను ఆదేశించారు.రాష్ట్ర ప్రభుత్వం మహిళా స్వయం సహాయక సంఘాల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్ లను ఏర్పాటు చేసేందుకు అన్ని జిల్లాలలో అనువైన ప్రభుత్వ స్థలాలను గుర్తించాలని ఈ నెల 8 న రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లను ఆదేశించిన విషయం విధితమే.అందులో భాగంగానే గురువారం జిల్లా కలెక్టర్ మండలంలోని అప్పిరెడ్డిపల్లి శివారులో గల 17 సర్వేనెంబర్ లోని ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించారు.జిల్లా మొత్తంగా అన్ని మండలాల్లో దాదాపు 196 ఎకరాల ప్రభుత్వ స్థలాలలో మహిళ స్వయం సహాయక సంఘాల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్ లను ఏర్పాటు చేయాలనే ప్రభుత్వాన్ని నిబంధనల మేరకు కలెక్టర్ గురువారం అప్పిరెడ్డిపల్లి శివారులోని ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించారు.అనంతరం ఆర్డీఓ రామచందర్ నాయక్ ఆధ్వర్యంలో రెవెన్యూ అధికారులు మండలంలోని బైరంకొండ,అమ్మిరెడ్డిపల్లి లో గల ప్రభుత్వ స్థలాలను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో డిటి రామకృష్ణ, సర్వేయర్,ఆర్ ఐ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ సత్యనారాయణరెడ్డి మృతి బాధాకరం

**-మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి**



నాగర్ కర్నూల్,జనవరి 09 ప్రజా జ్యోతి

నాగర్ కర్నూల్ మండల పరిధిలోని గగ్గలపల్లి గ్రామ మాజీ సర్పంచ్ సత్యనారాయణరెడ్డి గుండెపోటుతో మృతి చెందారు.మాజీ శాసన సభ్యుడు మర్రి జనార్దన్ రెడ్డి సత్యనారాయణ రెడ్డి మృతదేహం పై పుష్ప గుచ్ఛం ఉంచి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి అంతిమ యాత్రలో పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ చేసిన: జిల్లా కలెక్టర్





నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి జనవరి 09:

నారాయణపేట జిల్లా కేంద్రంలో గల బీసీ కాలనీ అంగన్ వాడీ కేంద్రాన్ని గురువారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కేంద్రంలో చిన్నారుల విద్యా ప్రమాణాల నైపుణ్యాన్ని ఆమె పరిశీలించారు. కేంద్రంలో అంగన్ వాడీ టీచర్ బోధిస్తున్న పూర్వ ప్రాథమిక విద్యను పర్యవేక్షించారు.కేంద్రంలో విద్యార్థులకు అందిస్తున్న పౌష్టికాహారం (పాలు, గుడ్లు, బాలామృతం ) గురించి ఆరా తీశారు.పాలు, గుడ్లు నాణ్యతగా ఉంటున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు.శ్యామ్ మ్యామ్ పిల్లల వివరాలను అడిగారు.కేంద్రంలో చిన్నారులకు అందుబాటులో ఉన్న బోధనా పరికరాలను చూశారు.పిల్లలను కింద కాకుండా కుర్చీలలో కూర్చోబెట్టాలని,ఎంత మంది చిన్నారులకు ఎన్ని కుర్చీలు ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు.ఇంకా ఏమైనా అవసరమైతే సమకూర్చాలని డీ డబ్ల్యు ఓ జయ కు సూచించారు. జిల్లాలో కంటైనర్ లో కొనసాగుతున్న అంగన్ వాడీ కేంద్రాలు ఇది కాకుండా ఇంకా ఎక్కడ ఉన్నాయని డబ్ల్యు ఓ జయ ను ప్రశ్నించగా బీసీ కాలనీ తో పాటు జిల్లాలోని నర్వ మండలం యాంకీ గ్రామంలో మరొకటి ఉందని తెలిపారు.కానీ కంటైనర్ లో కేంద్రాన్ని కొనసాగించడం చాలా ఇబ్బందిగా ఉంటుందని జయ కలెక్టర్ కు విన్నవించారు.

## భూమిక ఉమెన్స్ కలెక్టివ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు కబడ్డీ కోకో వ్యాసరచన పోటీలు

నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజా జ్యోతి జనవరి09:

నారాయణపేట జిల్లా మద్దూర్ మండలం ప్రభుత్వ కళాశాలలో భూమిక ఉమెన్స్ కలెక్టివ్ ఆధ్వర్యంలో విద్యార్థి విద్యార్థినీలకు కబడ్డీ కోకో వ్యాసరచన పోటీలు నిర్వహించడం నిర్వహించారు. ఇందులో భాగంగా నందిపాడు హై స్కూల్, చింతల్ దిన్నె పాఠశాల, పాలేర్ల హై స్కూల్ ఖాజీపూర్ యుపిఎస్ స్కూల్, మద్దూర్ బాయ్స్ హై స్కూల్, మద్దూర్ కస్తూర్బా గాంధీ పాఠశాల, మద్దూర్ గర్ల్స్ హై స్కూల్,దోరేపల్లి హై స్కూల్, పాఠశాలల విద్యార్థులు విద్యార్థినిలు క్రీడలు నిర్వహించడం జరిగింది. చదువుతో పాటు శారీరకంగా క్రీడారంగంలో ఎంతో ఉత్సాహం కల్పిస్తుంది అని భూమిక కౌన్సిలర్ పద్మ,కోఆర్డినేట్ నాగమ్మ,



పద్మ, వాలెంటరు కొత్తపల్లి నరేష్,దోరేపల్లి కృష్ణయ్య, పల్లె గడ్డ తాండ కేసిబాయ్,దుప్పటి గట్టు నరేష్ యాదవ్, అన్నారు.

## ఉద్యోగులు ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉండి పనిచేయాలి:జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

**- తెలంగాణ రెవెన్యూ సర్వీస్ అసోసియేషన్ 2025 నూతన క్యాలెండర్ ఆవిష్కరణ**

నారాయణపేట జిల్లా ప్రజాజ్యోతి జనవరి 09:

ప్రభుత్వ ఉద్యోగులు ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉండి పనిచేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. గురువారం తెలంగాణ రెవెన్యూ సర్వీస్ అసోసియేషన్ నారాయణపేట ఆధ్వర్యంలో 2025 కు సంబంధించిన నూతన క్యాలెండర్ను జిల్లా కలెక్టర్ మరియు ఆర్. డి. ఓ.చేతుల మీదుగా ఆవిష్కరించారు.కొత్త సంవత్సరంలో ప్రతి ఉద్యోగి సంతోషంగా పనిచేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో టిజిఆర్ఎస్ ఏ అధ్యక్షుడు చింత రవి కార్యదర్శులు ఎం.శ్రీకాంత్ సభ్యులు



తదితరులు పాల్గొన్నారు.

## చౌడాపూర్ మండల బిజెపి పార్టీ అధ్యక్షుడిగా బి.శ్రీనివాస్ ఎన్నిక

చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) జనవరి 09 :

వికారాబాద్ జిల్లా చౌడపూర్ మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ ఆదేశాల మేరకు వికారాబాద్ జిల్లా పరిధిలోని వివిధ మండలాలకు నూతన మండల అధ్యక్షులుగా గ్రామాలలోని కమిటీల నుంచి అభిప్రాయ సేకరణ చేపట్టి కమిటీ సభ్యుల అభిప్రాయం మేరకు మండల అధ్యక్షులను నియమించడం జరిగింది. చౌడాపూర్ భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులుగా అందరి అభిప్రాయం మేరకు బ్యాగారి శ్రీనివాస్ ను ఏకగ్రీవంగా ఎన్నిక చేయడం జరిగింది.ఈ సందర్భంగా మాజీ మండల పార్టీ అధ్యక్షుడు బందయ్యా మరియు భారతీయ జనతా పార్టీ కార్యకర్తల ఆధ్వర్యంలో అధ్యక్షుడికి ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన



కార్యదర్శులు రాజశేఖర్ రామాంజనేయులు సీనియర్ నాయకులు జనార్దన్, మాసయ్య, వెంకటేశం, నర్సింలు, బాలరాజ్, బ్రహ్మం, రమేష్, మోహన్, చెన్నప్ప తదితరులు పాల్గొన్నారు.

## టీఎస్ యుటిఎఫ్ నూతన క్యాలెండర్ ని ఆవిష్కరించిన తాహశీల్దార్ వెంకటేష్

బషీరాబాద్ జనవరి 09 ప్రజాజ్యోతి

టీఎస్ యుటిఎఫ్ బషీరాబాద్ మండల అధ్యక్షుడు ప్రధాన కార్యదర్శులు మండల కార్యవర్గం ఆధ్వర్యంలో 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ని గురువారం రోజు జడ్.పి.హెచ్.ఎస్ బాయ్స్ స్కూల్ నందు మండల తహసిల్దార్ వెంకటేష్ సహకారం సంఘం ఉపాధ్యక్షుడు అజయ్ ప్రసాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇన్చార్జి ప్రధానో పాధ్యాయులు బి.నాగరాజు, మండల యుటిఎఫ్ అధ్యక్షుడు ఎస్ రవికుమార్ చేతుల మీదుగా నూతన క్యాలెండర్ను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంలో మండల తాహశీల్దారు మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమాజ నిర్మాతలని నిరంతరం కొత్త విషయాలను నేర్చుకుంటూ పిల్లలకు నేర్పేందుకు కృషి చేస్తారని ఆశిస్తున్నానని అన్నారు సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్ మాట్లాడుతూ




సమాజంలో ఉపాధ్యాయుడే సమాజం నిర్మాత అని సమ సమాజానికి ఉపాధ్యాయులు అవసరం ఎంతో అవసరం అని అన్నారు. బషీరాబాద్ మండల యుటిఎఫ్ అధ్యక్షుడు ఎస్.రవికుమార్ మాట్లాడుతూ మండల స్థాయిలో ప్రాథమిక పాఠశాల నుండి హై స్కూల్ విద్యార్థుల వరకు మంచి విద్యను అందించడానికి ఉపాధ్యాయులందరం కలిసికట్టుగా పనిచేసి మంచి విలువలతో కూడిన విద్యను అందించేందుకు ప్రయత్నిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి సభ్యులు మల్లికార్జున్, గోపాల్ రాథోడ్, ప్రధాన కార్యదర్శి వెంకటప్ప, జిల్లా ఉపాధ్యక్షులు నర్సింలు ,జిల్లా ఉపాధ్యక్షులు జమున,మండల ఉపాధ్యక్షులు జగదీష్, కోశాధికారి వెంకటయ్య, ప్రకాశ్ , శేషగిరి మండల కార్యవర్గ సభ్యులు, బషీరాబాద్ హైస్కూల్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి అధ్యక్షునిగా గంగాని శ్రీను

ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి

హయత్ నగర్ డివిజన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షునిగా సీనియర్ నాయకులు గంగాని శ్రీను ఎన్నికయ్యారు. రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు సామ రంగారెడ్డి బిజెపి కార్యాలయంలో నియామక పత్రం గంగాని శ్రీను కి అందజేశారు. ఈ సందర్భంగా గంగాని శ్రీను మాట్లాడుతూ హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి కి, తనను ఎన్నుకున్న డివిజన్ బూత్ అధ్యక్షులకు వారు కృతజ్ఞతలు తెలిపారు. రాబోవు కాలంలో భారతీయ జనతా పార్టీని హయత్ నగర్ డివిజన్లో మరింత బలోపేతం చేసేందుకు నా వంతు కృషి చేస్తానని అన్నారు. ఎల్లప్పుడు డివిజన్ కార్యకర్తలకు అండగా నిలుస్తానని, అందరికీ అందుబాటులో ఉంటానని వారు ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కళ్లెం రవీందర్ రెడ్డి,



మల్కాజ్గిరి పార్లమెంటు జాయింట్ బండారి భాస్కర్, కన్వీనర్ కొత్త రవీందర్, డివిజన్ మాజీ అధ్యక్షులు ఉగాది ఎల్లప్ప, ప్రధాన కార్యదర్శి గోవింద చారీ, నాయకులు గంగాని రాము, ఎర్ర శ్రీకాంత్, ఎర్ర శ్రీనివాస్, ఇతర కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ముక్కోటి శోభ... నేడు వైకుంఠ ఏకాదశి ఉత్తర ద్వార దర్శనం... మోక్షదాయకం



- ఉద్దెమర్రిలో ముస్తాబైన శ్రీ విష్ణు శివాలయం

శామీర్ పేట్, జనవరి 09,(ప్రజాజ్యోతి)

హిందువుల అత్యంత పవిత్రంగా జరుపుకొనే పండుగల్లో వైకుంఠ ఏకాదశమిని ప్రముఖంగా పేర్కొనవచ్చు. హిందూ క్యాలెండర్ ప్రకారం చైత్రమాసంతో మొదలుకొని ఫాల్గుణ మాసం వరకు ఏటా 24 ఏకాదశిలు వస్తుంటాయి. అందులో సూర్యగ్రమనం ప్రకారం ధనుర్మాసంలో శుక్లపక్షమి ఏకాదశి అని, పుత్రత ఏకాదశి అని పిలుస్తారు. శ్రీహరికి ఇష్టమైన ప్రదేశం వైకుంఠం. ఇష్టమైన తిథి ఏకాదశి. అలాంటి ఏకాదశుల్లో అత్యంత ప్రాధాన్యమున్నదే వైకుంఠ ఏకాదశి. స్వర్గధామం, ముక్కోటి ఏకాదశి అని పిలిచే ఈ ఏకాదశిని వైష్ణవ ఆలయాల్లో అత్యంత వైభవంగా జరుపుతారు. నేడు వైకుంఠ ఏకాదశి సందర్బంగా మేడ్చల్ జిల్లా మూడుచింతలపల్లి మండలం ఉద్దెమర్రి గ్రామంలో శ్రీ విష్ణు శివాలయం (అక్కన్న మాదన్న) వైకుంఠ ఏకాదశి వేడుకలకు ముస్తాబైయింది. వైకుంఠ ఏకాదశి సందర్భంగా శు క్రవారం ఉదయం 2గంటల నుంచే ఆలయంలో శ్రీనివాసుడికి ప్రత్యేక పూజలు ప్రారంభం కానున్నాయి. ఉదయం 5గంటల నుంచి భక్తులకు ఉత్తర ద్వార దర్శనం కల్పించేందుకు ఆలయ కమిటీ ఏర్పాట్లను వైభవంగా జరుపుతున్నట్లు ఆలయ పూజారి ధర్మకర్త గ్రామ పురోహితులు త్రిగుల్ల వెంకటేశ్వర శర్మగారు ఉద్దెమర్రి అక్కన్న మాదన్న దేవాలయ,శ్రీ విష్ణు శివాలయం కమిటీ చైర్మన్ ఆడెపు ఉమా మహేశ్వరీ, కమిటీ సభ్యులు తెలిపారు. ఉత్తర ద్వార దర్శనం.. మోక్షదాయకం



మహావిష్ణువుకు ప్రీతికరమైన ముక్కోటి ఏకాదశి రోజు ఉత్తర ద్వారంలో విష్ణువును దర్శించుకోవడం మోక్షదాయకమని పురాణాలు చెబుతున్నాయి. ఈ రోజున వైకుంఠ సప్తద్వారాలు తెరుచుకొని ఉంటాయని, వైష్ణవాలయాల్లో ఉత్తర ద్వారాన్నే వైకుంఠ ద్వారంగా భావించి వేకువజాము నుంచే స్వామి వారి దర్శనార్థం భక్తులు నిరీక్షిస్తారు. ఇదే రోజున మహా విష్ణువు గరుడ వాహనారుడై ముక్కోటి దేవతలతో కలిసి భువికి దిగివచ్చి దర్శనమిస్తాడని భక్తుల విశ్వాస నమ్మకం. ఈరోజు సూర్యోదయానికి ముందే స్నాన, సంద్యాధులు పూర్తి చేసుకొని దేవాలయానికి వెళ్లి ఉత్తర ద్వారం గుండా స్వామివారిని దర్శించుకుంటే ఆ పరమాత్మ అనుగ్రహం సంపూర్ణంగా లభిస్తుందని, ముక్కోటి దేవతలు ఆశీర్వదిస్తారని భక్తుల విశ్వాసం. ఉత్తర ద్వార దర్శనం చేసుకోవాలి వైకుంఠ ఏకాదశి రోజున భక్తులు కలుయుగదైవమైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని ఉత్తర ద్వార దర్శనం చేసుకోవాలి. దీని ద్వారా భక్తులకు సుఖ సంతోషాలు, ఐష్టైశ్వర్యాలు కలుగుతాయి. కుటుంబంలో భక్తుడికి ఏ పరమైనటువంటి అవసరం ఉంటుందో ఆ భగవంతుడు అనుగ్రహాన్ని అందజేస్తారు పితృదేవతలకు స్వర్గలోక ప్రాప్తి లభిస్తుంది. ఈరోజున ఉపవాసం, జాగరణ చేయాలి. బియ్యంతో చేసిన ఆహారాన్ని తీసుకోకూడదు. పిండితో చేసిన వంటకాలను భోజనం చేయాలి. నారాయణ నామస్మరణ చేసుకోవడం శుభప్రదం. భక్తులందరూ వైష్ణవాలయంలో గడిపితే శుభప్రదంగా ఉంటుంది. ఉద్దెమర్రి శ్రీ విష్ణు శివాలయం దేవస్థానం కమిటీ చైర్మన్ ఆడెపు ఉమా మహేశ్వరీ

## తిరుమల తొక్కిసలాట ఘటనపై. దిగ్భ్రాంతి.

- మృతులకు. అశ్రుయ నైనాలతో ప్రగాఢ సానుభూతి.
- ఎం.ఐ.ఎం.అధ్యక్షుడు మోహిద్ పటేల్.

కల్హే ర్.9. జనవరి. ప్రజా జ్యోతి..

తిరుమల వైకుంఠ ఏకాదశి ద్వార దర్శనం టోకెన్ల జారీ కౌంటర్ల వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనపై నారాయణఖేడ్ ఎంఐఎం అధ్యక్షుడు మోహీద్ పటేల్ గురువారం తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటనలో పలువురు భక్తులు ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని, వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మరణించిన భక్తులకు కుటుంబాలకు ఆదుకోవాలని.గాయపడిన భక్తులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని కోరారు.




## శ్రీ స్వయంభూ తిమ్మప్ప స్వామిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే



గద్వాల జనవరి 09 (ప్రజా జ్యోతి ప్రతినిధి):

హైదరాబాద్ ఉప్పల్ బిజెపి పార్టీకి చెందిన మాజీ ఎమ్మెల్యే ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ గురువారం మల్దకల్ శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంని సందర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి చరిత్ర పుస్తకం,శేష వస్త్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో చంద్రశేఖర రావు, చంద్రశేఖర్ రెడ్డి,తదితరులు ఉన్నారు.

## మండల పంచాయతీ కార్యదర్శులు అధ్యక్షుడు గోవర్ధన్ ఎన్నిక



జహీరాబాద్, జనవరి 09(ప్రజా జ్యోతి న్యూస్)

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గ న్యాల్కల్ మండలం పంచాయతీ కార్యదర్శుల అధ్యక్షునిగా ఎన్నికైన సందర్భంగా గోవర్ధన్‌కి ఘనంగా సన్మానం చేసి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. గోవర్ధన్ మాట్లాడుతూ తనపై ఉన్న నమ్మకం పదవి వచ్చిన సందర్భంగా పదవి బాధ్యతల సేవలు నిమగ్నమై ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజశేఖర్ మల్గి మాజీ సర్పంచ్ జట్గొండ మారుతి విట్టల్ వైద్యనాథ్ యూత్ ప్రెసిడెంట్ మానిక్ దత్త తదితరులు పాల్గొన్నారు.

## జహీరాబాద్ మండల బీజేపీ అధ్యక్షులు గా రెండవ సారీ ఏకగ్రీవంగా ఎన్నికైన జి. దుర్గయ్య

జహీరాబాద్, జనవరి 09( ప్రజా జ్యోతి న్యూస్)



భారతీయ జనతా పార్టీ జహీరాబాద్ గ్రామీణ మండల అధ్యక్షుడిగా మర్పల్లి గొల్ల దుర్గయ్య ను రెండవ సారి ఏకగ్రీవం గా ఎన్ను కోవడం జరిగిందని సంగా రెడ్డి జిల్లా సంస్థాగత ఎన్నికల అధికారి - బీజేపీ రాష్ట్ర కోశాధికారి బండారి శాంతకుమార్ మరియు సంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షురాలు సి గోదావరి అంజిరెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎన్నికైన మర్పల్లి గొల్ల దుర్గయ్య మాట్లాడుతూ తన పై నమ్మకం ఉంచి మండల పార్టీ అధ్యక్షుడిగా రెండవ సారీ ఎన్నుకున్న నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ సిద్ధాంతా లకు కట్టుబడి ఉంటానని, అధిష్టానం ఆదేశాలను పాటిస్తూ పార్టీకి విధేయత కలిగిన సైనికుడి గా పనిచేస్తానన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ, ప్రజా సమస్యలపై అలుపెరుగని పోరాటం చేస్తూ, పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు.

## సమాజంలో మీడియా పాత్ర కీలకమైనది

**- మర్కూక్ మండల ఎస్ఐ ఓ.దామోదర్**



**మర్కూక్ జనవరి 09(ప్రజాజ్యోతి )**

మర్కూక్ మండల కేంద్రంలోని మండల తహశీల్దార్ అరిఫా,ఎస్ఐ ఓ.దామోదర్, మండల మాజీ జెడ్పీటిసి మంగమ్మ రామచంద్రం, మండల ఎంపీడీవో అబ్దాలుద్దీన్, మండల పిఆర్టియు అధ్యక్షులు శ్రీనివాస్ రావ్ లు కలిసి తెలంగాణ కెరటం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా వారు మాట్లాడుతూ పాత్రికేయులు ప్రజా సమస్యల పట్ల అనునిత్యం పోరాటాలు చేస్తూ, ప్రజా సమస్యలు వెలికి తీసి వార్తల ద్వారా పరిష్కారం అయ్యే విధంగా చూస్తారని వారు కొనియాడారు. ప్రజా సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకు వెళ్లడంలో దినపత్రికలు కీలక పాత్ర వహిస్తాయని వాక్యానించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ గిరి, తదితర అధికారులు పాల్గొన్నారు.

## సాయిరెడ్డి పోశంరెడ్డి దశదినకర్మలో పాల్గొన్న పలువురు నాయకులు



**మర్కూక్ జనవరి 09 (ప్రజాజ్యోతి)**

సిద్దిపేట జిల్లా మర్కూక్ మండల కేంద్రంలో గురువారం రోజు సాయిరెడ్డి పోశంరెడ్డి ద్వాదశ దినకర్మ వారి స్వగృహంలో వారి కుమారులు సాయిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి,సాయిరెడ్డి రాంరెడ్డి,సాయి రెడ్డి శంకర్ రెడ్డి నిర్వహించారు.ఈ కార్యక్రమానికి గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి,మాజీ ఎఫ్డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి,బిజెపి సిద్దిపేట జిల్లా అధ్యక్షులు గంగిడి మోహన్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి, సాయి రెడ్డి పోశంరెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు. వారితో పాటు ముఖ్య నాయకులు, ఆయా మండలాల జడ్పీటీసీలు, ఎంపీపీలు,ఆయా గ్రామాల మండల అధ్యక్షులు, గ్రామ అధ్యక్షులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వట్‌పల్లి మండల బిజెపి పార్టీ అధ్యక్షులుగా కర్చల్ల అశోక్

**అందోల్, జనవరి09 (ప్రజాజ్యోతి):**

వట్‌పల్లి మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులుగా కర్చల్ల అశోక్ నియమితులయ్యారు. భారతీయ జనతా పార్టీలో జరుగుతున్న సంస్థాగత ఎన్నికల్లో భాగంగా మండల అధ్యక్షులు నియామకం కొనసాగుతున్నది. అందులో భాగంగా పార్టీ అధినాయకత్వం గురువారం అందోల్ నియోజక వర్గానికి సంబంధించిన మూడు మండలాలకు పార్టీ అధ్యక్షులను ఖరారు చేసింది. భారతీయ జనతా పార్టీ వట్‌పల్లి మండల అధ్యక్షులుగా కర్చల్ల అశోక్, చౌటకూర్ మండల పార్టీ అధ్యక్షులుగా ప్రవీణ్ ముదిరాజ్, రాయికోడ్ మండల పార్టీ అధ్యక్షులుగా కే.నాగరాజు నియమితులయ్యారు. ఈ సందర్భంగా వట్‌పల్లి మండల పార్టీ అధ్యక్షులు అశోక్ మాట్లాడుతూ పార్టీకి చేస్తున్న సేవలకు గుర్తుగా మండల పార్టీ అధ్యక్షులుగా తనకు బాధ్యత దక్కడం గౌరవంగా భావిస్తున్నానని సంతోషం వ్యక్తంచేసారు. తనపై నమ్మకంతో పార్టీ అప్పగించిన బాధ్యతను శ్రద్దాసక్తులతో నిర్వహిస్తానని, పార్టీని మండల పరిధిలో మరింతగా పటిష్టం చేయుటకు అందరి సహకారంతో ముందుకె ళుతూ శక్తివంచన లేని ప్రయత్నం చేస్తానని అన్నారు. మండల పార్టీ అధ్యక్షులుగా తన ఎన్నికకు సహకరించిన బిబి పాటిల్ గారికి, నియోజక వర్గ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మండలంలో అత్యధిక స్థానాలు గెలుపు దిశగా తమ ప్రయత్నం ఉంటుందని ధీమా వ్యక్తం చేసారు.



# క్రీడలతో మానసిక ఉల్లాసం ప్రిన్సిపల్ డాక్టర్ నారాయణ

**నారాయణఖేడ్ :**

విద్యార్థులు క్రీడలలో పాల్గొనడం ద్వారా శారీరక ఎదుగుదలతో పాటు మానసిక ఉల్లాసం కలుగుతుందని డిగ్రీ కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ జి నారాయణ తెలిపారు. గురువారం పట్టణంలోని జుకాల్ శివారులో గల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించబడిన క్రీడల ముగింపు సందర్భంగా గెలిచినా విద్యార్థులకు బహుమతులను అందజేశారు. అనంతరం వారు మాట్లాడు తూ విద్యార్థులు ప్రతిరోజు వ్యాయామాలతో పాటు క్రీడాలు కూడా చాలా అవసరమని నేటి ప్రపంచంలో ఆరోగ్యం మించినది ఏది ఉండదని కనుక వ్యాయామం అలవాటు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమం లో స్పోర్ట్స్ ఇంచార్జి పోసెట్టి, కోఆర్డినేటర్ రాములు , అధ్యాపకులు ఎన్ హరి, హవప్ప, అరుణ్, షాబాజ్ ,జగదేవీ ,ఫిరోజ్ శ్రీశైలం ,కళాశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




## పేద ముస్లిం యువతి వివాహానికి ఆరు లక్షల రూపాయల ఆర్థిక సాయం అందజేత

**జహీరాబాద్,జనవరి 09( ప్రజా జ్యోతి న్యూస్)**

పట్టణం రాచన్నపేట్ లో సుభాష్ గంజ్ వ్యాపారస్తుడు వట్టం అనసూయ ప్రభాకర్ గుప్త గత కొన్ని సంవత్సరాల నుండి నివాసం ఉంటున్నారు. వీరి వద్ద గత కొన్ని సంవత్సరాలుగా హమాలీ కాలనీలో నివాసముండే బషీర్ అనే వ్యక్తి గుమస్తాగా పనిచేస్తూ యజమానికి వారి కుటుంబ సభ్యులకు చేదోడు వాదోడుగా నమ్మకంతో ఉండేవాడు. ప్రభాకర్ కుమారుడు విద్యాభ్యాసం అనంతరం వేరే దేశంలో ఉద్యోగం చేసుకుంటూ స్థిరపడ్డారు. తన తండ్రికి తన కుటుంబా నికి కొన్ని సంవత్సరాలుగా నమ్మకంతో సేవ చేస్తున్న బషీర్ కుమార్తె హర్ష బేగం వివాహం ఉన్నదని, బషీర్ ఆర్థిక పరిస్థితి బాగాలేదని తెలుసుకున్న ప్రభాకర్ కుమారుడు సుధీర్ ఆరు లక్షల రూపాయ ల ఆర్థిక సహాయం అందజేయడానికి ముందుకు వచ్చారు. గురువారం బషీర్ కుటుంబ సభ్యులకు 6 లక్షల రూపాయల చెక్కును మైత్రి మహిళా డెవలప్మెంట్ సొసైటీ ద్వారా అంద జేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రభాకర్ సతీమణి అనసూయ, నామ సుభద్రమ్మ మెమో రియల్ ట్రస్ట్ అధ్యక్షుడు నామారవి కిరణ్, మైత్రి మహిళా డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షురాలు అన్నపూర్ణ ఉన్నారు. ఈ సందర్భంగా నామరవి కిరణ్ మాట్లాడు తూ... సమాజంలో ధనవంతులు ఆపదలో ఉన్న వారికి సహాయ పడుతూ ఉండాలని అన్నారు. మనం చేసిన ఇలాంటి మంచి పనులు శాశ్వతంగా నిలిచి ఉంటాయని అన్నారు. బషీర్ భార్య పుత్లి బి, కుమార్తె యజ మాని కుటుంబానికి ధన్యవాదాలు తెలియ జేశారు.




# వాహనదారులకు హెల్మెట్ తప్పనిసరి చేవెళ్ల ట్రాఫిక్ సిఐ వెంకటేశం

**- ట్రాఫిక్ అవగాహన కల్పిస్తున్న ట్రాఫిక్ పోలీసులు**

**చేవెళ్ల జనవరి 09(ప్రజా జ్యోతి):**

ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ను తప్పనిసరిగా ధరించాలని చేవెళ్ల ట్రాఫిక్ సిఐ వెంకటేశం సూచించారు.గురువారం చేవెళ్ల పట్టణం శంకర్పల్లి టీ జంక్షన్ అనెక్స్ గ్లాస్ కంపెనీ వద్ద రోడ్డు భద్రత ట్రాఫిక్ నిబంధనలపై ఆటో డ్రైవర్లకు వాహనదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిఐ వెంకటేశం మాట్లాడుతూ... ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలన్నారు. రోడ్డు దాటేటప్పుడు తీసు కోవాల్సిన జాగ్రత్తలు రోడ్డుపై నడవడం పాదాచారుల సిగ్నల్స్ వంటి వాటి గురించి వివరించారు. వాహన దారులకు హెల్మెట్ తప్పనిసరి అని త్రిబుల్ రైడింగ్ లైసెన్స్ లేకుండా డ్రైవింగ్ చేయడం ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించడం వంటి వాటి వల్ల కలిగే అనర్థాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అన్ఎక్స్ గ్లాస్ కంపెనీ డ్రైవర్లు సిబ్బంది ట్రాఫిక్ ఏఎస్ఐ చందర్ నాయక్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



# జిపి కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలి

- 5 నెలల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి
- ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా సందర్భంగా
- సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి సాయిలు

**అందోలు, జనవరి09 (ప్రజాజ్యోతి):**



గ్రామపంచాయతీ కార్మికులకు పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనం రూ.26వేలు చెల్లించాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి జి. సాయిలు డిమాండ్ చేశారు. గురువారం జోగిపేట ఆర్డిఓ కార్యాలయం ముందు గ్రామపంచాయతీ కార్మికులతో కలిసి ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులకు ఐదు నెలలుగా జీతాలు చెల్లించడం లేదని ఆయన ఆరోపించారు. గ్రామపంచాయతీకి వచ్చే నిధులలో మొట్టమొదట కార్మికుల జీతాలు ఇవ్వాలనే జీవో నెంబర్ 60 ఉన్నప్పటికిని అధికారులు వాటిని పట్టించుకోవడం లేదన్నారు. జీతాలు అడిగితే కార్యదర్శులు బెదిరింపులకు గురి చేస్తున్నారని, అలా చేస్తున్న వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. పనిచేసే క్రమంలో సబ్బులు, నూనెలు ఇవ్వడం లేదని ఆయన అన్నారు. కార్మికులకు ఐడి కార్డులు, రూ.50 లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. గ్రామాలలో కార్మికులతో అన్ని రకాల పనులు చేయించు కుంటున్న వారికి మాత్రం కనీస వేతనాలు ఇతర సౌకర్యాలు కల్పించ కుండా వెట్టిచాకిరి చేయించుకుంటున్నారని ఆరోపించారు. గతంలో 2018 సంవత్సరంలో గ్రామపంచాయతీ కార్మికులు సమ్మె చేస్తే అప్పటి ప్రభుత్వం రూ.9500 జీతం పెంచిందని, అవి కూడా రెగ్యులర్ గా ఇవ్వడం లేదన్నారు. జీతాల విషయంలో ఎంపీడీవో, ఎంపీ ఓ, కార్యదర్శులను అడిగితే కార్మికులను బెదిరిస్తూ ఇష్టం ఉంటే పనులు చేయండి లేదంటే వెళ్లిపోండి అని హుకుం జారీ చేస్తున్నారని ఇది మంచి పద్ధతి కాదని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు. గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారానికి రాబోవు కాలంలో మరో మారు పోరాటం తప్పదని అన్నారు. అనంతరం జోగిపేట ఆర్డిఓ పాండు కు వినతీ పత్రం అందజేసారు. ఈ కార్యక్రమంలో సిఐటియు అందోల్ డివిజన్ కార్యదర్శి డి. విద్యాసాగర్, గ్రామపంచాయతీ కార్మికులు మల్లేశం, మహేష్, సాయి, పెంటయ్య, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అందుకోవాలి




- చదువుకునే సమయంలో చెడు ఆలోచనలకు తావియ్యకూడదు
- అపరిచిత వ్యక్తుల వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలి
- గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేస్తే ఎలాంటి వివరాలు తెలుపవద్దు
- హుస్నాబాద్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్

**హుస్నాబాద్, జనవరి 09 (ప్రజా జ్యోతి):**

విద్యార్థులు ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అందుకోవాలని హుస్నాబాద్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ అన్నారు. గౌరవెల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థిని విద్యార్థులకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, సైబర్ నేరాల గురించి, గుడ్ టచ్ బాడ్ టచ్, ఈవిటీజింగ్ నూతన చట్టాల గురించి హుస్నాబాద్ షీ టీమ్ బృందం తోకలిసి అవగాహన కల్పించారు. కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం ప్రత్యేక షెడ్యూల్లో భాగంగా గురువారం విద్యార్థులకు మహిళల రక్షణకు ఉన్న చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అందులో భాగంగా షీటీమ్ దాని యొక్క ప్రాముఖ్యత నిర్వహించే విధులు, సైబర్ నేరాలు, ఫోక్సో చట్టాలు, బాల్య వివాహాలు దాని యొక్క పరిణామాల గురించి వివరించారు. ఈవ్ టీజింగ్, గుడ్ టచ్, బాడ్ టచ్ తదితర అంశాలు, సోషల్ మీడియా దాని యొక్క పరిణామాలు, సైబర్ సెక్యూరిటీ, మైనర్ డ్రైవింగ్, డయల్ 100 ప్రాముఖ్యత, సమాజంలో జరుగుతున్న నేరాలు వాటి నుండి ఎలా రక్షణ పొందాలి అనే అంశాలు, సెల్ఫ్ కాన్ఫిడెన్స్, సెల్ఫ్ డిఫెన్స్, మహిళల పిల్లల రక్షణకు ఉన్న చట్టాలు, సోషల్ మీడియా వల్ల జరుగు నష్టాలు లాభాల గురించి అవగాహన కల్పించారు. గతంలో జరిగిన నేరాల గురించి నేరాల బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి, భరోసా సెంటర్ లో ఫోక్సో కేసులలో 18 సంవత్సరాలు లోపు ఉన్న బాలికలకు అందిస్తున్న సేవల గురించి, మహిళలు గృహహింసకు వరకట్నం గురించి, శారీరకంగా మానసికంగా హింసించే తదితర అంశాల గురించి స్నేహిత మహిళా సెంటర్లో నిర్వహించే కౌన్సిలింగ్ గురించి వివరించారు. విద్యార్థులు యొక్క గోల్, అపరిచిత వ్యక్తులతో ఎలా ప్రవర్తించాలని అంశాలు, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్, చట్టాల గురించి విద్యార్థినిలకు వివరించారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా సిఐ శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థి దశ చాలా కీలకమని ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా ప్రవర్తించి క్రమశిక్షణతో ముందుకు వెళ్లాలన్నారు. జులై 1 నుండి అమలవుతున్న నూతన చట్టాల గురించి అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఎవరైనా వేధించిన రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేలనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే డయల్ 100, కాల్ చేసి సమాచారం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ జ్యోతి, ఉపాధ్యాయులు, హుస్నాబాద్ షీటీమ్ బృందం సదయ్య , హెడ్ కానిస్టేబుల్, మహిళా కానిస్టేబుల్ ప్రశాంతి, కానిస్టేబుల్ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



## రాయపోల్ మండల నూతన బిజెపి అధ్యక్షునిగా మంకిడి స్వామి ఎన్నిక

**రాయపోల్ జనవరి 8 ప్రజా జ్యోతి**



రాయపోల్ మండల బిజెపి నూతన అధ్యక్షులుగా మంకిడి స్వామిని ఎన్ను కోవడం జరిగిందన్నారు రాయపోల్ బిజెపి పార్టీ మండల అధ్యక్షులు గా మంకిడి స్వామి, నియామక మయ్యారు. ఈ సందర్భ ంగా మంకిడి స్వామి మాట్లాడుతూ రాయపోల్ మండల అధ్యక్షునిగా ఎన్నుకు న్నందుకు మెదక్ పార్ల మెంట్ సభ్యులు మాధవనేని రఘు నందన్ రావు, సిద్దిపేట జిల్లా అధ్యక్షులు గంగాడి మోహన్ రెడ్డి, జిల్లా ఎన్నికల అధికారి రాష్ట్ర అధికార ప్రతినిధి అమర్నాథ్ సారంగుల, అలాగే సహకరించిన రాయపోల్, మండల నాయకులకు కార్యకర్తలకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు. నా పై నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించినందుకు మా కర్తవ్యాలను బాధ్య తాయుతంగా నిర్వర్తిస్తామన్నారు. రాయపోల్ మండలంలో ప్రతి గ్రామంలో బూత్ కమిటీలను మండల నాయకులు మమేకం చేసుకుంటూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని అలాగే పార్టీ కార్యక్రమాలను పార్టీ ఆదేశించిన బాధ్యతలను శిరసావహిస్థామని తెలియజేస్తున్నామన్నారు.

## మనోవేదనకు గుర్రై.. రైతు ఆత్మహత్య

**నర్సాపూర్ (ప్రజాజ్యోతి)**



మనోవేదనకు గుర్రై ఓ రైతు ఆత్మహత్య చేసుకున్న ఘటన మండల పరిధిలోని తుజాల్పూరు గ్రామంలో చోటు చేసుకుంది. గురువారం ఎస్సై లింగం తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన కొట్టుముక్కల యాదగిరి (52)గ్రామ శివారులో ఉన్న రెండు ఎకరాల వ్యవసాయ భూమిలో కొన్ని నెలల క్రితం అప్పు చేసి కొంత భాగంలో పౌల్ట్రీ ఫార్మ్ నిర్మించాడు.తను సాగు చేసే వ్యవసాయ భూమి తన తండ్రి కిష్టయ్య పేరు మీద ఉండడంతో యాదయ్య పేరు మీద పట్టా చేయలేదని మనోవేదనకు గుర్రై,చేసిన అప్పులు తీర్చేదారి తోచకపోవడంతో మనస్థాపం చెంది తన పౌల్ట్రీ ఫామ్ లో ఆత్మహత్యకు పాల్పడ్డాడు.మృతుడి భార్య లక్ష్మి ఫిర్యాదు మేరకు ఎస్సై లింగం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామన్నారు.

## మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ జన్మదిన శుభాకాంక్షలు

- బాపు మలిశెట్టి యాదవ్

**నారాయణఖేడ్:**



మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ 60వ జన్మదిన సందర్భం గా గురువారం హైదరాబాదు లో శాసన సభ్యుల అతిథి గృహంలో తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం దార్ల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బాపు మల్ శెట్టి పాల్గొని గొంగడితో బోకెతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆయురారోగ్యాలతో పాటు నిత్యం ప్రజా సేవలు ఉండాలని మనసారా కోరుకుంటున్నాను అని తెలిపారు. వారితోపాటు తెలంగాణ రాష్ట్ర పంచాయతీ సర్పంచుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు భూమయ్య యాదవ్. అమర్ సింగ్. జిల్లా ఉపాధ్యక్షులు గోవింద్ యాదవ్. కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అంజా గౌడ్ .ముదిరాజ్ సంఘం నాయకులు నర్స మాణిక్యం ముదిరాజ్ ,.తదితరులు పాల్గొన్నారు.

# ముగ్గుల పోటీల్లో విజేతలకు బహుమతులు

కుత్బుల్లాపూర్ జనవరి 9(ప్రజా జ్యోతి )

నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో నిజాంపేట్ 191 ఎన్టీఆర్ నగర్ కాలనీ లో ఎస్‌బీఐ లైఫ్ - 191 ఎన్టీఆర్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి సంయుక్త ఆధ్వర్యంలో భోగి, సంక్రాంతి,మరియు కనుమ పండుగల సందర్భంగా 191 ఎన్టీఆర్ నగర్ శివాలయం గ్రౌండ్ ఎదురుగా నిర్వహించిన ముగ్గుల పోటీల కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, బాచుపల్లి సీఐ ఉపేందర్ రావు, స్థానిక డివిజన్ కార్పొరేటర్ ప్రణయ ధనరాజ్ యాదవ్, సీనియర్ నాయకులు ఆవుల జగన్ యాదవ్, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా డిసిసిబి డైరెక్టర్ మరియు ఆమనగల్లు కద్తాల్ పి.ఏ.సి.ఎస్. చైర్మన్ గంప వెంకటేష్ గుప్త పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా చక్కటి ముగ్గులు వేసిన మహిళలను అభినందిస్తూ పోటీల్లో గెలుపొందిన ప్రథమ, ద్వితీయ,మరియు తృతీయ విజేతలకు బహుమతులను అందచేసి అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎస్‌బీఐ నూతన సంవత్సర క్యాలెండర్ మరియు డైరీను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కుమార్ రెడ్డి, స్పాన్సర్స్ కాళ్ళకూరి కాశీ విశ్వనాథ్ (డివిజనల్ మేనేజర్ ఎస్‌బీఐ కేపీహెచ్ బీ బ్రాంచ్), కదిరే మధు(సీనియర్ టెరిటరీ మేనేజర్), దుగ్గి ప్రదీప్ (ఎస్‌బీఐ లైఫ్ ఫైనాన్షియల్ అడ్వైజర్) 191 ఎన్టీఆర్ నగర్ ప్రెసిడెంట్ కృష్ణ, వైస్ ప్రెసిడెంట్ శోభా రాణి, కాలనీ వాసులు రాజేష్, ఉపేందర్, మల్లేష్, నర్సింహా నాయక్, శేఖర్ మోహన్, శేఖర్, జితేందర్, దత్తు, మహేందర్, జితేందర్, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రజలకు అన్ని మౌలిక వసతులు కల్పనకు కృషి చేస్తున్నాం: పిఏసీ చైర్మన్, ఎమ్మెల్యే గాంధీ

శేరిలింగంపల్లి, జనవరి 09 (ప్రజాజ్యోతి):

శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని కొండాపూర్ డివిజన్ పరిధిలో ప్రతి బస్తీ, కాలనీలలో అవసరమైన డ్రైనేజీ, త్రాగునీరు, రోడ్ల పనుల అభివృద్ధికి అన్ని విధాలు కృషి చేస్తున్నామని కార్పొరేటర్ హమీద్ పటేల్ అన్నారు. కొండాపూర్ డివిజన్ పరిధిలోని గోల్డెన్ తులిప్ ఎస్టేట్స్ లో 28 లక్షలు అంచనా వ్యయంతో, సాయి నగర్ దర్గా లో 20 లక్షలు అంచనా వ్యయంతో నూతనంగా చేపట్టిన నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనులకు ఈ గురువారం పిఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరేకపూడి గాంధీ,కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్,స్థానిక నాయకులు ప్రజలతో కలసి శంకుస్థాపన చేశారు. ఈ శంకుస్థాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే గాంధీ,కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్,గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి,సీనియర్ నాయకులు నీరుడి గణేష్ ముదిరాజ్,రాములు గౌడ్, షేక్ చాంద్ పాషా,ఎర్రగుండ్ల శ్రీనివాస్ యాదవ్,విద్యా సాగర్ రెడ్డి,ఎస్వియన్ రాజు,రవి శంకర్ నాయక్, కాలే బసవరాజు,తిరుపతి యాదవ్,బుడుగు తిరుపతి రెడ్డి, మంగళరావు తిరుపతి,దీపక్ కచ్చావా, విజయ్ శర్మ, జనార్ధన్, శివ రాజు,దాసరి కృష్ణ, రేవతి,రమాకాంత్, గిరి, తదితరులు పాల్గొన్నారు.



## ముగ్గుల పోటీలు నిర్వహించిన కొమిరిశెట్టి సాయిబాబా రామస్వామి యాదవ్

శేరిలింగంపల్లి,జనవరి 09 (ప్రజాజ్యోతి):

మన సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకలే పండుగలు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కొమిరిశెట్టి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి జంట సర్కిళ్ళ పరిధిలో గల 35 కాలనీలలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరుగుతుంది. ప్రతి కాలనీలో పోటీలలో గెలుపొందిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ మరియు 5 ప్రోత్సాహక బహుమతులు అందజేయడం జరుగుతుంది. దీనిలో భాగంగా ఈరోజు చందానగర్ పరిధిలో గల బిక్షపతి ఎంక్లేవ్ నందు మరియు మియాపూర్ పరిధిలో గల ఎఫ్ సి ఐ కాలనీ నందు మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. విజేతలకు బహుమతి ప్రదానం చేసిన అనంతరం కొమిరిశెట్టి ఫౌండేషన్ అధ్యక్షులు కొమిరిశెట్టి సాయిబాబా,ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవులు మాట్లాడుతూ...పరిశుభ్రత, ఆరోగ్యం, అలంకరణల మేళవింపే ముగ్గులు అని అన్నారు. ఈ పోటీల వలన మహిళలలో ఉన్న సృజనాత్మక శక్తి వెలికి రావడానికి అవకాశం ఉంటుంది. పట్టణీకరణ నేపథ్యంలో అపార్టుమెంట్ల సంస్కృతి పెరిగిన తరువాత భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు నానాటికి కనుమరుగవుతున్నాయి. నేటి యువతరం మన ప్రాచీన సంస్కృతి, సంప్రదాయాలు కొనసాగించేందుకై ఈ పోటీలు నిర్వహిస్తున్నామని అని అన్నారు. ఈ ముగ్గుల వలన పరిసరాలు పరిశుభ్రతగా ఉంటాయి. గోమయంతో కళ్ళాపి జల్లి బియ్యపు పిండితో ముగ్గులు వేయడం వలన బియ్యపు పిండి తినడానికి చీమలు చేరతాయి. ఆ విధంగా చీమలు క్రిమి కీటకాదులు ఇంటి లోనికి రాకుండా అడ్డుకుంటాయి. ఈ ముగ్గులు వేసే ప్రక్రియలో మహిళలు అనేక శరీర భంగిమలలో పనిచేయవలసి ఉటుంది. ఈ వ్యాయామ ప్రక్రియ వలన మహిళలలో అనేక గర్భకోశ వ్యాధులు రాకుండా ఉండేందుకు అవకాశం ఉందని వైద్యులు తెలిపారు. కావున ప్రతి మహిళ కూడా ప్రత్యేకించి ఈ ధనుర్మాసం మొత్తం నెలరోజులు అత్యంత ఉత్సాహంగా వేకువ ఝామున లేచి ముగ్గులు వేయడం ప్రారంభిస్తారు అని అన్నారు. ఈ పోటీలలో 25, 30 మంది మహిళలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీమతి మేర్సీ, శోభ,చంద్రకళ అలాగే ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు శ్రీమతి తాటిచర్ల వరలక్ష్మి,అనూష తదితరులు పాల్గొన్నారు.




## మెగా యువజన రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేద్దాం.

– రాష్ట్ర ఉత్తమ రక్తదాత అవార్డు గ్రహీత ఓం ప్రకాష్

నారాయణఖేడ్:



స్వామి వివేకానంద ఒక్క 163వ జయంతిని పురస్కరించుకొని ఈనెల 12వ తేదీన నారాయణఖేడ్ పట్టణంలోని పల్లవి మోడల్ స్కూల్లో రక్తదాన శిబిరం నిర్వహించడం జరుగుతుందని రాష్ట్ర ఉత్తమ రక్తదాత అవార్డు గ్రహీత ఓం ప్రకాష్ కోరారు, ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఇనుప కండరాలు, ఉక్కు నరాలు గల వివేకానందుని భావజాలాన్ని సంకల్పంగా గల యువకులంతా జనవరి 12న స్వామి వివేకానందుని స్మరించుకుంటూ ఆ రక్తదాన శిబిరాన్ని ఘనంగా నిర్వహించుకొని విజయవంతం చేద్దామని కోరారు. రక్తదానాన్ని చేద్దాం ప్రాణాలని కాపాడుదామని తెలిపారు.

## అనుమతులు ఉంటే అడ్డగించం

-అక్రమమైతే చట్టపరమైన చర్యలు తప్పవు

-కరన్ కోట్ ఎస్సై విఠల్ రెడ్డి

తాండూర్ జనవరి 9 ప్రజా జ్యోతి:



ప్రభుత్వ అనుమతులు పొంది అభివృద్ధి పనుల కోసం ఇసుకను తరలించాలని కరన్ కోట్ ఎస్సై విఠల్ రెడ్డి సూచించారు. తాండూరు మండలం వీర్శెట్టి పల్లి, గోనూరు మధ్యన గల కాగ్న నదిలో నుండి అక్రమంగా ఇసుక తరలిస్తు న్నారన్న సమాచారం మేరకు పోలీసులతో ఆ ప్రదేశాన్ని పరిశీలించి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలించకుండా నిఘా పెట్టేందుకు కరన్ కోట్ ఎస్సై విఠల్ రెడ్డి చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా అనుమతులు పొంది అభివృద్ధి పనులకు ఇసుక తరలించాలని సూచించారు. ఎవరైనా అక్రమంగా ఇసుక తరలించేందుకు ప్రయత్నిస్తే ఎంతటి వారైనా ఊరుకునేది లేదని హెచ్చరించారు.

## చనిపోయిన రైతులకు సహకార సంఘాల ద్వారా అంత్యక్రియల చార్జీలు 20వేలు ఇవ్వాలి

– హుస్నాబాద్ మండల ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు పొన్నబోయిన శ్రీనివాస్

హుస్నాబాద్, జనవరి 09 (ప్రజా జ్యోతి)



తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రం లో ప్రభుత్వ ఉద్యోగి మరణించినపుడు అంత్యక్రియలకు చార్జీలు ఇచ్చినట్టుగా రైతు మరణిస్తే రైతుకు కూడా అంత్యక్రియల చార్జీలు ఇవ్వాలని హుస్నాబాద్ మండల ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు పొన్నబోయిన శ్రీనివాస్ కోరారు. అలాగే రాష్ట్రం లో ఉన్నటు వంటి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల్లో పట్టా పాస్ బుక్ కలిగి ఉన్న ప్రతి రైతుకు సభ్యత్వం ఇవ్వాలని, ఇన్సూరెన్స్ కల్పించాలని, ఏ కారణం చేతనైన రైతు మరణిస్తే ఆ సొసైటీ ద్వారా ఆ రైతు అంత్యక్రియలకు రైతు భీమా తో లేకుండా అంత్యక్రియల చార్జీలు 20 వేలు చెల్లించాలన్నారు.

# సేవాగుణం చాటిన బిఆర్ఎస్ నేత విగ్నేష్ గౌడ్

**- కస్తూర్బ గాంధీ బాలికల పాఠశాలలో ఆర్డిఓ ఎంఆర్ఓ తో కలిసి దుప్పట్ల పంపిణి**

**- పదిలో 10/10 జిపిఏ సాధిస్తే విద్యార్థులకు 10 వేలు నగదు**

**- బిఆర్ఎస్ నాయకుడు విగ్నేష్ గౌడ్**



**చేవెళ్ల జనవరి 09(ప్రజా జ్యోతి):**

బిఆర్ఎస్ నాయకుడు కే విగ్నేష్ గౌడ్ విద్యార్థుల పట్ల తన సేవా గుణాన్ని చాటుకున్నారు. గురువారం చేవెళ్ల మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో ఆర్డీవో చంద్రకళ ఎమ్మార్వో కృష్ణయ్య చేతుల మీదుగా పాఠశాలలో ఉన్న 230 మంది విద్యార్థినిలకు విగ్నేష్ గౌడ్ దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విగ్నేష్ గౌడ్ మాట్లాడుతూ... విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని బంగారు భవిష్యత్తు కోసం బాగా చదవాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లో అబద్దాలు ఆడ వద్దని గొప్ప లక్ష్యాలతో ముందుకు సాగాలన్నారు. పదవ తరగతి పరీక్షలు 100% ఫలితాలు సాధించాలని అలా సాధించిన విద్యార్థినిలకు 10 వేలు నగదును అందజేస్తానని హామీ ఇచ్చారు. ఆర్డిఓ మాట్లాడుతూ... విద్యార్థులు పదవ తరగతి పరీక్షలో ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. ఉత్తమ ఫలితాల కోసం ఉపాధ్యాయుని కృషి చేయాలని సూచించారు. 10/10 సాధించిన విద్యార్థులకు తన వంతుగా వెయ్యి రూపాయలు ఎమ్మార్వో కూడా వెయ్యి రూపాయలు ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ శ్వేతా రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఇసాక్ అడ్వెంట్ హై స్కూల్ జూబ్లీ సెలబ్రేషన్స్ లో పాల్గొన్న ఎమ్మెల్యే గాంధీ




**శేరిలింగంపల్లి,జనవరి 09 (ప్రజాజ్యోతి):**

చందానగర్ డివిజన్ పరిధిలోని పి జె ఆర్ స్టేడియంలో సెయింట్ ఇసాక్ అడ్వెంట్ హై స్కూల్ వారి రూబీ జూబ్లీ సెలబ్రేషన్స్ లో భాగంగా నిర్వహించిన స్పోర్ట్స్ డే కార్యక్రమంలో చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య,మాజీ ఎంపీ మహమ్మద్ అజారుద్దీన్ ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా పిఎసి చైర్మన్ శ్రీ ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ సెయింట్ ఇసాక్ అడ్వెంట్ హై స్కూల్ వారి ఆధ్వర్యంలో రూబీ జూబ్లీ సెలబ్రేషన్స్ లో భాగంగా నిర్వహించిన స్పోర్ట్స్ డే కార్యక్రమం నిర్వహించడం చాలా అభినందించదగ్గ విషయం అని, టగ్ ఆఫ్ వార్,త్రో బాల్,ఖో,ఖో, క్రికెట్,రన్నింగ్ వంటి ఆటలు నిర్వహించడం జరుగుతుంది ,పిల్లలలో దాగిన సృజనాత్మకత ను బయటకి వెలుగు దీయడానికి ఎంతగానో తొడపడుతుంది అని,పిల్లలకు చదువు తో పాటు క్రీడలు ఎంతగానో ముఖ్యం అని,క్రీడల తో శారీరక శ్రమ తో పాటు మానసిక ఉల్లాసం కలుగును అని, పిల్లలు చదువుల తో పాటు క్రీడలకు సమ ప్రాధాన్యం ఇవ్వాలని అప్పుడే మంచి భావి పౌరులుగా దేశానికి సేవలు అందిస్తారు అని,తల్లిదండ్రులకు,దేశానికి మంచి సేవలు అందించాలని,విద్య అభివృద్ధి ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుంది అని పిఏసి చైర్మన్ గాంధీ పేర్కొన్నారు.అదేవిధంగా నా దృష్టికి వచ్చిన మీ ప్రతి సమస్య పరిష్కారానికి నా వంతు శాయశక్తులా కృషి చేస్తానని,మీ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పారిష్కారం అయ్యేలే తన వంతు కృషి చేస్తానని, నా సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయి అని పిఎసి చైర్మన్ గాంధీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రఘునాథ్ రెడ్డి, గణేష్ ముదిరాజ్, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, ప్రసాద్, అక్బర్ ఖాన్, నరేందర్ బల్లా మరియు సెయింట్ ఇసాక్ అడ్వెంట్ హై స్కూల్ ఇసాక్ లజర్స్, ప్రిన్సిపాల్ కమర్ జాన్ ఇసాక్ ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో కామధేను విస్తరణ వచ్చే ఏడాదిలో ఉత్పత్తి సామర్థ్యాన్ని 20 శాతం పెంచడమే లక్ష్యం

**ఘట్కేసర్, జనవరి 09 (ప్రజా జ్యోతి) :**

బ్రాండెడ్ టిఎంటి కడ్డీల తయారీ, విక్రయ సంస్థ అయిన కామధేను లిమిటెడ్, తెలంగాణలో తమ ప్రీమియం బ్రాండెడ్ టిఎంటి బార్ కామధేను ఎన్ఎక్స్టి కు అధిక డిమాండ్ ఉందని, ఈ డిమాండ్‌ను తీర్చడానికి తన వ్యాపార వ్యూహాన్ని సమలేఖనం చేస్తూ కామధేను తన ప్రీమియం బ్రాండ్ 'కామధేను ఎన్ఎక్స్ టి'-తదుపరి తరం హై-ఎండ్ ఇంటర్‌లాక్ స్టీల్ టిఎంటి బార్ ఉత్పత్తి సామర్థ్యాన్ని వచ్చే సంవత్సరంలో 20 శాతం విస్తరిస్తుందని భావిస్తుందని కామధేను లిమిటెడ్ డైరెక్టర్ సునీల్ అగర్వాల్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అదేవిదంగా కంపెనీ తన ఛానల్ పార్టనర్ నెట్‌వర్క్‌ను పెంచాలని కూడా ప్రణాళిక వేసినట్టు తెలిపారు. అయన మాట్లాడుతూ తమ ప్రీమియం టిఎంటి బార్ కామధేను ఎన్ఎక్స్టి కి తెలంగాణలో పెరుగుతున్న డిమాండ్ చూసి మేము సంతోషిస్తు న్నామన్నారు.ఈ పెరుగుదల తమ ఉత్పత్తుల నాణ్యత, విశ్వసనీయతపై మార్కెట్ విశ్వాసాన్ని ప్రతిబింబిస్తుందన్నారు. ఉత్పత్తి సామర్థ్యం, ఛానల్ భాగస్వామి నెట్‌వర్క్ విస్తరణ కస్టమర్ల పెరుగుతున్న అవసరాలను తీర్చడం పట్ల మా నిబద్ధతను కొనసాగిస్తామని తెలిపారు. కంపెనీ ఆవిష్కరణ, కస్టమర్ సంతృప్తికి అంకితభావంతో ఉందన్నారు. కామధేనులో ఉత్పత్తి అభివృద్ధిలో అధునాతన పరిశోధన, ఆవిష్కరణల ఫలితం కామధేను ఎన్ఎక్స్టి, ఇది ప్రపంచ స్థాయి ప్రమాణాన్ని ప్రదర్శిస్తుందన్నారు. ఆకట్టుకునే 2.5 రెట్లు బలమైన కాంక్రీట్-స్టీల్ ఇంటర్‌లాక్‌తో, కామధేను ఎన్ఎక్స్టి ఆధునిక ఇంజనీరింగ్ రీన్‌ఫోర్స్‌మెంట్ నిర్మాణాలు, వినూత్న నిర్మాణ డిజైన్‌ల డిమాండ్‌లను తీర్చడానికి సంపూర్ణంగా రూపొందించబడిన లక్షణాలను కలిగి ఉందన్నారు. మార్కెట్‌లో సాంకేతికంగా అభివృద్ధి చెందిన ఉత్పత్తులలో సరసమైన ధరకు ఒక బెంచ్‌మార్క్‌ను సెట్ చేయడం లక్ష్యంగా చేసుకుని, అభివృద్ధి చెందుతున్న పరిశ్రమ అవసరాలను తీర్చే అసాధారణ ఉత్పత్తులను రూపొందించడానికి కామధేను అంకితం చేయబడిందని పేర్కొన్నారు.

## ప్రమాణ స్వీకరణ మహోత్సవంలో పాల్గొన్న కొలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ జనవరి 9(ప్రజా జ్యోతి )**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 126 డివిజన్ జగద్గిరిగుట్ట శ్రీ లక్ష్మి వెంకటేశ్వరా స్వామి ఆలయ కమిటీ ప్రమాణ స్వీకరణ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి . అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి మరియు డైరెక్టర్ గా శ్రీనివాస్ చారీ, రవీందర్, రాజు, వేణు గౌడ్ నియమితులైన సందర్భంగా శాల్వాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు గణేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు లక్ష్మ రెడ్డి, క్రిష్ణ గౌడ్, రషీద్, మరియు యువజన కాంగ్రెస్ నాయకులు, మహిళ కాంగ్రెస్ నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేటర్ నవజీవన్ గారికి సన్మానం



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి**

హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి నేడు డివిజన్ భారతీయ జనతా పార్టీ నూతన అధ్యక్షులు గంగాని శ్రీను వారి కార్యాలయం లో కలసి శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమం లో డివిజన్ ఎస్సీ మోర్చా అధ్యక్షులు గంగాని రాము నాయకులు ఎర్ర శ్రీకాంత్ , కృష్ణం రాజు , రత్తు నాయక్ , బాలు నాయక్ ,అరుణ్ డివిజన్ బీజేవైఎం అధ్యక్షులు ఎర్ర ప్రేమ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## టి పి సి సి సేవాదళ్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శిగా అల్వాల దివ్యా

**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి**



కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ విభాగంలో రంగారెడ్డి జిల్లా కార్యదర్శి గా అల్వాల దివ్యా ను నియమిస్తూ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు జితేందర్ నియామక ఉత్తర్వులు జారీ చేశారు.

ఈ సంధర్బంగా దివ్యా మాట్లాడు తూ గత ఐదు సంవత్సరాలుగా పార్టిలో అనేక కార్య క్రమాలు చేసానని అన్నారు. నేను ఇప్పటి వరకు ఎటువంటి పదవులు ఆశించకుండా పార్టీ కోసం పని చేశానని చెప్పారు. ముందు ముందు కూడా ఇలాగే పార్టీ కార్యక్రమాలను ముందుకు కొనసాగిస్తానని, పదవులు ఉన్నా లేకున్నా తను నిరంతరము కృషి చేశానని పార్టీ కోసం పని చేస్తానని అన్నారు. తనకు పదవీ బాధ్యతలు పొందేలా కృషి చేసి సహకరించిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదములు అని తెలిపారు. ఈ కార్యక్రమం లో కాంగ్రేస్ సేవాదళ్ సూర్యపేట్ జిల్లా మహిళా అధ్యక్షురాలు డా. కేతిరెడ్డి శకుంతల రెడ్డి, జిల్లా అధ్యక్షులు రమాకాంత్ రావు, ప్రసన్న మరయు పార్టీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక భోధన తరగతులను అకస్మీకముగా పరిశీలించిన.

**- ఎం.ఈ.వో. శ్రీనివాస్**




కల్హేర్. 8. జనవరి.ప్రజా జ్యోతి

సంగారెడ్డి జిల్లాలోని కల్హేర్ మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలను ఎం.ఈ వో. శ్రీనివాస్ గురువారం తనిఖీ చేశారు. ప్రభుత్వం అందిస్తున్న ప్రత్యేక బోధన తరగతులపై విద్యార్థుల మాట్లాడుతూ అందిస్తున్న చదువుపై అభ్యాస బోధనలపై ఉపాధ్యాయులు బోధిస్తున్న పాఠ్యాంశాలను అర్థం అయ్యే విధాలను గురించి అడిగి తెలుసుకున్నారు, చదువులో వెనుకబడి పోతున్న విద్యార్థులకు ప్రత్యేక చొరవ తో పాఠ్యాంశములను బోధించాలని ఉపాధ్యాయులకు సూచన అభిప్రాయం గా తెలిపారు . పాఠశాలలో నిర్వహిస్తున్న రికార్డులను పరిశీలించారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం పెట్టాలని సిబ్బందికి సూచించారు. క్రమ శిక్షణ సమయ పాలన పాటించాలని సూచించడం జరిగింది.

## హస్తినాపురం డివిజన్ బిజెపి అధ్యక్షునిగా ఎరుకల మల్లేష్ గౌడ్



ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి

హస్తినపురం డివిజన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షునిగా సీనియర్ నాయకులు ఎరుకల మల్లేష్ గౌడ్ ఎన్నికయ్యారు. రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు సామ రంగారెడ్డి బిజెపి కార్యాలయంలో నియామక పత్రం కి అందజేశారు. ఈ సందర్భంగా ఎరుకల మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ హస్తినాపురం డివిజన్ తనను ఎన్నుకున్న డివిజన్ బూత్ అధ్యక్షులు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాబోవు కాలంలో భారతీయ జనతా పార్టీని హస్తినాపురం డివిజన్ లో మరింత బలోపేతం చేసేందుకు నా వంతు కృషి చేస్తానని అన్నారు. ఎల్లప్పుడు డివిజన్ కార్యకర్తలకు అండగా నిలుస్తానని, అందరికీ అందుబాటులో ఉంటానని వారు ఈ సందర్భంగా తెలియ జేశారు. నా అధ్యక్ష పదవి సహకరించి నటువంటి రాష్ట్ర అధ్యక్షులు కేంద్ర మంత్రివర్యులు కిషన్ రెడ్డి మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ జిల్లా అధ్యక్షులు సామ రంగారెడ్డి అసెంబ్లీ కన్వీనర్ కొత్త రవీందర్ గౌడ్ వాళ్ళందరికీ ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## బిజెపి హఫీజ్ పేట్ డివిజన్ అధ్యక్షులుగా కైతాపురం జితేందర్

శేరిలింగంపల్లి, జనవరి 09 (ప్రజాజ్యోతి):

బీజేపీ రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు శ్రీ సామ రంగారెడ్డి చేతుల మీదుగా భారతీయ జనతా పార్టీ హఫీజ్ పేట్ డివిజన్ అధ్యక్షులుగా ఎన్నికైన పత్రాన్ని స్వీకరించిన కైతాపురం జితేందర్,హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ అధ్యక్షులుగా ఎన్నికైన కైతాపురం జితేందర్ మాట్లాడుతూ... హఫీజ్పేట్ డివిజన్ బిజెపి అధ్యక్షులుగా ఎన్నిక చేసినందుకు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు,కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కి, రంగారెడ్డి అర్బన్ జిల్లా బిజెపి అధ్యక్షులు సామ రంగారెడ్డి కి, శేర్లింగంపల్లి నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవి కుమార్ యాదవ్ కి,శేరిలింగంపల్లి అసెంబ్లీ సీనియర్ నాయకులకు మరియు బీజేపీ అధిష్ఠానం నాపై నమ్మకం ఉంచి హఫీజ్ పేట్ డివిజన్ బిజెపి అధ్యక్షులుగా ఎన్నిక చేసినందుకు వారికి హృదయపూర్వక ధన్యవాదాలు, డివిజన్ లో బీజేపీ పార్టీ బలోపేతం కోసం నిరంతరం కృషి చేస్తానని, డివిజన్ లోని సమస్యలపై పోరాటం చేస్తూ డివిజన్ ప్రజలకు అందు బాటులో ఉంటానాని, ఈ సందర్భంగా బిజెపి హఫీజ్ పేట్ డివిజన్ సీనియర్ నాయకులకు, కార్యకర్తలకు అందరికీ పేరు పేరునా ధన్య వాదాలు తెలియ జేస్తున్నానని అని అన్నారు.



## కిండర్ లా స్కూల్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

పరిగి, జనవరి 09 (ప్రజాజ్యోతి):

విద్యార్థులు సంస్కృతి, సంప్రదాయాలను పాటిస్తూ జీవనశైలిని అలవర్చుకోవాలని కిండర్ లా ప్రిన్సిపల్ బాబా అర్చన సూచించారు. వికారాబాద్ జిల్లా పూడూరు మండలం ఉమ్మేంతాల్ గ్రామంలోని కిండర్ లా స్కూల్ లో సంక్రాంతి పండుగ లో భాగంగా గురువారం విద్యార్థులు, బోధన, బోధనేతర సిబ్బందికి రంగోలి పోటీలు నిర్వహించారు. విద్యార్థులు సంప్రదాయ వస్త్రాలంకరణ లో వచ్చి ముగ్గులు వేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ బాబా అర్చన మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు దేశ, రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు, పండుగల ప్రాముఖ్యతను తెలియజేయాలనే ఉద్దేశంతో పాటు వారిలో ఉన్న కళా ప్రతిభను వెలికి తీసేందుకు ఈ పోటీలు నిర్వహించామన్నారు. అనంతరం విజేతలకు ప్రిన్సిపల్ బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, నాగరత్నమ్మ, జయశ్రీ, అనిత, రేఖ, కలావతి, ప్రత్యూష పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



## కేటీఆర్ పై అక్రమ కేసు బనాయించడం అప్రజాస్వామికం

**- బీఆర్ఎస్ పార్టీ సిద్దిపేట పట్టణ అధ్యక్షులు కొండం సంపత్ రెడ్డి**

సిద్దిపేట ప్రజాజ్యోతి :

బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై అక్రమ కేసులు బనాయించడం పూర్తిగా అప్రజాస్వామికమని బి ఆర్ ఎస్ పార్టీ సిద్దిపేట పట్టణ అధ్యక్షులు కొండం సంపత్ రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బి ఆర్ ఎస్ నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు. కేటీఆర్ పై నమోదు చేసిన కేసులో ఏమీ లేదని మాజీ జాయింట్ డైరెక్టర్ లక్ష్మీనారాయణ ప్రెస్ నోట్ రిలీజ్ చేశారని గుర్తు చేశారు. కేటీఆర్ వెంట తన లాయర్ విచారణకు హాజరైతే వారికి వచ్చే నష్టం ఏంటో చెప్పాలన్నారు. గతంలో తమ పార్టీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి లాయర్ను తీసుకెళ్లకుండా విచారణకు వెళ్తే ఒప్పుకోనివి కూడా ఒప్పుకున్నట్లు అభియోగాలు మోపారన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికైనా ఇలాంటి పనికిమాలిన చర్యలు మానుకోవాలని.,రాజ్యాంగబద్ధంగా పరిపాలన కొనసాగించాలని హితువు పలికారు. ఈ మీడియా సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు సతీష్, ప్రభాకర్ రెడ్డి మోహిజ్, భానుచందర్ గౌడ్, సయ్యద్, కుమార్ పాల్గొన్నారు.



## కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

అందోలు, జనవరి09 ( ప్రజాజ్యోతి):

అందోల్-జోగిపేట మున్సిపల్ పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయంలో గురువారం కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ద్వారా పేద మధ్యతరగతి కుటుంబాల్లో జరిగే ఆడపిల్లల పెళ్లి సందర్భంగా ఆర్థిక బరోసా కల్పించడం కోసం ఈ పథకం ఉపయోగపడుతుందని తన, మన పార్టీ బేదాలు లేకుండా పేదలందరూ ఈ పథకాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జోగిపేట మార్కెట్ కమిటీ చైర్మన్ మక్త జగన్మోహన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ గూడెం మల్లయ్య, తహసిల్దార్ విష్ణు సాగర్, డిప్యూటీ తహసిల్దార్ మధుకర్ రెడ్డి, మండలం పార్టీ అధ్యక్షులు బి. శివరాజ్, మున్సిపల్ కౌన్సిలర్లు డాకూరి శివశంకర్, కోరబోయిన నాగరాజు, చందర్ నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పట్లోళ్ల ప్రవీణ్ కుమార్, మధుసూదన్ రెడ్డి, మాసంపల్లి సర్పంచ్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.



# బషీరాబాద్ మండల బిజెపి పార్టీ అధ్యక్షుడుగా జగన్ ముదిరాజ్ ఎన్నిక





**బషీరాబాద్ జనవరి 9 ప్రజాజ్యోతి**

తెలంగాణ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ ఆదేశాల మేరకు వికారాబాద్ జిల్లాలో పలు మండలాల నూతన బిజెపి మండల అధ్యక్షులను గ్రామాలలోని కమిటీల నుంచి అభిప్రాయ సేకరణ చేపట్టి మెజారిటీ సభ్యుల అభిప్రాయం మేరకు మండల అధ్యక్షులను నియమించడం జరిగింది. బషీరాబాద్ మండల బిజెపి అధ్యక్షుడిని ఎన్నికల రిటర్నింగ్ అధికారి పేరాల చంద్రశేఖర్ జి, రాష్ట్ర కార్యవర్గం సభ్యులు యు రమేష్ కుమార్ ఆధ్వర్యంలోజగన్ ముదిరాజు ను ఏకగ్రీవంగా ఎన్ను కోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జగన్ ముదిరాజును యు రమేష్ కుమార్ ఘనంగా శాలువ పూలమాల తో సన్మానించడం జరిగింది. ఈ సందర్భం లో జగన్ ముదిరాజ్ మాట్లాడుతూ బషీరాబాద్ మండల బిజెపి అధ్యక్షుడి గా ఏకగ్రీవంగా ఎన్నుకున్న ందుకు రాష్ట్ర కార్యవర్గానికి, జిల్లా కార్య వర్గానికి, మండల కార్యవర్గానికి, బిజెపి కార్యకర్తలకు పేరుపేరునా ధన్యవాదాలు అన్నారు. మండలంలో బిజెపి కార్యకర్తలకు ఎటువంటి సమస్య వచ్చినా నా శాయశక్తులుగా ప్రతి కార్యకర్తకు వెన్నంటూ ఉంటానని పేర్కొన్నారు. నా పై నమ్మకంతో అధిష్టానం పదవి కట్ట బెట్టినందుకు పార్టీ ప్రతిష్టతకు పనిచేస్తానని అన్నారు.

# ఎన్ సీసీ విద్యార్థులకు అండగా నిలిచిన అత్తుఇమామ్

**సిద్దిపేట ప్రజాజ్యోతి :**

సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన ఎన్ సీసీ విద్యార్థులకు అండగా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తుఇమామ్ అండగా నిలిచారు. సిద్దిపేట లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన ముగ్గుల పోటీలో భాగంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన ఎన్ సీసీ విద్యార్థులు కూడా పాల్గొని చక్కని ముగ్గులు వేశారు. ఈ సందర్భంగా ఎన్ సీసీ విద్యార్థులకు ఎలాంటి నిధులు ప్రభుత్వం కేటాయిస్తలేదని కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట నియోజకవర్గ ఇన్చార్జ్ పూజల హరికృష్ణ పట్టణ అధ్యక్షుడు అత్తుఇమామ్ దృష్టికి తీసుకువచ్చారు. జనవరి 26న పరేడ్ లో భాగంగా అవసరమైన పరికరాలు కావాల్సిన సామాగ్రి లేనందున పాల్గొన్న లేక పోతున్నామని కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నందున నిధులు ఇవ్వాలని కోరడంతో వెంటనే పట్టణ అధ్యక్షుడు అత్తుఇమామ్ స్పందించి పదివేల రూపాయలు అందిస్తానని హామీని ఇచ్చారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు అత్తుఇమామ్ మాట్లాడుతూ పేద విద్యార్థులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అండగా ఉంటారని అన్నారు. విద్యార్థులకు ఏవైనా సమస్యలు ఉంటే కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పూజల హరికృష్ణ పట్టణ అధ్యక్షుడు అత్తుఇమామ్ దృష్టికి తీసుకువస్తే సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు. విద్యార్థులు



సమస్యలను పక్కనపెట్టి బాగా చదువుకొని రాణించాలని అన్నారు. త్వరలోనే నియోజకవర్గ ఇన్చార్జి పూజల హరికృష్ణ కూడా మీకు ఆర్థికంగా సహకరిస్తారని అన్నారు. ఎన్ సి సి విద్యార్థులు మాట్లాడుతూ గత ప్రభుత్వం తమను పట్టించుకోలేదని కాంగ్రెస్ ప్రభుత్వం తోనే తమ సమస్య పరిష్కారమైందని అన్నారు. గత ప్రభుత్వంలో హామీలు ఇచ్చారు తప్ప ఎలాంటి సహాయ సహకారాలు అందించలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# రైతులను మోసం చేసిన చరిత్ర బిఆర్ఎస్ పార్టీది

**– కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి ఒక్కరికి పథకాలు అవుతున్నాయి**

**రాయపోల్ జనవరి 9 ప్రజాజ్యోతి**

దుబ్బాక యువజన నియోజకవర్గ నాయకులు అనిల్ గౌడ్ గౌడ్, మాట్లాడుతూ నిన్న బి ఆర్ ఎస్ పార్టీ ధర్నా చేసే ముందు ఆత్మ పరిశీలన చేసుకుంటే బాగుండేదని అన్నారు. రైతులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు భరోసా కింద ఎకరానికి 12,000 రూపాయలు ఇవ్వడం చాలా సంతోషకరమైన విషయం అని తెలిపారు. అలాగే భూమిలేని ఉపాధి హామీ కూలీలకు సంవత్సరానికి 12,000 రూపాయలు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ద్వారా ఇవ్వడం హర్షించేదగ్గ విషయమని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ చేసిన ఆర్థిక విధ్వంసం ద్వారానే ఈరోజు రైతులకు 15000 కాకుండా 12000 రూపాయలు ఇస్తున్నామని రాబోయే రోజుల్లో సంపదను సృష్టించి పేదలకు పంచడానికి ఈ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారని తెలియజేశారు. దుబ్బాక నియోజకవర్గంలోని రైతుల భాగస్వామ్యంతో మల్లన్న సాగర్ ను నిర్మిస్తే ఇక్కడి ప్రాంత రైతులకు నీళ్లు ఇవ్వడానికి గత ప్రభుత్వం కాలువలు తీయలేని అసమర్థులని అలాగే పక్కనున్న సిద్దిపేట, సిరిసిల్ల నియోజకవర్గాలకు ప్రధాన కాలువల ద్వారా నీళ్లు తీసుకుపోయి అక్కడ పిల్ల కాలువలను కూడా పూర్తిచేసి నీరు అందించిన చరిత్ర మరిచిపోయిన ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఈ రోజు దుబ్బాక పిల్ల కాలువలు గుర్తుకు రావడం హాస్యాస్పదమని తెలిపారు. రైతులు ఎవరు బిఆర్ఎస్ పార్టీ చేస్తున్న దుష్ప్రచారాలను నమ్మవద్దని తెలిపారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీ మేరకు ఏక కాలంలో 2 లక్షల రూపాయల రుణమాఫీ రైతు భరోసా పెన్షన్లను 2000 నుండి 4000



ప్రస్తానని చెప్పి మాట మార్చిన ప్రభుత్వం ఇప్పటికైనా నెరవేర్చాలని ఆయన అన్నారు అదేవిధంగా మేనిఫెస్టో ఇచ్చిన హామీలను నెరవేర్చుకపోవడం సిగ్గుచేటని దుబ్బాక నియోజకవర్గం యువజన నాయకులు అన్నారు చేసిందని తెలిపారు. గతంలో ఇక్కడ ప్రాంత రైతులకు పదివేల రూపాయలు నష్టపరిహారం ఇస్తామని స్వయంగా అప్పటి బి ఆర్ ఎస్ ఆర్థిక మంత్రి హరీష్ రావు , ఎంపీగా ఉన్న కొత్త ప్రభాకర్ రెడ్డి చెప్పి ఇవ్వలేరని రైతులను మోసం చేసిన చరిత్ర బిఆర్ఎస్ పార్టీది అని తెలిపారు. దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో దుబ్బాక రైతాంగానికి, ఈ ప్రాంత అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని ఈ సందర్భంగా తెలిపారు

## తపస్ (టిపియుఎస్) మండల శాఖల క్యాలెండర్ ఆవిష్కరణ



**పరిగి, జనవరి 09 (ప్రజాజ్యోతి):**

తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం తపస్ (టిపియుఎస్) పరిగి, దోమ మండల శాఖల క్యాలెండర్ 2025 ను మండల విద్యాధికారులు గోపాల్, వెంకట్, అలాగే టిపియుఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మహేంద్ర బహదూర్, రాష్ట్ర బాధ్యులు జాక వెంకటేశం చేతుల మీదుగ గురువారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పరిగి దోమ మండలాల అధ్యక్షులు మధుసూదన్, రామాంజ నేయులు, ప్రధాన కార్యదర్శులు సాయిబాబా తోపాటు నరేందర్ రెడ్డి, జిల్లా బాధ్యులు బుచ్చిలింగం, చంద్రమౌళి రమేష్, లక్ష్మణ్, గోపాల్, శ్రీనివాస్, రెండు మండలాల టిపియుఎస్ సంఘ బాధ్యులు రాజశేఖర్, ప్రసాద్, కృష్ణ రాకేష్ రాంబాబు జె శ్రీనివాస్ ప్రవీణ్, పృథ్వీ మోహన్, నవీన్, అశోక్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత

**– తాండా పాండు గౌడ్**

**మర్కూక్ జనవరి 09(ప్రజాజ్యోతి)**



సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం పాములపర్తి గ్రామంలో గురువారం రోజున ముఖ్య మంత్రి సహాయ నిధి చెక్కు పంపిణీ చేయడం జరిగింది. పాములపర్తి గ్రామానికి చెందిన లెంకల కిష్టవ్వ కు 37500 రూపాయల ముఖ్య మంత్రి సహాయ నిధి చెక్కును అందజేసిన తాండ పాండు గౌడ్.

## ఇంటర్డిస్ట్రిక్ట్ స్కూల్ ఫుట్ బాల్ ఛాంపియన్ షిప్ పోస్టర్ ఆవిష్కరణ



**సిద్దిపేట ప్రజాజ్యోతి :**

సిద్దిపేట ఫుట్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యం లో ఈ నెల 12,13,14 వ తేదీలలో నిర్వహించే ఇంటర్ డిస్ట్రిక్ట్ స్కూల్ ఫుట్బాల్ ఛాంపియన్ షిప్ వాల్ పోస్టర్ ను గురువారం సిద్దిపేట అడిషనల్ కలెక్టర్ అబ్దుల్ హమీద్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ ఫుట్ బాల్ టీమ్స్ కి ఆల్ ది బెస్ట్ చెప్పారు. అనంతరం సిద్దిపేట ఫుట్బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి, కోచ్ అక్బర్ నవాబ్ మాట్లాడుతూ మూడు రోజుల పాటు కరిగే టోర్నమెంట్ లో దాదాపు 20 స్కూల్ టీం లు భాగస్వాములు కానున్నాయన్నారు. కార్యక్రమం లో అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ హరీశ్, జాయింట్ సెక్రటరీ సాజిద్ పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

**చేర్యాల (కొమురవెల్లి) ప్రజాజ్యోతి:**



కొమురవెల్లి మండలంలోని తపస్ పల్లి గ్రామానికి చెందిన ఎల్ల రామచంద్రం గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధ పడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి మంజూరైన రూ.31,500 ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును బాధిత కుటుంబ సభ్యునికి బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏర్పుల మహేశ్ గురువారం అందజేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## కొడిపల్లి మండలం బీజేపీ అధ్యక్షులుగా రాకేష్

**కొడిపల్లి ప్రజా జ్యోతి జనవరి 9**



కొడిపల్లి మండల బిజెపి నూతన అధ్యక్షుని గా మండల పరిధి వెల్మకన్న గ్రామానికి చెందిన కాజీపేట రాకేష్ నియమితులయ్యారు గురువారం జిల్లా కేంద్రమైన మెదక్‌లో ఎన్నికల ఇంచార్జి చంద్రయ్య ఆధ్వర్యంలో నూతన అధ్యక్షుడు నియామకం చేశారు గత కొన్ని రోజులుగా బూత్ స్థాయి నుండి అభిప్రాయ సేకరణలో భాగంగా మెజారిటీ కాజీపేట రాకేష్ వరించడంతో ఏకగ్రీవంగా నియమితులయ్యారు నూతన అధ్యక్షుడిని పార్టీ కార్యవర్గం శాలువా తో ఘనంగా సత్కరించారు అలాగే జిల్లా కౌన్సిల్ మెంబర్ గా తిమ్మాపూర్ గ్రామానికి చెందిన నిరుడి మహిపాల్ ని నియమించారు ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు రాకేష్ మాట్లాడుతూ పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకొని పార్టీ పటిష్టతకు నిరంత కృషి చేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజార్టీ స్థానాల్లో బిజెపి పార్టీ అభ్యర్థులను గెలిపించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో బిజెపి కార్యవర్గం తదితరులు పాల్గొన్నారు.

## వైకుంఠ ఏకాదశి మహోత్సవం

- ఉత్తర ద్వార దర్శనానికి ముస్తాబైన ఆలయం.



**కొడిపల్లి ప్రజా జ్యోతి జనవరి 9**

మండల పరిధిలోని వెల్మకన్న గ్రామంలో సుమారు 400 సంవత్సరాల క్రితం శ్రీదేవి, భూదేవి సమేతుడై శ్రీ రాయగిరి వెంకటేశ్వర స్వామి వెలసిన మహా పుణ్య క్షేత్రం లో పుష్య శుద్ధ ఏకాదశి పురస్కరించుకుని శుక్రవారం రోజున వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఉదయం 5 గంటల నుండి ఉత్తర ద్వార దర్శనం కోసం ఆలయ కమిటీ అన్ని రకాల సౌకర్యాలను ఏర్పాట్లను పూర్తి చేశారు. శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని ఉత్తర ద్వార దర్శనం చేసుకుంటే, స్వామి వారి అనుగ్రహం కలిగి అఖండ, ధన, కనక, వస్తు, వాహన వృద్ధి కలిగి మహా పుణ్యం లభించునని భక్తుల నమ్మకం

# బాధితుల ఆందోళనతో మూతపడ్డ నర్సింగ్ హోమ్....

**శివ్వంపేట ప్రజాజ్యోతి జనవరి 09:**




అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరితే సరియైన వైద్యం అందించక పోవడంతోనే తమ తండ్రి మరణించినాడని మృతుని బంధువులు మండల కేంద్రమైన శివ్వంపేట శ్రీసాయి నర్సింగ్ హోమ్ ఎదుట బుధవారం ఆందోళన చేపట్టిన విషయం అందరికి విదితమే.ఇక వివరాల లోకి వెళ్తే గూడూరు గ్రామానికి చెందిన బోయిని బిక్షపతి యాదవ్ అనారోగ్యంతో ఈనెల 3న స్థానిక శ్రీసాయి నర్సింగ్ హోమ్ కు వెళ్లగా బిక్షపతి ఆరోగ్య పరిస్థితి విషమంగా మారడంతో కొంపల్లిలోని శిఖర ఆసుపత్రికి తరలించామని, చికిత్స పొందుతూ ఈనెల 4న బిక్షపతి యాదవ్ మరణించినాడని బాధితులు చేపట్టిన ఆందోళనతో శ్రీసాయి నర్సింగ్ హోమ్ వైద్య సేవలపై వివాదం చెలరేగడంతో చేసేదేమిలేక నిర్వాహకులు ఆసుపత్రికి గురువారం తాళం వేసుకోవడం జరిగినది.

# బీజేపీ మండల పార్టీ అధ్యక్షులుగా పెద్దపులి రవి...

- రెండోసారి పార్టీ అధ్యక్షులుగా ఎన్నికైన పెద్దపులి రవి.

**శివ్వంపేట ప్రజాజ్యోతి జనవరి 09 :**



భారతీయ జనతా పార్టీ శివ్వంపేట మండల అధ్యక్షులుగా పిల్లుట్ల గ్రామానికి చెందిన తాజా మాజీ సర్పంచ్ పెద్దపులి రవి రెండోసారి ఎన్నికయ్యారు. గురువారం బీజేపీ పార్టీ మెదక్ జిల్లా ఎన్నికల ఇంచార్జి మీసాల చంద్రయ్య, బీజేపీ పార్టీ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ చేతులమీదుగా మండల పార్టీ అధ్యక్షులుగా రవి నియామకపత్రం అందుకోవడం జరిగింది. ఈసందర్భంగా పెద్దపులి రవి మాట్లాడుతూ సంస్థాగతంగా బీజేపీ పార్టీ బలోపేతానికి ప్రతినిత్యం కృషి చేస్తానని ఆయన అన్నారు. తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరు, పేరున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ఆయన అన్నారు. అంతకు ముందు రవిని జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ ఆధ్వర్యంలో నాయకులు శాలువాలతో ఘనంగా సన్మానించి,అభినందలు తెలియజేశారు. మండల పార్టీ అధ్యక్షులుగా పెద్దపులి రవి రెండోసారి ఎన్నిక కావడంతో బీజేపీ మండల పార్టీలో నయా జోష్ నెలకొనగా, మండల వ్యాప్తంగా ఆయన అభిమానులు సంబరాలు జరుపుకున్నారు.

# జి.యం.ఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రంగోత్సవం

- జి.యం.ఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ వారి సహకారంతో

**శివ్వంపేట ప్రజాజ్యోతి జనవరి 09:**



శివ్వంపేట మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల హనుమాన్ నగర్ విద్యార్థులు 30 మంది జాతీయస్థాయి రంగోత్సవ పోటీలలో పాల్గొనడం జరిగింది. ఈ పోటీలలో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు, ప్రశంస పత్రాలను జి.యం.ఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ కోఆర్డినేటర్ శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు బాలచందర్ చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా జి.యం.ఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ కోఆర్డినేటర్ శ్రీనివాస్ మాట్లాడుతూ పాఠశాలలో చదువుతోపాటు చదివేతర అంశాలైన చిత్రలేఖనం,పాటలు పాడడం ,నృత్యం, ఆటలు నేర్పించడం వల్ల మానసికంగా దృఢంగా మారి చదువులో కూడా ముందు ఒటారని తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమంలో సి.ఆర్.పి రవి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వినోద, ఉపాధ్యాయురాలు అరుణ ఉన్నారు,

# ట్రాక్టర్ల బ్యాటరీలు దొంగతనం చేసిన గుర్తు తెలియని వ్యక్తులు

**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) జనవరి 09:**





ఇటిక్యాల మండలం గోపాలదిన్నె గ్రామములో ఐదు ట్రాక్టర్ల నుండి బ్యాటరీలు దొంగతనం చేసిన గుర్తు తెలియని వ్యక్తులు.ట్రాక్టర్ల వివరాలు

1,గ్రామపంచాయితీ ట్రాక్టర్ బ్యాటరీ 2,వడ్డెరముదు ట్రాక్టర్ బ్యాటరీ 3,కృష్ణ ట్రాక్టర్ బ్యాటరీ 4,సత్యారెడ్డి ట్రాక్టర్ బ్యాటరీ 5,షాబాద్ గ్రామవాసి ట్రాక్టర్ బ్యాటరీ విరివి తీసుకుపోయారు. గ్రామ ప్రజలు మాట్లాడుతూ,గ్రామములోకి మధ్యాహ్నం కొందరు ఆడుకుతినేవాళలాగా వచ్చారు ఉదయానికే వారు లేరు అని తెలిపారు.కాబట్టి గ్రామములోకి ఎవరైనా కొత్తవారు వస్తే ఇప్పటినుండి చాలా జాగ్రత్తగా ఉండాలని తెలిపారు.ఇప్పుడు బ్యాటరీలు తీసుకెళ్లారు ఇంకా మన గ్రామంలో ఏమేమి జరుగుతదో తెలియదు మన పనులకు మనము పొలాలకు వెళ్లిపోతాం,ఇండ్లలో ఎవరు లేని సమయంలో ఏమైనా తీసుకెళ్తే కూడా ఎవరిని అడగాలి ఎవరిని గుర్తించాలి అని గ్రామ ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు.ఇటు విషయంలో పోలీస్ వారు మాగ్రామంలో రాత్రి 10 నుండి నాలుగు గంటల వరకు రోజుకొకసారైనా తిరుగుతే బాగుంటదని గ్రామప్రజలు కోరుతున్నారు.

# నాగారంలో పెట్రోల్ పంప్ ఏర్పాటు చేయాలని కేంద్ర పెట్రోలియం శాఖ

**- మంత్రి అరవింద్ సింగ్ పూరి కి లెటర్ వ్రాసిన చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి.**
**- ఎంపీకి ధన్యవాదాలు తెలిపిన పిఎసిఎస్ చైర్మన్ వై. సత్యనారాయణ రెడ్డి.**

ధారూర్ జనవరి 09(ప్రజా జ్యోతి)


Konda Vishweshwar Reddy
Lr.No.232/MP-LS/Chevella/Dated. 08.01.2025
To
Shri Hardeep Singh Puri Ji,
Hon'ble Union Minister for Petroleum and Natural Gas,
Government of India,
New Delhi - 110001.
Subject: Request for Establishment of a Petrol Bunk at Nagaram Village, Dharur Mandal, Vikarabad District by the Primary Agricultural Cooperative Society (PACS), Dharur
References:
Lr. No. 1/2022/PACS/Estb Petrol Bunk/Dated 14.10.2022
1. SRO/BBSS/RET/Dated 03.11.2022 from DGM Retail HPCL, Secunderabad Retail Region
Respected Sir,
I am writing to bring to your kind attention a representation received from Shri Y. Sathya Narayana Reddy, President of the Primary Agricultural Cooperative Society (PACS), Dharur Mandal, which falls under my parliamentary constituency. The request pertains to the establishment of a petrol bunk at Nagaram Village, Dharur Mandal, Vikarabad District.
Nagaram Village is centrally located, serving approximately 40 surrounding villages. Currently, vehicle owners, farmers, and private carriage drivers from Nagaram and its neighboring areas must travel 18 to 20 kilometers to Vikarabad, Parigi, Bommaraspet, and Tandur for their fuel needs. This situation poses a significant challenge, particularly for farmers who require fuel for operating farm equipment such as tractors, JCBs, transport vehicles, and other machinery.
It has come to my notice that petroleum corporations are establishing petrol bunks operated by Mahila Self-Help Groups (SHGs) and even jail inmates in various parts of Telangana. In light of this, I propose that the Primary Agricultural Cooperative Society (PACS), Dharur Mandal, be permitted to establish and operate a petrol bunk at Nagaram Village. The society has sufficient land and infrastructure to set up the petrol bunk, as well as capable staff to manage its operations efficiently.



చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి. నాగారం గ్రామం మరియు చుట్టుపక్కల 15 గ్రామాలకు మరియు గిరిజన తండాల ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు మొన్న నాగారంలో జరిగిన బిఎస్ఎన్ఎల్ టవర్ పూజా కార్యక్రమంలో కొండా విశ్వేశ్వర్ రెడ్డి పాల్గొనడం జరిగింది. అందులో భాగంగా నాగారం గ్రామం మరియు15 గ్రామాలు గిరిజన తండాల తరపున పెట్రోల్ పంప్ కావాలని పిఎసిఎస్ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి మరియు పాలకవర్గ సభ్యులు కోరడం జరిగింది దానికి సానుకూలంగా స్పందించిన కొండా విశ్వేశ్వర్ రెడ్డి తప్పకుండా ఏర్పాటు చేయడానికి కృషి చేస్తానని మాట ఇవ్వడం జరిగింది. ఇచ్చిన మాట ప్రకారం వెను వెంటనే కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి అరవింద్ సింగ్ పూరి గారికి నాగారంలో పెట్రోల్ బంక్ ఏర్పాటు చేయాలని లెటర్ రాయడం జరిగింది.నాగారంలో పెట్రోల్ బంక్ ఏర్పడితే నాగారం మరియు 15 చుట్టుపక్కల గ్రామ ప్రజలకు గిరిజన తండాల ప్రజలకుఎంతో గాను ఉపయోగపడుతుంది.దీనికి కృషిచేసిన గ్రామ పెద్దలకు మరియు సత్యనారాయణ రెడ్డి గారికి పాలకవర్గ సభ్యుల కు మనం అడిగిన వెంటనే స్పందించిన కొండ విశ్వేశ్వర్ రెడ్డి గారికి ఇచ్చిన మాట ప్రకారం నాగారం గ్రామంలో పెట్రోల్ బంక్ ఏర్పాటు చేయాలని కొండా విశ్వేశ్వర్ రెడ్డి సానుకూలంగా స్పందించినందుకు పిఎసిఎస్ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి. ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు.

# హాస్టల్ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి



మోమిన్ పెట్ జనవరి 9 ప్రజా జ్యోతి )



ఎంపీడీవో విజయలక్ష్మి హాస్టల్లో చదువుకునే విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఎంపీడీవో విజయలక్ష్మి సూచించారు గురువారం మోమిన్పేట్ మండల కేంద్రంలో కే జి బి వి హాస్టల్లో ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చదువుకునే విద్యార్థులకు నాణ్యమైన భోజనం ఇవ్వాలని అన్నారు హాస్టల్లో విద్యార్థులకు ఇబ్బందులకు అలగకుండా చూడాలని అన్నారు బాత్రూం లో టాయిలెట్ రూమ్స్ పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు త్రాగటానికి మంచి నీటి సౌకర్యం ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండే విధంగా చూడాలని ఆమె కోరారు రాత్రివేళ విద్యార్థుల పండుకునే రూంలో కరెంటు లైట్లు వెలిగే విధంగా ఉండాలని నైట్ వాచ్మెన్ ఉండాలని రాత్రిపూట రోజుకు ఒక టీచరు చొప్పున డ్యూటీ చేయాలని ఆమె సూచించారు వారి అకామిడేషన్ సంబంధిత అధికారులు చూసుకోవాలని అన్నారు హాస్టల్లో అన్ని వసతులు సరిగా ఉన్నాయని మెనూ ప్రకారం భోజనం అందించాలని విద్యార్థులకు చలికాలం సరైన కార్పొరేట్ ఉన్నాయా లేవా చూసుకునే బాధ్యత సంబంధిత అధికారులపై ఉందని ఆమె అన్నారు హాస్టల్లో చెత్తాచెదారం లేకుండా చూడాలని రాత్రి దోమలకు ఆల్ అవుట్ పెట్టాలని అన్నారు కరెంటు రాత్రిపూట పోయినప్పుడు విద్యార్థుల రూముల్లో హెూంవర్తులు వెలిగించుట కొనుగుటకు హెూం బత్తుల ను ఇవ్వాలని అన్నారు చిన్నపిల్లలు రాత్రి పూట భయపడుతుంటారు వారికి పెద్ద విద్యార్థులను సహకరించమని సూచించాలి అనంతరం బాయ్స్ హాస్టల్ ను తనిఖీ బాయ్స్ హాస్టల్ లో చదువుకునే విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని సరియైన కార్పెట్స్ ఇవ్వాలని రాత్రిపూట లైట్లు ఉంచాలని సూచించారు ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి

నంగునూరు ప్రజాజ్యోతి:



పదో తరగతి విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని సిద్దిపేట జిల్లా విద్యాధికారి ఎల్లంకిశ్రీనివాస్ రెడ్డి అన్నారు.ఈ మేరకు సిద్దిపేట జిల్లా నంగునూర్ మండలంలోని నర్మెట.కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను జిల్లా విద్యాదికారి ఎల్లంకి శ్రీనివాస్ రెడ్డి సాదారణ తనిఖీ లో భాగం గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ.. పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు.గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం మెరుగైన పది ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు మధ్యాహ్న భోజనం నాణ్యత పాటించి విద్యార్థులకు అందించాలని సూచించారు విద్యార్థులను ప్రశ్నించి సామర్థ్యాలను పరిశీలించారు. గత 26 రోజులుగా సమగ్ర శిక్ష ఉద్యోగులు నిరవధిక సమ్మె ద్వారా విద్యార్థులు తరగతులు జరగకపోవడంతో విద్యార్థులు తరగతి క్లాలు నష్టపోకుండా ఉపాధ్యాయులు ఎలాంటి సెలవులు పెట్టకుండా హాజరుకావాలని సూచించారు డీఈఓ వెంట మండల విద్యాదికారి తగిరెడ్డి దేశిరెడ్డి ఉన్నారు.

## పడిపోయిన ఉష్ణోగ్రతలు వణుకుతున్న ప్రజలు

నాగర్ కర్నూల్, జనవరి 09 ప్రజా జ్యోతి



గురువారం తెల్లవారు జామున ఒక్క సారిగా ఉష్ణోగ్రతలు పడి పోవడంతో చలి తీవ్రత భారీగా పెరిగి పోయింది. ఈ క్రమం లో ఉదయం 8 గంటలు అవు తున్నా ప్రజలు ఇండ్ల నుంచి బయటకు రావాలంటే వణికి పోతున్నారు.చలికి తోడు దట్టమైన పొగ మంచు కురుస్తుండడంతో రోడ్లపై వెళ్లే వాహనాలు సరిగా కనిపించ పోవడంతో రహదారులు ఖాళీగా దర్శనమిస్తున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో అయితే ప్రజలు ఉ.10 గం.దాటితే తప్ప ఇంట్లో నుంచి బయటకు రావడం లేదు. ఇక రాత్రి పూట ఇండ్లలో రోడ్లపై చలిమంటలు దర్శనమిస్తున్నాయి. మరి కొద్ది రోజుల్లో సంక్రాంతి పండుగ రానుంది పండుగనంతరం చలి తీవ్రత కొంచెం కొంచెంగా తగ్గిపోతుంది.అప్పటి వరకు గుండె జబ్బు, ఊపిరితిత్తుల సంబంధిత వ్యాధిగ్రస్తులు జాగ్రత్తలు పాటించాలని డాక్టర్లు సూచిస్తున్నారు.

# లారీ బైక్ ఢీకొని వ్యక్తి మృతి

కొడంగల్ జనవరి 9 ప్రజా జ్యోతి న్యూస్ :



లారీ ఢీకొనడంతో బైక్ పై వెళు తున్న వ్యక్తి మృతి చెందిన సంఘటన గురువారం కొడంగల్ పట్టణంలో చోటుచేసుకుంది, ఎస్సై జివి. సత్యనారాయణ తెలిపిన వివరాల మేరకు కోడంగల్ పట్టణానికి చెందిన బుగ్గప్ప (50) బైకుపై శాంతినగర్ నుండి అంబేద్కర్ చౌరస్తా కు బయలుదేరగా లాహెూటి కాలనీ కమాన్ నుండి అంబేద్కర్ చౌరస్తా వైపు తిరుగుతుండగా హైదరాబాద్ వైపు వెళ్తున్న లారీ వెనుక నుండి వచ్చి ఢీకొనడంతో తీవ్ర గాయాలైన బుగ్గప్ప అక్కడికక్కడే మృతి చెందినట్లు ఎస్సై జివి. సత్యనారాయణ తెలిపారు. మృతుడి భార్య శేఖరమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## బిజెపి మండల అధ్యక్షులుగా ఎంపిక

**- జిల్లా అధ్యక్షుడు పేరాల శేఖర్ రావు**



మోమిన్ పెట్ జనవరి 9 ప్రజా జ్యోతి)

భారతీయ జనతా పార్టీ అభివృద్ధి కోసం గ్రామాలను అభివృద్ధి చేయడం ఉద్దేశించి బిజెపి మండల అధ్యక్షులుగా ఆశి రెడ్డిని నియమించడం జరిగిందని జిల్లా అధ్యక్షులు పేరాల శేఖర్ రావు పిలుపునిచ్చారు గురువారం మండల అధ్యక్షులు మాట్లాడుతూ పార్టీ అధిష్టానం నాపై ఉంచినందుకు మండలానికి అనేక విధాలుగా కృషి చేస్తానని ఆయన అన్నారు మండల అభివృద్ధికి పార్టీ అభివృద్ధికి శాయశక్తుల కొనియాడుతానని అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## చైనా మాంజాను విక్రయిస్తే కఠిన చర్యలు

- నర్సాపూర్ ఎస్సై బి.లింగం




నర్సాపూర్(ప్రజాజ్యోతి)
ప్రభుత్వం నిషేధించిన చైనా మాంజాను విక్రయిస్తే తగిన చర్యలు తీసు కుంటామని నర్సాపూర్ ఎస్సై లింగం అన్నారు. గురువారం ఆయన మాట్లాడు తూ సంక్రాంతి పండుగ సందర్భంగా చిన్నారులు, యుక్త వయస్సు గలవారు గాలిపటాలను ఎగుర వేసేందుకు అతి ఉత్సాహంతో కొనుగోలు చేస్తుంటారు. చైనా మాంజా గాలి పటాలతో విద్యుత్ వైర్లకు పడి మనుషులకు, పక్షులు ఇబ్బందులు కలుగు తాయని అన్నారు. ప్రభుత్వం నిషేధించిన చైనా మాంజాను నిబంధనలను ఉల్లంఘించి విక్రయించిన, వినియోగించిన చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## నూతన ఉపాధ్యాయులకు సర్వీస్ పుస్తకాల పంపిణీ




సిర్గాపూర్ జనవరి 09(ప్రజాజ్యోతి):
సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండలం, మండల పరిధిలో ఇటీవల డిఎస్సి 2024 ద్వారా నియామకం చేపట్టిన నూతన ఉపాధ్యాయులకు పి.ఆర్.టి.యు టిఎస్ సంగారెడ్డి జిల్లా శాఖ సహకారంతో సిర్గాపూర్ మండల శాఖ నేతృత్వంలో మండల విద్యాధికారి నాగారం శ్రీనివాస్ చేతులమీదుగా ఉచిత సర్వీసు పుస్తకాలను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కర్ర నర్సింగ్ చౌహాన్, ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, జిల్లా బాధ్యులు బన్సీలాల్, మండల కార్యదర్శి లక్ష్మణ్, ఎల్బీ నాయక్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం, నూతన ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ ప్రవేశాలకు ఆహ్వానం

కోహెడ జనవరి.09(ప్రజా జ్యోతి)
కోహెడ మండలంలోని తెలంగాణ మోడల్ స్కూల్లో 6 నుంచి 10వ తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్లకు సంబంధించి అడ్మిషన్ నోటిఫికేషన్ కోసం 6/01/2025 నుండి 28/02/2025 వరకు ఆన్లైన్ దరఖాస్తు చేసుకోవాలి. ఆన్లైన్ దరఖాస్తుకు రుసుము రూ. 200 ఓసీలకు రూ. బీసీ, ఎస్సీ, ఎస్టీలకు 125. ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న వారికి 13/04/2025న ప్రవేశ పరీక్ష ఉంటుందని, ప్రవేశ పరీక్షలు రాసిన తర్వాత మెరిట్ జాబితా ప్రకారం మోడల్ స్కూల్లో ప్రవేశం పొందవచ్చని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ పి నర్సింలు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రవేశ వివరాల కోసం, 967 601 7302కు కాల్ చేయండి.

# చదువుతోనే భవిష్యత్తు..! విద్య, వైద్యానికి ప్రాధాన్యం..





-రాజకీయాల్లోకి వస్తే పెళ్లికి పిల్లను కూడా ఇవ్వరు..
-అబ్బురపరిచిన విద్యార్థుల ప్రదర్శనలు
-రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శన ముగింపు వేడుకలో ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి లి-జిల్లా యంత్రాంగం సమిష్టి కృషితోనే రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శన విజయవంతం జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి

జడ్చర్ల : జనవరి 9 (ప్రజా జ్యోతి)
విద్యా వైద్యానికి తమ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని పాఠశాలల్లో మెరుగైన సౌకర్యాలను కల్పిస్తూ నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేస్తున్నామని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి అన్నారు. జడ్చర్ల మండలంలోని పోలేపల్లి సెజ్ లోని ఎస్వీకేఎం పాఠశాలలో జరిగిన రాష్ట్రస్థాయి ముగింపు వేడుకలకు కలెక్టర్ విజయేంద్ర బోయి తో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తల్లిదండ్రులు గురువులు చెప్పిన విషయాలను పిల్లలు వింటారని వారిని గుర్తించి ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. విద్యార్థుల ఆత్మవిశ్వాసం ఆలోచనలు ఆవిష్కరణలు తనను ఎంతో అద్భుత పరిచయాన్ని తెలిపారు. జడ్చర్ల నియోజకవర్గంలో 28 వేల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్నారని వారికి మెరుగైన విద్యార్థి అందించేందుకు తాను భవిష్యత్ ప్రణాళికను రూపొందించనున్నట్లు తెలిపారు. ఎక్కువమంది ఆడపిల్లలు చదువుకు దూరం అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మహబూబ్నగర్ కలెక్టర్ ఎస్పీలు ఆదర్శంగా స్ఫూర్తిగా తీసుకొని చదివించాలని తల్లిదండ్రులకు సూచించారు. కొంతమంది యువత రాజకీయాల్లోకి రావాలని చూస్తున్నారని రాజకీయ నాయకులకు పిల్లని కూడా ఇవ్వరని చమత్కరించారు. మంచి కార్యక్రమాలకు తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. వైజ్ఞానికా ప్రదర్శనలకు మరిన్ని నిధులు సమకూర్చేలా తాను సీఎం దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. కలెక్టర్ విజయేంద్ర బోయి మాట్లాడుతూ రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శన ఏర్పాటుకు అవకాశం కల్పించడానికి కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా యంత్రాంగం ఉద్యోగులు ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు సమిష్టిగా కృషి చేయడంతోనే కార్యక్రమం విజయవంతమైందని తెలిపారు. ఎస్ ఈ ఆర్ టి డైరెక్టర్ జి.రమేష్ మాట్లాడుతూ 33 జిల్లాల నుంచి 863 ప్రాజెక్టులు ప్రదర్శించారని తెలిపారు. ఇన్స్పైర్ విభాగంలో 29 ప్రాజెక్టులు జాతీయ స్థాయికి ఎంపికయ్యాయని, ఆర్ ఎస్ బి ఈ పి విభాగంలో 25 ప్రాజెక్టులు ఎంపిక అయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ ఎస్ సి ఈ ఆర్ డి రమేష్ డి ఈ ఓ ప్రవీణ్ కుమార్ డిఎస్ఓ శ్రీనివాస్ సీఎం ఓ బాలు యాదవ్ శ్రీనివాసులు ఎంఈఓ మంజుల దేవి ఎస్వికేయం పాఠశాల ప్రిన్సిపాల్ అఫ్సెజర్ ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# ముగింపు..అదుర్స్..జాతీయస్థాయికి 29 ప్రదర్శనలు





-విజయవంతంగా ముగిసిన రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శన
-ముగింపు వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి, కలెక్టర్ విజయేంద్ర బోయి

జడ్చర్ల : జనవరి 9 (ప్రజా జ్యోతి)
జడ్చర్ల మండలంలోని పోలేపల్లి సెజ్ లో ఎస్ వి కేఎం పాఠశాలలో గత మూడు రోజులుగా కొనసాగిన రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శన గురువారంతో ముగిసింది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పలు పాఠశాలల విద్యార్థులు ప్రదర్శనలు తిలకించేందుకు వేలాదిగా తరలివచ్చారు. రాష్ట్రస్థాయి ప్రదర్శనలో అత్యంత ప్రతిభ కనబరిచిన 29 ప్రదర్శనలను జాతీయస్థాయికి ఎంపిక చేశారు. ప్రతి కేటగిరిలో సీనియర్ విభాగంలో మూడు బహుమతులు, జూనియర్ విభాగంలో రెండు బహుమతులు అందజేశారు. జూనియర్ విభాగంలో.. బాలానగర్ మండలం ఎంపీహెచ్ఎస్ చిన్నరేవల్లి పాఠశాలకు చెందిన కే వరుణ్ చక్రవర్తి టీచర్ అండ్ అశోక్ సహాయంతో తయారుచేసిన మ్యాథ్స్ బేసిక్ కాన్సెప్ట్ బోర్డ్ ప్రదర్శన జూనియర్ విభాగంలో ప్రథమ బహుమతి పొందింది. జడ్చర్ల



లోని శ్లోకా పాఠశాలకు చెందిన వి హర్షవర్ధన్ ఉపాధ్యాయురాలు ప్రీతి పద్మ మిశ్రా సాయంతో తయారుచేసిన లో కాస్ట్ అండ్ రీ యూసబుల్ మిక్సర్ ఇన్ టూ పాటరీ మెషిన్ ప్రయోగం జాతీయస్థాయికి ఎంపికైంది. మొత్తం 329 ప్రయోగాల్లో 29 ప్రదర్శనలు జాతీయ స్థాయికి ఎంపిక కావడం అందులో తమ శ్లోకా పాఠశాల ఉండడంతో యాజమాన్యం ప్రిన్సిపల్ విద్యార్థికి ఉపాధ్యాయురాలికి అభినందనలు తెలిపారు.

# రాష్ట్ర స్థాయిలో రెండవ బహుమతితో దక్షిణ భారత స్థాయికి ఎంపికైన జోగులాంబ గద్వాల జిల్లా ఉపాధ్యాయుడు





**- రాష్ట్రస్థరీయ వైజ్ఞానిక్ ప్రదర్శన 2024-25**

**జడ్చర్ల జనవరి 9 (ప్రజా జ్యోతి)**

రాష్ట్ర స్థాయిలో జడ్చర్ల పట్టణం, మహబూబ్ నగర్ జిల్లాలో జరిగిన రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో భాగంగా ఉపాధ్యాయ ప్రదర్శన విభాగంలో ప్రభుత్వ అభ్యసన ఉన్నత పాఠశాల, గద్వాలలో సాంఘీక శాస్త్ర ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న .నాగరాజు, (సాంఘీక శాస్త్రం) గారు రాష్ట్ర స్థాయిలో ద్వితీయ బహుమతి సాధించటం జరిగింది. ఈ బహుమతిని మహబూబ్ నగర్ జిల్లా ప్రవీణ్ కుమార్ గారు,collecter విజయేందిర గారు, SCERT డైరెక్టర్ రమేష్ గారు, ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి గార్ల చేతుల మీదుగా అందుకోవటం జరిగింది. అలాగే ఆయన పుదుచ్చేరిలో ఈ నెల 21- 25 వరకు జరగనున్న దక్షిణ భారతదేశ స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన లో పాల్గొంటారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖాధికారి అబ్దుల్ ఘని గారు, జిల్లా సైన్స్ అధికారి భాస్కర్ పాపన్న గారు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట నరసయ్య గారు, ఉపాధ్యాయ బృందం ప్రత్యేకంగా అభినందించడం జరిగింది.

# రవి కుమార్ యాదవ్ ను కలిసిన బిజెపి నూతనంగా ఎన్నికైన డివిజన్ అధ్యక్షులు

**శేరిలింగంపల్లి, జనవరి 09 (ప్రజాజ్యోతి):**

శేరిలింగంపల్లి నియోజకవర్గంలో నూతనంగా ఎన్నుకోబడిన డివిజన్ అధ్యక్షులు మర్యాదపూర్వకంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్ ని కలిసి డివిజన్ అధ్యక్షులుగా నియమించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు.డివిజన్ అధ్యక్షులుగా బాధ్యతలు తీసుకున్న మీరంతా పార్టీ పటిష్టత,డివిజన్ సమస్యలపై దృష్టి సాధించి గ్రూప్ రాజకీయాలు లేకుండా మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరిన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్.భారతీయ జనతా పార్టీ పటిష్టత కోసం, రానున్న జిహెచ్ఎంసి ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా,సంస్థగతంగా పార్టీ తీసుకున్న నిర్ణయాలలో భాగంగా నియోజకవర్గంలో డివిజన్ల వారిగా కొత్తవారికి అధ్యక్ష బాధ్యతలు అప్పగించి నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ పాటిష్టత దృష్టిలో పెట్టుకొని పార్టీ కొత్త వారిని అధ్యక్షులుగా నియమించింది. గురువారం శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఆల్విన్ కాలనీ,పాపిరెడ్డి నగర్,మియాపూర్,లింగంపల్లి, గచ్చిబౌలి,వివేకానంద నగర్,హాఫీజ్పేట్ ,చందానగర్ డివిజన్లకు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్ , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవీందర్ రావు నియోజకవర్గ కన్వీనర్ రాఘవేంద్రరావు మరియు పార్టీ సీనియర్ నాయకుల సహకారంతో కొత్తవారిని డివిజన్ అధ్యక్షులుగా నియమించడం జరిగింది. అధ్యక్షులుగా బాధ్యతలు తీసుకున్న ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించి పార్టీకి విధేయుడుగా ఉంటూ డివిజన్ సమస్యలపై దృష్టి సాధించి పేద ప్రజలకు సేవ చేయిస్తూ సంస్థాగతంగా



పార్టీని కూడా ముందుకు తీసుకెళ్లాలని రవి కుమార్ యాదవ్ సూచిస్తూ గ్రూపు రాజకీయాలకు లేకుండా అందరితో కలగొలుపుగా ఉంటూ ముందుకు సాగాలని ఆలయాపన చేస్తూ పార్టీకి చెడు పేరు తీసుకొచ్చేవారు ముందుకు రావద్దని సూచించారు.మిగతా డివిజన్ అధ్యక్షుల పేర్లు అతి త్వరలో తెలియజేస్తామని తెలిపారు. కొత్తగా నియమింపబడ్డ డివిజన్ అధ్యక్షులు మియాపూర్ డివిజన్ ,ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్, హాఫీజ్పేట్ జితేందర్, ఆల్విన్ కాలనీ, ఎత్తరి రమేష్, వివేకానంద నగర్ డివిజన్, డాక్టర్ వంశీ రెడ్డి- పాపి రెడ్డి నగర్, బాలు యాదవ్, లింగంపల్లి, కిషోర్ ముదిరాజ్, గచ్చిబౌలి, శివ సింగ్, చందానగర్ ,శ్రీనివాస్ రెడ్డి గా నియమింపబడ్డారు

# గురుకులాల్లో ప్రవేశాలకు విస్తృత ప్రచారం, అవగాహన

**- దరఖాస్తులకు గడువు ఫిబ్రవరి 1, ప్రవేశ పరీక్ష ఫిబ్రవరి 23**

**- ప్రవేశాలకు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి**

**యాచారం, జనవరి 09 (ప్రజాజ్యోతి):**

సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాల (శంషాబాద్) యాచారం లోని ఉపాధ్యాయ, అధ్యాపక అధ్యాపక బృందం రానున్న 2025 - 2026 విద్యా సంవత్సరానికి గురుకులాల్లో 5 నుంచి 9 తరగతుల ప్రవేశాల కోసం గురువారం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. తహసిల్దార్, ఎంపీడీవో కార్యాలయం, ప్రభుత్వ ఆసుపత్రి, జడ్పీ హైస్కూల్, మండల ప్రైమరీ స్కూల్, గ్రామపంచాయతీ కార్యాలయం ఇతర జన సమ్మర్ధం కలిగిన అన్ని ప్రదేశాల్లో ప్రవేశాలకై కరపత్రాల ద్వారా పలువురికి అవగాహన కల్పించారు. గురుకులాల్లో ప్రవేశాల్లో భాగంగా 5వ తరగతిలో అన్ని ఖాళీలకై 6 నుంచి 9 తరగతుల్లో ఖాళీల ప్రాతిపదికన దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. కులం, ఆదాయం, ఆధార్ కార్డు, జనన ధ్రువీకరణ, ఫోటోతో దరఖాస్తు



చేసుకోవాలన్నారు. ఆన్లైన్లో మాత్రమే దరఖాస్తులు సమర్పించాలని దరఖాస్తుల సమర్పణకు ఫిబ్రవరి 1 చివరి తేదీ అన్నారు. ఫిబ్రవరి 23న ప్రవేశ పరీక్ష నిర్వహించబడునని అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. వైస్ ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు నాయక్, అధ్యాపక ఉపాధ్యాయ బృందం కే యాదయ్య, వాసవి, పాండు నాయక్ ఇతరులు పాల్గొన్నారు.

# సంక్రాంతి ముగ్గుల పోటీలను వీక్షించిన జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్...



**కూకట్ పల్లి, జనవరి 09 (ప్రజా జ్యోతి) :**

కూకట్ పల్లి నియోజకవర్గం కెపిహెచ్బి కాలనీ 4వ ఫేస్ సిద్ధి వినాయక దేవాలయ ప్రాంగణంలో జరిగిన సంక్రాంతి ముగ్గుల పోటీల కార్యక్రమమునకు ఝాన్సీ రాణి, లక్ష్మీబాయ్ అసోసియేషన్ సభ్యులు ఎమ్ .వరలక్ష్మి, ఎన్ సులక్షణ, కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు కూకట్ పల్లి నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్, 114 డివిజన్ బిజెపి కంటెస్టెడ్ కార్పొరేట్ ప్రియతం రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ముత్యాల ముగ్గులను వీక్షించారు. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ తెలుగు వారి సంస్కృతి, సాంప్రదాయాలైన ముగ్గుల పోటీలను నిర్వహించి మహిళలను, భావితరాల బాలికలను ప్రోత్సహిస్తు బహుమతులను అందజేస్తున్న కమిటీ సభ్యులు అందరిని అభినందించారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి జనసేన పార్టీ నాయకులు కొల్లా శంకర్, కలిగినిడి ప్రసాద్, అడబాల షణ్ముఖ, పోలబోయిన శ్రీనివాస్, పాదం సూర్య, పులగం సుబ్బు తదితరులు పాల్గొన్నారు.

# కెపిహెచ్బి సిద్ధి వినాయక ఆలయంలో ఘనంగా సంక్రాంతి ముగ్గుల పోటీలు...

**-విజేతలకు బహుమతులను ప్రధానం చేసిన డాక్టర్ శిల్పారెడ్డి, వడ్డేపల్లి రాజేశ్వరరావు...**



**కూకట్ పల్లి, జనవరి 09 (ప్రజా జ్యోతి) :**

కూకట్ పల్లి నియోజకవర్గం కెపిహెచ్బి 4'వ పేస్ సిద్ధివినాయక ఆలయం వద్ద ఎస్.పీ.ఆర్ సభ్యులు వరలక్ష్మి, సులోచన ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి ముగ్గుల పోటీలకు రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు డాక్టర్ శిల్పారెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వారికి నిర్వాహకులు ఘన స్వాగతం పలికి సన్మానం చేశారు. పోటీలో పాల్గొన్న వారు వేసిన ముగ్గులను వీక్షించి వారిని అభినందించారు. వరలక్ష్మి, సులోచన ప్రతి సంవత్సరం కాలనీ ప్రజలను భాగస్వామ్యం చేసి ఇలాంటి సంబరాలను నిర్వహిస్తున్నందుకు వారిని అభినందించారు. ఈసారి సంక్రాంతి పండుగను ప్రజలందరూ ఘనంగా జరుపుకోవాలని ముఖ్యంగా యువత చైనా మాంజలను నిషేధించి జాగ్రత్త వహించి పతంగులను ఎగురవేయ్యాలి అని వడ్డేపల్లి రాజేశ్వరరావు అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.

## అభివృద్ధి నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలి

**– నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డు ను పరిశీలించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్...**

కూకట్ పల్లి, జనవరి 09 (ప్రజా జ్యోతి) :



శేర్లింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఉషముళ్ళపూడి ప్రధాన రహదారిలోని గోవింద్ హోటల్ చౌరస్తా నుండి ఎల్లమ్మ చెరువు వరకు నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డు ను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ గోవింద్ హోటల్ చౌరస్తా నుండి ఎల్లమ్మ చెరువు వరకు జరుగుతున్న వరద నీటి పైప్ లైన్ పనులు, సీసీ రోడ్డు నిర్మాణ పనులు పూర్తయ్యాయి అన్నారు. ఈ రోజు నుండి సీసీ రోడ్డును వినియోగంలోకి తీసుకువస్తామని తెలియచేసారు. కార్యక్రమంలో భాస్కర్, యాదగిరి, సంగమేష్, అగ్రవాసు, వర్క్ ఇన్స్పెక్టర్ మహాదేవ్, కాంట్రాక్టర్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కంటెస్టెంట్ కార్పొరేటర్ పత్తి కుమార్ జన్మదినోత్సవం...

**-శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నేతలు...**

బాలానగర్, జనవరి 09 (ప్రజా జ్యోతి) :



మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ చైర్మన్ కాప్రా డివిజన్ కంటెస్టెంట్ కార్పొరేటర్ పత్తి కుమార్ జన్మదినోత్సవం సందర్భంగా వారిని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి అసెంబ్లీ నియోజక వర్గం ఎస్సీ డిపార్ట్మెంట్ ఏ బ్లాక్ అధ్యక్షులు బందీగా బాల నరసింహ, ఉపాధ్యక్షులు జల్లా శివ, మేడ్చల్ జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి చిట్టాకోరు కృష్ణ, బాలానగర్ డివిజన్ వైస్ ప్రెసిడెంట్ మాధరి శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రావుఫ్, చంద్రశేఖర్ (చింటూ) తదితరులు పాల్గొన్నారు.

## చైనా మంజా అమ్మితే కఠిన చర్యలు ఎస్సై శ్రీకాంత్

ప్రజాజ్యోతి జనవరి09/ తలకొండపల్లి




చైన్నా మజా అమ్మితే కఠినమైన చర్యలు తప్పవని ఎస్ఐ శ్రీకాంత్ అన్నారు రాష్ట్ర ప్రభుత్వం నిషేధి ంచిన చైనా మంజా అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని తలకొండపల్లి ఎస్సై ఎ. శ్రీకాంత్ గురువారం హెచ్చరించారు. చైనా మంజాతో మనుషులతో పాటు పక్షులకు ప్రమాదం పొంచి ఉందన్నారు. దాంతో తలెత్తే అనర్థాల పై అందరికీ అవగాహన కలిగి ఉండాలని అన్నారు. నైలాన్, సింథటిక్ దారాలతో పక్షులకు, పర్యావరణానికి, మనుషులకు హాని కలుగుతుందని, జాతీయ హరిత ట్రిబ్యునల్ ఆదేశాల మేరకు రాష్ట్రంలో చైనా మంజా వినియోగాన్ని పూర్తిగా నిషేధించడం జరిగిందని పేర్కొన్నారు. దానిని అమ్మినా, అక్రమ రవాణా చేసినా స్థానిక పోలీసులకు లేదా 100 కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని ఎస్సై శ్రీకాంత్ తెలిపారు.

# అల్విన్ కాలనీ డివిజన్ బిజెపి నూతన అధ్యక్షులుగా ఎత్తరి రమేష్

కూకట్ పల్లి, జనవరి 09 (ప్రజా జ్యోతి) :

శేరిలింగంపల్లి నియోజకవర్గం అల్విన్ కాలనీ డివిజన్ అధ్యక్షులుగా ఎత్తరి రమేష్ ను డివిజన్ బిజెపి క్రియాశీల సభ్యుల ద్వారా అభిప్రాయ సేకరణ చేసి మెజార్టీ సభ్యుల అభిప్రాయం మేరకు అధ్యక్షులుగా నియమించి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు సామ రంగారెడ్డి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎత్తరి రమేష్ మాట్లాడుతూ నా అధ్యక్ష పదవికి సహకరించిన జిల్లా అధ్యక్షులు సామ రంగారెడ్డి, శేర్లింగంపల్లి బిజెపి కాంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఆల్విన్ కాలనీ డివిజన్ కాంటెస్ట్ కార్పొరేటర్ రవీందర్ రావు, మాధవరం కాంతారావు, డాక్టర్ కొరదాల నరేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నరేందర్ రెడ్డి, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రామరాజు, సెక్రెటరీ ప్రవంతి, విజిత్ , దుర్గ ప్రసాద్, కేశవరావు, మణిభూషణ్, నర్సింగ్ యాదవ్, నరసింహ చారి, కమలాకర్ రెడ్డి, రాజు, రఘు, తిరునగరి శ్రీనివాస్, మద్దతునిచ్చిన క్రియాశీల సభ్యులకు, పార్టీ నాయకులకు కార్యకర్తలకు ప్రతి ఒక్కరికి పేరు పేరున ధన్యవాదాలు తెలిపారు. అలాగే మా శక్తి కేంద్రం ఇంచార్జ్ గా ఉండి సభ్యత్వ నమోదు, బూత్ కమిటీల ఏర్పాటుకు పూర్తి సహకారం అందించి ప్రోత్సహించిన బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్ కు ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు. డివిజన్ అధ్యక్షునిగ అందరి సహకారం తీసుకుని బాధ్యతయుతంగా పార్టీని అభివృద్ధి చేయడం కోసం కృషి చేస్తానని అన్నారు.



## ప్రజా జ్యోతి దినపత్రిక ఆవిష్కరణ చేవెళ్లలో ఆవిష్కరించిన బిఆర్ఎస్ నాయకులు

చేవెళ్ల జనవరి 09(ప్రజా జ్యోతి):



చేవెళ్ల మండల కేంద్రంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్, కనీస వేతనాల మాజీ చైర్మన్ నారాయణ, బిఆర్ఎస్ నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు వంగ శ్రీధర్ రెడ్డి, విగ్నేష్ గౌడ్, మండల మైనార్టీ అధ్యక్షుడు అబ్దుల్ గని గురువారం ప్రజా జ్యోతి దినపత్రిక 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...నిజాలను నిర్భయంగా రాస్తూ, అతి స్వల్పకాలంలో నాయకులు, ప్రజలు అధికారుల మన్ననల పొందిన్నారు. ప్రజలకు ప్రభుత్వానికి దినపత్రికలు వారధిగా పని చేయాలన్నారు. నూతన సంవత్సరంలో ప్రజా సమస్యలను వెలికితీస్తూ నిజాన్ని నిర్భయంగా రాస్తూ ముందుకు సాగాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ నర్సింలు, మండల కార్యదర్శి ఊరడి రాంప్రసాద్, మాజీ సర్పంచులు నరహరి రెడ్డి, కొత్త కాపు ప్రభాకర్ రెడ్డి, తోట శేఖర్, మాణిక్య రెడ్డి, కృష్ణ, ఎల్లన్న, చేవెళ్ల నియోజకవర్గం ప్రజా జ్యోతి ప్రతినిధి సర్నాని రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ట్రస్మా రాష్ట్ర ఉపాధ్యక్షురాలుగా వనజ అశోక్





కుత్బుల్లాపూర్ జనవరి 9(ప్రజా జ్యోతి )

కుత్బుల్లాపూర్ : తెలంగాణ రాష్ట్ర గుర్తింపు పొందిన ప్రయివేట్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ (ట్రస్మా ) రాష్ట్ర ఉపాధ్యక్షురాలుగా జగద్గిరిగుట్ట అశోక్ మెమోరియల్ చాణక్య విద్యా సంస్థల కరస్పాండెంట్ ఆల్వాల వనజ అశోక్ నియమితులయ్యారు. బుధవారం బహదూర్ పల్లిలోని ఓ ఫంక్షన్ హాల్లో జరిగిన ట్రస్మా రాష్ట్ర కమిటీ ప్రమాణస్వీకారం కార్యక్రమంలో వనజ పేరును ప్రకటించి రాష్ట్ర కమిటీతో ప్రమాణ స్వీకారం చేయించారు.. కరస్పాండెంట్ స్థాయి నుండి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు వరకు.... జగద్గిరిగుట్ట అశోక్ మెమోరియల్ స్కూల్ కరస్పాండెంట్ స్థాయి నుండి కుత్బుల్లాపూర్ మండలం గుర్తింపు పొందిన ప్రయివేట్ పాఠశాల కరస్పాండెంట్ అసోసియేషన్ (క్యూఎంఆర్ఎస్‌సిఏ) ప్రధాన కార్యదర్శిగా, మండల అధ్యక్షురాలుగా, ట్రస్మా మేడ్చల్ జిల్లా జాయింట్ సెక్రటరీగా, జిల్లా ఉపాధ్యక్షురాలుగా ఇలా ఒక మహిళ కరస్పాండెంట్ గా ఉంటూ అంచలంచెలుగా ఎదుగుతూ నేడు రాష్ట్ర ఉపాధ్యక్షురాలుగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా వనజ అశోక్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో రాష్ట్ర ఉపాధ్యక్షురాలుగా పదవి అప్పగించినందుకు వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా చిత్తశుద్ధితో పాఠశాలల అభివృద్ధికి, సమస్యల పరిష్కారానికి రాష్ట్ర కమిటీతో కలిసి పనిచేస్తానని తెలిపారు. రాష్ట్ర ఉపాధ్యక్షురాలుగా ప్రమాణం చేసిన వనజకు పలువురు కరస్పాండెంట్లు అభినందనలు తెలిపారు

# ఎస్సీ వర్గీకరణకై లక్ష డప్పులు వెయ్యి గొంతులతో తరలాలి

**- మాదిగ జేఏసీ నియోజకవర్గ ఉపాధ్యక్షులు బండిమీద కృష్ణ**
**- వెయ్యి గొంతులు, లక్ష డప్పులు మహా ప్రదర్శనను జయప్రదం చేయాలి**
**- రాష్ట్రం ఉలికిపడేలా మహత్తర పోరాటానికి మాదిగలు సిద్ధం కావాలి**
**- ఎమ్మార్పీఎస్ మాదిగ జేఏసీ మండల ముఖ్య కార్యకర్తల సమావేశం**
**- మాదిగ జేఏసి మండల అధ్యక్షులుగా బోడ కృష్ణ ఎన్నిక**

**యాచారం, జనవరి 09 (ప్రజాజ్యోతి):**

ఎస్సీ వర్గీకరణ సాధనకై ఫిబ్రవరి 7న హైదరాబాద్ లో జరగనున్న వెయ్యి గొంతులు, లక్ష డప్పులతో లక్షలాదిగా తరలి రావాలని నియోజకవర్గ మాదిగ జేఏసీ అధ్యక్షులు కంబాలపల్లి భాస్కర్, ఉపాధ్యక్షులు, మాజీ సర్పంచ్ బండిమీద కృష్ణ పిలుపునిచ్చారు. గున్గల్ లో గురువారం ఎమ్మార్పీఎస్ మాదిగ జేఏసీ మండల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఏబిసిడి వర్గీకరణతో 59 ఉపకులాలకు విద్య, ఉద్యోగ అవకాశాల్లో సమన్యాయం జరుగుతుందని అన్నారు. 30 ఏళ్ల అలుపెరుగని పోరాటాలతో 2004లో అప్పటి సీఎం వైయస్సార్ హాయంలో వర్గీకరణ



అమలైన తొలినాళ్లలో 20వేల ఉద్యోగాలు, 25 వేల మందికి ప్రమోషన్లు వచ్చాయని గుర్తు చేశారు. క్రమంగా మాలల కుట్రవల్ల సుప్రీంకోర్టు కేసును కొట్టివేసిందని తిరిగి సుప్రీంకోర్టు ఏడు మంది జడ్జిలతో ధర్మాసనం మాదిగలకు అనుకూలంగా ఆగస్టు 1న తీర్పునిచ్చిందని పేర్కొన్నారు. ఇచ్చిన తీర్పు అమలుకై రాష్ట్రం ఉలిక్కిపడేలా లక్ష డప్పులు వెయ్యి గొంతుల మహత్తర పోరాటానికి మాదిగలు సిద్ధం అవుతున్నారని తెలిపారు. అనంతరం మండలం మాదిగ జేఏసీ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జేఏసీ అధ్యక్షుడిగా బోడ కృష్ణ,ఉపాధ్యక్షులుగా జోగు అంజయ్య ఇతరులని ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఎంఈఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు కుంటి మల్లేష్, ఏర్పుల మల్లేష్, జిల్లా డప్పుల కో ఆర్డినేటర్ అధ్యక్షులు అంబేద్కర్, బోడ అబ్బయ్య, కాటిక శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# స్పీకర్ కు దిగజారుడు మాటలు సరికావు

**- కనీస వేతనాల మాజీ చైర్మన్ పులిమామిడి నారాయణ**
**- బిఆర్ఎస్ అభివృద్ధి పనులకు కాంగ్రెస్ పేర్లు మార్చి ప్రచారం**
**- ఏడాదిగా జిల్లాలో కాంగ్రెస్ చేసిన అభివృద్ధి శూన్యం**
**- చేవెళ్ల మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్**

**చేవెళ్ల జనవరి 09(ప్రజా జ్యోతి):**



రాజ్యాంగబద్ధమైన స్పీకర్ పదవిలో ఉండి గడ్డం ప్రసాద్ దిగజారుడు మాటలు సరికావని కనీస వేతనాల మాజీ చైర్మన్ నారాయణ,మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్ అన్నారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ బహిరంగ సభలో బిఆర్ఎస్ పార్టీ పై స్పీకర్ గడ్డం ప్రసాద్ చేసిన విమర్శలను తీవ్రంగా ఖండిస్తూ గురువారం చేవెళ్ల మండల కేంద్రంలో బిఆర్ఎస్ నాయకులు విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్, రాష్ట్ర కనీస వేతనాల మాజీ చైర్మన్ నారాయణ, బిఆర్ఎస్ నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు వంగ శ్రీధర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెద్దోళ్ల ప్రభాకర్ మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం దాటిందని ఈ సంవత్సర కాలంలో జిల్లాలో ఏం అభివృద్ధి పనులు ప్రారంభించారో చెప్పాలని ప్రశ్నించారు. గత ప్రభుత్వ అభివృద్ధి పథకాలతోనే పేర్ల మార్చే రంగులు మార్చి ప్రచారం చేసుకుంటున్నారు అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం వికారాబాద్ రంగారెడ్డి జిల్లాలలో నూతన కలెక్టరేట్ భవన సముదాయాలను ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. ముడిమ్యాల మేడిపల్లి రోడ్డు జూన్ 10 2023లో మంజూరైన 24 కోట్లు ఎల్వేర్తి వయా పొద్దుటూరు టంగుటూరు 34 కోట్ల మొత్తం 58 కోట్లు బిఆర్ఎస్ హయాంలో మంజూరయ్యాయి అన్నారు. రోడ్డు అంచనా వ్యాయం మార్చకుండా కొత్త జీవో ఎలా తెచ్చారని వారు ప్రశ్నించారు. టిఆర్ఎస్ హయాంలో 11 జీవో ఎత్తివేసి 69 జీవో తెచ్చామన్నారు. మోకిలా నుంచి టంగుటూరు వరకు రోడ్డు నిర్మాణం పూర్తి దశలో ఉందన్నారు. షాబాద్ మండలం ఎట్ల ఎర్రవల్లి వంతెన నిర్మాణం పూర్తయింది అన్నారు. షాబాద్ మండలంలో గత ప్రభుత్వ హయాంలోనే ఇండస్ట్రియల్ కంపెనీలు కొండకల్ లో రైల్వే కోచ్ హాలో ఫ్యాక్టరీ ఏర్పాటు చేశామన్నారు. గ్రామాలలో సర్పంచులు సొంత నిధులతో గ్రామాలను అభివృద్ధి చేశారని సర్పంచ్ల పదవీకాలం అయిపోయి సంవత్సరం నర అయినా కూడా బిల్లులు మంజూరు కాలేవాన్నారు. రాష్ట్ర కనీస వేతనాల మాజీ చైర్మన్ పులిమామిడి నారాయణ మాట్లాడుతూ రాజ్యాంగబద్ధమైన ఉన్నతమైన స్పీకర్ పదవిలో ఉండి రాజకీయాలు మాట్లాడడం సరికాదన్నారు. స్పీకర్ అన్ని పార్టీలకు అతీతంగా ఉండాలన్నారు. తాండూరు కొడంగల్ ఇండస్ట్రియల్ వచ్చింది గత ప్రభుత్వం హయంలోనని గుర్తు చేశారు. ఎన్ హెచ్ 163 నేషనల్ హైవే రోడ్డు నిర్మాణం నిలిపివేయాలని గ్రీన్ ట్రిబ్యునల్ కేసు ఉంటే కేసు పరిష్కారానికి ప్రభుత్వం తరపున కౌంటర్ వేసే దిక్కే లేదన్నారు. రంగారెడ్డి జిల్లా అభివృద్ధి గురించి మాట్లాడే నైతిక హక్కు కాంగ్రెస్ పార్టీకి లేదన్నారు. రంగారెడ్డి జిల్లాలో రియల్ ఎస్టేట్ రంగంపై ఆధారపడి ఉందని కాంగ్రెస్ పాలనలో రియల్ వ్యాపారం పూర్తిగా కుప్పకూలిందన్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారం లేక రియల్ ఎస్టేట్ వ్యాపారులు రోడ్డున పడ్డారన్నారు. బీజాపూర్ హైదరాబాద్ హైవే పై వారంలో కనీసం రెండు మూడు యాక్సిడెంట్లు అవుతున్నాయని చాలామంది ప్రాణాలు కోల్పోయారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే రోడ్డుపన్నులు వెంటనే ప్రారంభించాలని వారు డిమాండ్ చేశారు. రోడ్డు పనులు ప్రారంభిస్తే బిఆర్ఎస్ పార్టీ తరపున హర్షం వ్యక్తం చేస్తామన్నారు. అన్ని వ్యవస్థలను ఆగం చేస్తూ మాజీ సీఎం కేసీఆర్ను మాజీ మంత్రి సబితను విమర్శిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో విగ్నేష్ గౌడ్, మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ నర్సింలు, మాజీ సర్పంచులు నరహరి రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, మండల మైనార్టీ అధ్యక్షుడు అబ్దుల్ గని, మండల కార్యదర్శి ఊరడి రాంప్రసాద్, తోట శేఖర్, ఎల్లన్న, ఏస్. మాణిక్య రెడ్డి, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు

## రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా జ్యోతి భీమ్ భరత్



**చేవెళ్ల జనవరి 09(ప్రజా జ్యోతి):**

రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా జ్యోతి భీమ్ భరత్ ఎన్నికయ్యారు. జ్యోతి భీమ్ భరత్ ఎన్నికను జాతీయ కమిటీ ఢిల్లీ నుంచి ప్రకటన విడుదల చేశారు. జ్యోతి భీమ్ భరత్ కాంగ్రెస్ పార్టీలో అనతి కాలంలోనే పార్టీ అభివృద్ధికి చేసిన కృషికి దక్కిన ఫలితం అని అభిమానులు మహిళ కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఉద్యమ నేపథ్యం నుంచి ప్రజాస్వామిక రాజకీయాల్లోకి తన సహచరుడు చేవెళ్ల అసెంబ్లీ కాంగ్రెస్ ఇంచార్జ్ భీమ్ భరత్ తో పాటు తన రాజకీయ ప్రస్తానాన్ని ప్రారంభించి పార్టీ బలోపేతానికి ముఖ్యంగా మహిళల సాధికారత సాధన తో పాటు మహిళల సమస్యలపై పోరాటం చేశారన్నారు. గ్రామీణ మండల నియోజక వర్గ స్థాయిలో పూర్తిస్థాయి మహిళా కమిటీలను ఏర్పాటు చేశారు. పార్టీలో మహిళలకు సముచిత స్థానాన్ని కల్పిస్తూ వారికి పార్టీ కార్యక్రమాలలో భాగస్వామాన్ని కల్పించడంలో జ్యోతి భీమ్ భరత్ ఎంతో కృషి చేశారన్నారు. కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ ప్రియాంక గాంధీల నాయకత్వంలో సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలను అనుసరిస్తూ పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తూ ప్రతి మహిళ కార్యకర్తకు అందుబాటులో ఉంటానని తనను బలపరిచి తనకు విజయం చేకూర్చిన జిల్లాలోని మహిళా కార్యకర్తలకు నాయకులకు రంగారెడ్డి జిల్లా మహిళా అధ్యక్షురాలు జ్యోతి భీమ్ భరత్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## దాతలు ముందొచ్చి ఆదుకోగలరని విన్నపం..



**కల్హే ర్.9. జనవరి ప్రజా జ్యోతి**

సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గం మండల కేంద్రమైన కల్హేర్‌లోని చింతకింది రవీందర్ గ్రామం. నాగ్దార్ ఆక్సిడెంట్. తను పనిచేస్తున్న గాయత్రి షుగర్ ఫ్యాక్టరీ ఫీల్డ్ మెన్ గా పనిచేస్తున్న సందర్భంలో జరిగిన ప్రమాదంవలన రవీందర్ కుడి కాలు తీసివేయడం వలన ఉపాధి కోలుపోవడం. జరిగింది.. దీన పరిస్థితిలో ఉన్నాడు. కనుక దాతలు. స్వచ్ఛంద సంస్థలు. ముందుకు వచ్చి అదుకోగలరని సవినయంగా మనవి.ఆర్టిఫిషల్ లెగ్/ కృత్రిమ కాలు. లేదాత్రివిల్ కు హెల్ప్ చేస్తారని ఆశతో చింతకింద రవీందర్ phonpe..G.pay 9573476814.